PRAJASAKTI Regd.No. 15795/68 సిటీ
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 42 సంచిక : 285 | విజయవాడ, గురువారం 18 మే 2023 | 8 + 8 పేజీలు వెల : 5. 50
Vol No | Vijayawada, Thursday 18 May 2023 | Rs

బొబ్బిలెక్కుతున్నాయి
- టెంట్లు, మెడికల్ కిట్లూ లేవు
- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నేతల ఎదుట ఉపాధి కార్మికుల ఆవేదన

2

విజయవాడలోని బందరు రోడ్డులో కానుగ ఆకులను టోపీగా చుట్టుకొని సైకిల్‌పై వెళ్తున్న యువకుడు. రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకు తగ్గడం లేదు. ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. - ఫొటో : టివి రమణ

సిద్ధరామయ్యే..కానీ!

- ముఖ్యమంత్రి ఎంపికపై వీడని ఉత్కంఠ
- కాంగ్రెస్ అధిష్టానం మల్లగుల్లాలు
- పట్టువీడని డికె శివకుమార్
- సన్నిహిత ఎమ్మెల్యేలతో చర్చలు
- 48/72 గంటల్లో కేబినెట్ కొలువుదీరుతుందన్న సూర్జేవాలా

బెంగళూరు/న్యూఢిల్లీ : కర్ణాటకలో ముఖ్యమంత్రి ఎవరనేదానిపై ఉత్కంఠ మరింత పెరిగింది. సిఎం ఆశావహులుగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) చీఫ్ డికె శివకుమార్‌లతో ఈ నెల 16న పలు పర్యాయాలు చర్చలు జరిపిన కాంగ్రెస్ అధినాయకత్వం బుధవారం కూడా మంతనాలు కొనసాగించింది. న్యూఢిల్లీలో కాకుండా బెంగళూరులోనే ముఖ్యమంత్రి పేరును ప్రకటించే వీలుందని మంగళవారం నాడు సంకేతాలు ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం ఇరువురు నేతలతో ఒప్పించి నిర్ణయాన్ని వెల్లడించడంలో విఫలమైంది. దీంతో చర్చల ప్రక్రియ బుధవారం కూడా ఢిల్లీలోనే కొనసాగించింది. బుధవారం సాయంత్రం సిద్ధరామయ్య, శివకుమార్ ఇరువురు వేర్వేరుగా కాంగ్రెస్ మాజీ చీఫ్ రాహుల్ గాంధీతో చర్చలు జరిపారు. తొలుత సిద్ధరామయ్య అరగంట పాటు రాహుల్‌తో మంతనాలు జరిపారు. ఆయన భేటీ అయిన తర్వాత శివకుమార్ వెళ్లి రాహుల్‌తో చర్చలు జరిపారు. అయితే శివకుమార్ స్వస్థలమున్న రామనగర్ జిల్లాలో హైఅలర్ట్ ప్రకటించి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సిద్ధరామయ్యను ముఖ్యమంత్రిగా ప్రకటిస్తే శివకుమార్ అనుచరులు ఆగ్రహానికి గురయ్యే వీలుందని భావించే ఈ ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. ఈ పరిణామాలతో కర్ణాటక ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించేది సిద్ధరామయ్యేనని దాదాపుగా ఖరారైంది. కానీ డికె శివకుమార్ పట్టు వీడక మంతనాలు కొనసాగిస్తూనేవున్నారు. అధిష్టానం పిలుపుతో ఈ నెల 15న ఢిల్లీ వెళ్లిన సిద్ధరామయ్య, 16న చేరుకున్న డికె శివకుమార్ ఇరువురు తమతమ మద్దతుదార్లతో ఢిల్లీలోనే మకాం వేసి అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునే వ్యూహప్రతివ్యూహాల్లో తలమునకలయ్యారు.

రాహుల్‌తో సిద్ధరామయ్య, డికె శివకుమార్ (ఫైల్)

సిద్ధరాయమ్య నివాసం వద్ద సంబరాలు

సిద్ధరామయ్య పేరునే ముఖ్యమంత్రిగా అధిష్టానం ఖరారు చేసినట్లు బుధవారం ఉదయం ఎలక్ట్రాన్, డిజిటల్ మీడియాల్లో ప్రసారాలు హోరెత్తాయి. బెంగళూరులోని ఆయన నివాసం వద్ద అభిమానులు మిన్నంటేలా సంబరాలు చేసుకున్నారు. శివకుమార్‌ను పిసిసి చీఫ్‌గా కొనసాగించడంతో పాటు ఉప ముఖ్యమంత్రి పదవి, నాలుగైదు కీలక మంత్రి పదవులను అధిష్టానం ఆఫర్ చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. కానీ ఆయన తనకు ముఖ్యమంత్రి పదవి తప్ప మరేదీ వద్దు అని, తనకు ఇవ్వకపోయినా పర్లేదు కానీ సిద్ధరామయ్యకు మాత్రం ఇవ్వరాదని ఆయన ఖరాఖండీగా అధిష్టానానికి చెప్పినట్లు తెలిసింది. దీంతో సిద్ధరామయ్య పేరును దాదాపు ఖరారు చేసినా కూడా అధికారికంగా ప్రకటించేందుకు కాంగ్రెస్ అధిష్టానం సాహసించలేకపోయింది. ఈ పరిణామాలతో బుధవారం మధ్యాహ్నానికికల్లా పరిస్థితి మళ్లీ మొదటి గడిలోకి వచ్చి ఆగింది.

సంప్రదింపులు కొనసాగుతున్నాయ్..: సూర్జేవాలా

కర్ణాటక ముఖ్యమంత్రి ఎవరనే అంశంపై అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఎఐసిసి) అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో సంప్రదింపులు ఇంకా కొనసాగుతున్నాయని కెపిసిసి రాష్ట్ర ఇంఛార్జీ రణదీప్ సింగ్ సూర్జేవాలా ప్రకటించారు. న్యూఢిల్లీలో బుధవారం మధ్యాహ్నం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎరవనేది అధిష్టానం ఇంకా ఖరారు చేయలేదని తెలిపారు. సంతృప్తికరంగా సంప్రదింపులు పూర్తయిన తర్వాత ఒకట్రెండు రోజుల్లో మల్లికార్జున ఖర్గేనే ముఖ్యమంత్రి పేరును ప్రకటిస్తారని సూర్జేవాలా చెప్పారు. 'ముఖ్యమంత్రి ఎంపికపై ఖర్గే నేతృత్వంలో సంప్రదింపులు ఇంకా జరుగుతున్నాయి. మరో 48, 72 గంటల్లో కర్ణాటకలో నూతన మంత్రివర్గం ఏర్పాటు అవుతుంది' అని సూర్జేవాలా ప్రకటించారు. సిఎం ఎంపిక విషయంలో కొందరు తప్పుడు కథనాలు ప్రచారం మిగతా 7లో

బదిలీలకు గ్రీన్‌సిగ్నల్

- మే 22 నుంచి 31 వరకు అవకాశం
- ఒకే చోట రెండేళ్లకు పైబడిన వారికే
- ఐదేళ్లు పైబడిన వారికి బదిలీ తప్పనిసరి
- జూన్ ఒకటి నుంచి మళ్లీ నిషేధం అమలులోకి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బదిలీలపై నిషేధాన్ని ఉపసంహరించుకుంటూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతియేటా మాదిరిగానే ఈ ఏడాది కూడా పది రోజులపాటు బదిలీలకు ఉద్యోగులు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. ఈ నెల 22వ తేదీ నుంచి 31వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు. ఇందుకుగాను ఆర్థికశాఖ జారీచేసిన ఉత్తర్వుల్లో మార్గదర్శకాలు కూడా విడుదల చేసింది.

ఏప్రిల్ 30 నాటికి ఒకే చోట రెండేళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగికి బదిలీ కోసం దరఖాస్తు చేసుకునే అర్హత ఉంటుంది. అలాగే ఒకేచోట ఐదేళ్లకుపైగా పనిచేస్తున్న ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఒకే ప్రాంతాన్ని నగరం, పట్టణం, గ్రామంగా గుర్తించనున్నారు. అలాగే 40 శాతం కన్నా ఎక్కువ అంగవైకల్యం ఉన్నవారికి, మానసిక వైకల్యంతో బాధపడుతున్న పిల్లలు ఉన్న ఉద్యోగులకు, సొంతంగా, లేదా తనపై ఆధారపడే వారు అనారోగ్యంతో బాధ పడుతున్న ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఇందులో కేన్సర్, గుండె ఆపరేషన్, న్యూరో సర్జరీ, కిడ్నీ మార్పిడి వ్యాధితో బాధపడుతున్న కుటుంబ సభ్యులు ఉంటే ఆ వ్యాధులకు వైద్యం అందుబాటులో ఉన్న ప్రాంతాలకు ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చు.కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం పొందిన వితంతువు, వేర్వేరు ప్రాంతాల్లో పనిచేస్తున్న భార్యా భర్తలు దరఖాస్తులకు అర్హులుగా పేర్కొన్నారు. ఈ విధానంలో బదిలీ పొందిన వారు తిరిగి ఐదేళ్ల తరువాతే మళ్లీ బదిలీలకు అర్హులుగా స్పష్టం చేశారు. ఉద్యోగులు కోరుకున్న ప్రాంతంలో అదే స్థాయి ఖాళీ ఉంటేనే వారి దరఖాస్తులు పరిశీలించడం జరుగుతుందని మిగతా 2లో

టీచర్ల బదిలీ ప్రక్రియ రేపటి నుంచే
- పాఠశాలలు తెరిచేలోపు పూర్తి
- విద్యాశాఖ మంత్రి బొత్స 2

తుది తీర్పుకు లోబడే
పేదలకు ఇళ్ల స్థలాలు

- ఆర్-5 జోన్‌పై సుప్రీం స్పష్టీకరణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అమరావతి ప్రాంతంలోని ఆర్-5 జోన్ ను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆర్-5 జోన్‌లో పట్టాలు ఇస్తే కనుక అది తుది తీర్పునకు లోబడి ఉంటుందని స్పష్టం చేసింది. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలను ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ కె.ఎం జోసెఫ్, జస్టిస్ అరవింద్ కుమార్ లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ చేపట్టింది. ఆర్5 జోన్‌లో పట్టాల పంపిణీపై వాద ప్రతివాదనలువిన్న తరువాత ఈ స్పష్టతనిచ్చింది. పట్టాదారులకు థర్డ్ పార్టీ హక్కు ఉండబోదని ఉద్ఘాటించింది. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే హక్కు ప్రభుత్వానికి ఉందని ధర్మాసనం చెబుతూనే, కేసు తుది ఉత్తర్వులకు లోబడే ఇళ్ల పట్టాలపై హక్కులుంటాయని స్పష్టం చేసింది.

ఆర్-5 జోన్‌లో ఇప్పటికే ప్లాట్ల కేటాయింపులు జరిగాయని ప్రభుత్వం, సిఆర్‌డిఎ తరపు న్యాయవాది నిరంజన్ రెడ్డి పేర్కొనడంతో, ప్లాట్ల కేటాయింపుపై అభ్యంతరం చెప్పబోమంది. కానీ, మూడు రాజధానులపై హైకోర్టు రిట్ పిటిషన్ తీర్పునకు లోబడే పట్టాల చెల్లుబాటు ఉంటుందని, పట్టాదారులకు థర్డ్ పార్టీ హక్కు ఉండబోదని తేల్చి చెప్పింది. పిటిషనర్ల తరపున వాదనలు వినిపించిన న్యాయవాదులు రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసమే రైతులు భూములు ఇచ్చారని సుప్రీం కోర్టుకు తెలిపారు. ఒక మహానగరం వస్తుందని హామీ ఇచ్చారని రైతుల తరపు న్యాయవాది అన్నారు. ఉద్యోగాలు, అనుబంధ పరిశ్రమలు వస్తాయని ఆశచూపినట్టు తెలిపారు. 29 గ్రామాల ప్రజలు ఆ మాటలు నమ్మి.. ఎలాంటి ఆర్థిక పరిహారం తీసుకోకుండా వేల ఎకరాల భూములు ఇచ్చారని గుర్తు చేశారు.

మాస్టర్ ప్లాన్ ప్రకారం అధికారులు వెళ్లి అభివృద్ధిపై ప్రచారం చేశారన్నారు. మాస్టర్ ప్లాన్ లో నవనగరాలు ప్రతిపాదించారని మిగతా 7లో

ఆ మూడు ప్రాజెక్టులపై
స్టే తొలగించలేం
- జరిమానా కింద మొదట రూ. 25 కోట్లు చెల్లించండి : సుప్రీం ఆదేశం
- విచారణ అక్టోబర్‌కి వాయిదా

లోపలి పేజీలో..

ఉక్కుపై కేంద్రం అష్టదిగ్బంధం
- రైలు ర్యాకులు అందకుండా కుట్రలు
- ఉత్పత్తి సాగకుండా ఆటంకాలు
- 2022 జనవరి నుంచి బ్లాస్ట్ ఫర్నేస్-3 మూసివేత

పంచగ్రామాల సమస్య పరిష్కరిస్తాం

- వైసిపి హయాంలో ఉత్తరాంధ్రకు అన్యాయం
- విశాఖ పర్యటనలో టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి - పెందుర్తి (విశాఖ)

తాము అధికారంలోకి వస్తే విశాఖలోని పంచగ్రామాల భూ సమస్యను పరిష్కరిస్తామని టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు హామీని చ్చారు. విశాఖ జిల్లా పెందుర్తిలో నిర్వహించిన 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన విశాఖ చేరుకున్నారు. వేపగుంటలో పంచగ్రామాల ప్రజలనుద్దేశించి చంద్రబాబు మాట్లాడారు. టిడిపి హయాంలో పంచగ్రామాల సమస్యను పరిష్కరించేందుకు జిఒ తెచ్చామని, మరమ్మతులకు అవకాశం కల్పించామని తెలిపారు. సమస్య పరిష్కారమయ్యే సమయానికి కొంతమంది దుర్మార్గులు అడ్డుపడడంతో పూర్తి చేయలేక పోయామని వైసిపిని ఉద్దేశించి విమర్శించారు. మళ్లీ టిడిపి అధికారంలోకిరాగానే సమస్యను పరిష్కరిసా మని హామీనిచ్చారు. అనంతరం పెందుర్తి కూడలిలో జరిగిన బహిరంగ సభలోనూ మాట్లాడారు. జగన్ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడిచినా ఎక్కడా అభివృద్ధి కానరావడం లేదన్నారు. పేదవాడు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు తాము ఇళ్ల నిర్మించేందుకు శ్రీకారం కడితే వాటికి బిల్లులు మంజూరు చేయడం లేదని విమర్శించారు. సెంటు భూమిలో ఇల్లు నిర్మించి ఇస్తామని నేడు వైసిపి ప్రభుత్వం చెబుతోందని, అందులో ఓ కుటుంబం ఎలా నివసించగలరని ప్రశ్నించారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు నాడు తాము శంకుస్థాపన చేస్తే నేడు జగన్ మళ్లీ శంకుస్థాపన చేశారని ఎద్దేవా చేశారు. ఏదేమైనా ఆ ఎయిర్‌పోర్టును తామే ప్రారంభిస్తామన్నారు. జగన్ హయాంలో రాష్ట్రానికి పరిశ్రమలు ఎక్కడైనా వచ్చాయా ? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వ హయాంలో 'దీపం' పథకం కింద మహిళలకు గ్యాస్ సిలిండర్లు అందజేస్తే జగన్ ఆ దీపం ఆర్పేశాడని దుయ్యబట్టారు. రాష్ట్ర రాజధాని ఏదో చెప్పలేని పరిస్థితి నెలకొందన్నారు. జగన్ విశాఖ ఆస్తులపై కన్నేశాడని, ఆయన ఇక్కడకు వస్తే కంటి నిండా నిద్రపోయే పరిస్థితి ప్రజలకు ఉండదని అన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిపై జగన్ సర్కారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. చంద్రబాబు వెంట టిడిపి మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి తదితరులు ఉన్నారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

చెక్ కార్మికుల చారిత్రాత్మక సమ్మె

ప్రేగ్ : నయా ఉదారవాద విధానాల్లో భాగమైన పొదుపుచర్యలకు వ్యతిరేకంగా పూర్వ కమ్యూనిస్టు దేశం చెక్ రిపబ్లిక్‌లో కార్మికవర్గం ఉద్యమించింది. కార్పొరేట్లకు వరాలు, సామాన్యులపై భారాలు మోపుతూ ప్రభుత్వం పలు ప్రతిపాదనలను తాజా బడ్జెట్‌లో ప్రతిపాదించింది. దీనిపై కార్మిక సంఘాలు సోమవారం నుంచి దేశవ్యాపితంగా మెరుపు సమ్మెకు దిగాయి.. కమ్యూనిజం నుంచి వైదొలగిన తరువాత చెక్ రిపబ్లిక్‌లో ఇంత పెద్ద యెత్తున నిరసనలు చోటుచేసుకోవడం ఇటీవల కాలంలో ఇదే ప్రథమం. ఆర్థిక సంస్కరణల పేరుతో బడ్జెట్‌లో సంక్షేమ రంగానికి భారీగా కోతలు పెట్టడం, సామాన్యులకు పన్నుల వాతలు, నిరుద్యోగం, అధిక ధరలు, వీటికి తోడు ఉద్యోగుల వయోపరిమితిని 68 సంవత్సరాల కు పెంపు వంటి ప్రజా వ్యతిరేక చర్యలకు పీటర్ ఫియాలా ప్రభుత్వం ఒడిగట్టింది. దీనికి వ్యతిరేకంగా దేశంలోనే అతి పెద్ద కార్మిక సంఘమైన చెక్ మొరావి యా కార్మిక సంఘాల సమాఖ్య (సిఎంకెఓఎస్) సమ్మెకు పిలుపునిచ్చింది. దీనికి అన్ని వర్గాల ప్రజల నుంచి అపూర్వమైన మద్దతు లభించింది. సికెఎంఒ ఎస్ ప్రతినిధి జోసెఫ్ స్ట్రెడులా మంగళవారం నాడు మాట్లాడుతూ, సంస్కరణలపై తాడో పేడో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. చెక్ రిపబ్లిక్ చరిత్రలోనే ఎన్నడు లేని రీతిలో అత్యంత ఎక్కువగా వున్న ద్రవ్య లోటును తగ్గించేందుకు పొదుపు చర్యలు చేపట్టింది. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 65 నుంచి 68 ఏళ్లకు పెంచేసింది. వ్యాట్ జీరో రేటును రద్దు చేసి, దాదాపు అన్ని ఉత్పత్తులపై వ్యాట్‌ను 10నుండి 21శాతానికి పెంచేసింది. ఈ చర్యలన్నింటి వల్ల ఒక్కో కుటుంబంపై ఏడాదికి సగటున 4వేల యూరోలు అదనపు భారం పడుతోందని ఆయన తెలిపారు. పిల్లల సంఖ్యను బట్టి తల్లులు ఇంకొంచెం ముందుగా రిటైర్ కావచ్చు. అయితే పార్లమెంట్‌లో తనకున్న మెజారిటీని ఆసరా చేసుకుని ఈ పొదుపు చర్యలకు ఆమోదం పొందవచ్చని ప్రభుత్వం భావిస్తున్నది.

పొదుపు చర్యలపై పోటెత్తిన ప్రజాగ్రహం

చెక్ రాజధాని ప్రేగ్‌లో సోమవారం కార్మిక సంఘాల ఆధ్వర్యాన జరిగిన భారీ ర్యాలీ

ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం అఖిలప్రియను తీసుకెళ్తున్న పోలీసులు

అఖిలప్రియ అరెస్టు

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

ఎపి విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఎవి సుబ్బారెడ్డిపై దాడి కేసులో మాజీ మంత్రి భూమా అఖిలప్రియను, ఆమె భర్త భార్గవరామ్‌ను, మరో ఇద్దరిని ఆళ్లగడ్డలో పోలీసులు బుధవారం అరెస్టు చేసి పాణ్యం స్టేషన్‌కు తరలించారు. అనంతరం నంద్యాల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పర్చారు. కోర్టు 14 రోజులపాటు రిమాండ్ విధించడంతో వారి నలుగురినీ కర్నూలు జిల్లా జైలుకు తరలించారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఆళ్లగడ్డకు మంగళవారం వచ్చిన నారా లోకేష్‌కు స్వాగతం పలికేందుకు సుబ్బారెడ్డి, అఖిలప్రియ పోటీ పడ్డారు. ఈ సందర్భంగా అఖిలప్రియ అనుచరుల దాడిలో సుబ్బారెడ్డి గాయపడ్డారు. ఆయన ఫిర్యాదు మేరకు మొత్తం 11 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు రక్తసిక్తం

- ఆటోను ఢీకొన్న లారీ
- ఆరుగురు వలస కార్మికులు దుర్మరణం
- మృతులంతా తెలంగాణ వాసులు

ప్రజాశక్తి-యంత్రాంగం

పల్నాడు జిల్లా దాచేపల్లి మండలంలో బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు వలస కార్మికులు దుర్మరణం పాలయ్యారు. 17 మంది గాయపడ్డారు. రెప్పపాటులో జరిగిన ప్రమాదంతో వలస కార్మికుల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయి. దాచేపల్లి సిఐ బిలాలిద్దన్ కథనం ప్రకారం... తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం నరసాపురం గ్రామానికి చెందిన 23 మంది వలస కార్మికులు పల్నాడు జిల్లా గురజాల మండలం పులిపాడులో మిర్చి కోతలకు ఆటోలో వస్తున్నారు. పొందుగల వద్ద వీరి ఆటోను లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఘటనలో వలస కార్మికులు ఇస్లావత్ మంజుల (26), భూక్యా పద్మ (28) మాలోతు కవిత (30), ఇస్లావాత్ పార్వతి (44), భూక్యా సోని (48), వడ్త్య సక్రి (49) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పది మందికి తీవ్రంగా, ఏడుగురికి స్వల్పంగా గాయాలయ్యాయి. వీరిని గురజాల, మిర్యాలగూడ ఆస్పత్రులకు తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను గురజాల ప్రభుత్వ వైద్యశాలకు పోలీసులు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సంఘటన స్థలంలో దెబ్బతిన్న ఆటో

కెసిఆర్ దిగ్భ్రాంతి

ఈ ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.ఐదు లక్షలు చొప్పున, గాయపడిన వారికి రూ.లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. వలస కార్మికుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పరామర్శించి రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

ట్రాన్స్‌జెండర్లకు సామాజిక భద్రత

- రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని ట్రాన్స్‌జెండర్లందరికీ సామాజిక భద్రత కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ, ఎపిసిఐడి చీఫ్ ఎన్ సంజయ్ కోరారు. మంగళగిరిలోని సిఐడి ప్రధాన కార్యాలయంలో ట్రాన్స్‌జెండర్ల కోసం 1091 నెంబరుతో ప్రొటెక్షన్ హెల్ప్‌లైన్‌ను వారు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం వున్న చట్టాలను ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్ల నోడల్ అధికారి, ఎస్‌పి సరిత, సిఐడి ఎస్‌పి హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు. అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

పేదల ఇళ్ల స్థలాలను అడ్డుకోవడం తగదు

- వైసిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పేదల ఇళ్ల స్థలాలను అడ్డుకోవడం తగదని, అమరావతిలోని ఆర్-5 జోన్‌లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వొచ్చన్న సుప్రీంకోర్టు తీర్పు చంద్రబాబుకు, ఆయన బినామీలకు చెంపదెబ్బ వంటిదని వైసిపి పేర్కొంది. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, వైసిపి సంయుక్త కార్యదర్శి కె వెంకటరెడ్డి బుధవారం మీడియాతో మాట్లాడారు. అమరావతి ప్రాంతంలో పేదలు వుండకూడదు అనే లక్ష్యంతో చంద్రబాబు పెత్తందారుల పక్షాన వుంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతిగా పేద ప్రజలకు 50 వేల ఇళ్ల పట్టాలను ఇవ్వనున్నారని తెలిపారు. రైతుల ముసుగులో టిడిపి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల్లోని పేదలకు ఇళ్ల స్థలాలు రాకుండా అడ్డుకుంటోందని విమర్శించారు. కేవలం ధనవంతులే వుండాలనే చంద్రబాబు కుట్ర రాజకీయాలకు 2024లో తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు పేదవాడి విజయమని అన్నారు. ఈ తీర్పును అందరూ స్వాగతించాలని కోరారు.

స్పా లైసెన్స్ రెన్యువల్‌కు విధిగా పోలీసుల ఎన్‌ఒసి

ప్రజాశక్తి-అమరావతి

స్పా లైసెన్స్ రెన్యువల్ జారీకి పోలీసుల నుంచి ఎన్‌ఒసి పొందాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపల్ యాక్ట్ 521(4) నిబంధన ప్రకారం లైసెన్స్ జారీ, లైసెన్స్ రెన్యువల్ సమయంలో కమిషనరు షరతులు విధించవచ్చునని ప్రకటించింది. ఈ మేరకు జస్టిస్ రవినాథ్ తిల్హారి తీర్పు చెప్పారు. పోలీసుల నుంచి నిరభ్యంతర పత్రం సమర్పించలేదని చెప్పి విజయవాడ మున్సిపల్ కమిషనరు స్పా లైసెన్స్ రెన్యువల్‌కు నిరాకరించారు. దీనిని సవాల్ చేస్తూ విజయవాడ వాసి వై లక్ష్మీభవాని వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. కమిషనరు కోరిన మేరకు ఎన్‌ఒసిని పిటిషనర్ సమర్పించి లైసెన్స్ రెన్యువల్ పొందేందుకు అనుమతిచ్చింది.

క్రమశిక్షణ ప్రొసీడింగ్స్ రద్దు చేయలేం..

ప్రజాశక్తి-అమరావతి

క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం ఆలస్యమైందని చెప్పి సదరు క్రమశిక్షణ ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయలేమని హైకోర్టు తీర్పు చెప్పింది. ప్రొసీడింగ్స్ ఆలస్యంగా చేపట్టినందున వాటిని కొట్టేయాలని కోరుతూ ఎక్సైజ్‌శాఖలో అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండ్‌గా పనిచేస్తున్న డి ప్రభాకర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. ఆలస్యం వల్ల మానసిక వేదనకు గురవుతున్నామని చెప్పి ప్రొసీడింగ్స్‌ను కొట్టేయలేమని జస్టిస్ తర్లాడ రాజశేఖర్‌రావు తీర్పు చెప్పారు. షోకాజ్ నోటీసు, చార్జిషీట్ దాఖలు అయినంతమాత్రాన వాటిని ఏ కారణం లేకుండా కోర్టులు కొట్టేయలేవని స్పష్టం చేశారు. అధికార దుర్వినియోగం, మామూళ్ల వసూళ్లు, మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నా.. పట్టించుకోకపోవడం తదితర అభియోగాలతో ప్రభాకర్‌పై 2013లో ప్రొసీడింగ్స్ వెలువడ్డాయి.

ప్రొసీడింగ్స్‌పై ఏ విధంగానూ జోక్యం చేసుకోలేమని హైకోర్టు తేల్చి చెప్పింది. అయితే, శాఖాపరమైన విచారణను మూడు నెలల్లో ముగించాలని ఎక్సైజ్‌శాఖ అధికారులను ఆదేశించింది. లేకపోతే పిటిషనర్‌పై ప్రొసీడింగ్స్‌తో వాటంతట అవే రద్దవుతాయని తీర్పులో వెల్లడించింది.

బొబ్బలెక్కుతున్నాయి

- టెంట్లు, మెడికల్ కిట్లూ లేవు
- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నేతల ఎదుట ఉపాధి కార్మికుల ఆవేదన

గుంటూరు జిల్లా తాడికొండలో ఉపాధి కార్మికులతో మాట్లాడుతున్న ఎపి వ్యకాస జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు

ప్రజాశక్తి-యంత్రాంగం

పని ప్రదేశంలో పనిముట్లు, మెడికల్ కిట్లు, తాగునీరు, మజ్జిగ, ప్లే స్లిప్పులు ఇవ్వడంలేదని, పోయినేడు వేతనాలు ఇంతవరకూ చెల్లించలేదని, రోజుకు రూ.272 వేతనం రావడం లేదని, ఈ పనులు కూడా ఎన్ని రోజులు ఉంటాయో తెలియదని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల వద్ద ఉపాధి కార్మికులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. చేతులకు బొబ్బలెక్కుతున్నాయని, కాళ్లకు ముళ్లు గీసుకుని గాయాలవుతున్నా టించర్ కూడా అందుబాటులో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నేతలు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బుధవారం పర్యటించారు. ఉపాధి కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలంలోని మెట్టూరు బిట్-3 ఇర్రపాడులో ఉపాధి కార్మికులతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు సింహాచలం మాట్లాడారు. పని ప్రదేశంలో తాగునీరు, టెంట్లు ఇతర మౌలిక సదుపాయాలు లేవని ఆయన దృష్టికి వారు తీసుకొచ్చారు. ఎండ తీవ్రతకు రెండు పూటలా పనులు చేయడం కష్టంగా ఉందని చెప్పారు. గతంలో ఇచ్చిన వేసవి భృతి కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునేందుకు ఈ నెల 25న కలెక్టరేట్ వద్ద చేపట్టే ధర్నాకు తరలిరావాలని కోరారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థలో ఇటీవల విలీనం చేసిన గ్రామ పంచాయతీలు నేటికీ గ్రామీణ ప్రాంతాలుగానే ఉన్నాయని, ఉపాధి హామీ పథకం అమలు చేయకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పెద్దపాడులోని ఉపాధి కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా జొన్నలగడ్డ, తాడికొండ మండలం లామ్‌లో వ్యకాస జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, సిఐటియు నాయకులు కె నళినికాంత, పెదకాకాని మండలం నంబూరులో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు ఉపాధి కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండిపోతున్న ఎండల్లో కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వడంలేదని కార్మికులు వాపోయారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం జుత్తిగ గ్రామంలో ఉపాధి కార్మికులు మాట్లాడుతూ పని ప్రదేశంలో టెంట్‌గానీ, ఫస్ట్ ఎయిడ్ కిట్ గానీ లేక ఇబ్బందులు పడుతున్నామని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.సుబ్బరాజు, నాయకులు జి.వెంకటేశ్వర్లు ఎదుట వాపోయారు. కర్నూలు జిల్లా గూడూరు మండలం కె.నాగలాపురంలో ఉపాధి పనులను ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణ పరిశీలించారు. కార్మికులతో మాట్లాడి పనుల వద్ద ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు.

రాష్ట్రంలో మత్స్యకారులందరికీ మత్స్యకార భరోసా భృతి అందించాలి

- సిఎంకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వేట నిషేధకాలంలో మత్స్యకారులకు ఇచ్చే మత్స్యకార భరోసా భృతి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో వేటపై ఆధారపడి జీవనం సాగించే మత్స్యకారులు, అనుబంధ మత్స్యకార్మికులకు వర్తింపజేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి లేఖ రాశారు. మత్స్యకారులకు వర్తించే పథకాలు మొత్తం 2015లో గుర్తించిన లెక్కల ప్రకారమే అందజేస్తున్నారని, అప్పటి ప్రభుత్వం గుర్తించిన రికార్డుల ప్రకారమే రాష్ట్రంలో మోటరైజ్డ్ బోట్లు 20 వేలు, మెకనైజ్‌డ్ బోట్లు ఆరువేలు ఉన్నాయని తెలిపారు. వాస్తవానికి వీటి సంఖ్య ఇంకా అదనంగా ఉంటుందని, అంతేకాక మెట్ట ప్రాంతాల్లోనూ, నదీపరివాహక ప్రాంతాల్లోనూ సంప్రదాయ వేటపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులు 1,60,000 మంది ఉంటారని తెలిపారు. వీరితోపాటు ప్యాకింగ్, ట్రాన్స్‌పోర్టు, మార్కెటింగ్‌పై ఆధారపడి జీవించేవారికీ వేట నిషేధకాలంలో ఉపాధి ఉండదని పేర్కొన్నారు. వీరందరికీ ప్రభుత్వం నుండి వేట నిషేధ భృతి అందించాల్సిన అవసరం ఉందని వివరించారు. మత్స్యకార భరోసా పథకం కింద 20 వేల మోటరైజ్డ్ బోట్లపై పని చేసే మత్స్యకారులకు (బోటుకు ఆరుగురు చొప్పున) మాత్రమే భృతి అందిస్తున్నారని, దీనివల్ల అర్హులైన మత్స్యకారులందరూ పరిహారానికి దూరమవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించి ప్రస్తుత అంచనాల ప్రకారం లబ్ధిదారులను గుర్తించి సముద్రతీర, మెట్ట ప్రాంతాల్లో మత్స్యకారులందరికీ భృతి అందించాలని కోరారు. బోట్లకు ప్రభుత్వం ఇచ్చే డీజిల్ చిన్న బోట్లకు 2 వేల లీటర్లు, పెద్ద బోట్లకు 3 వేల లీటర్లు ఇవ్వాలని, చేపల చెరువులకిచ్చే విద్యుత్ సబ్సిడీ పునరుద్ధరించాలని కోరారు.

దీక్షలో కూర్చున్న స్టీల్ ఎస్ఎంఎస్ - 1 విభాగం కార్మికులు

నూతన వేతనాలు అమలు చేయాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి-ఉక్కునగరం

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో నూతన వేతనాలు అమలు చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్లు డి.ఆదినారాయణ, ఎం రాజశేఖర్, వరసాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 825వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఎస్ఎంఎస్ - 1 విభాగం ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ నూతన వేతనాల అమలుకు మంగళవారం నిర్వహించిన స్టీల్ అడ్మిన్ బిల్డింగ్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. నూతన వేతనాల అమలు విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేశారు. పోరాటాలను ఉధృతం చేసి సాధించుకుంటామని తెలిపారు. అన్ని స్టీల్‌ప్లాంట్లలో కార్మికులు నూతన వేతనాలు పొందుతుంటే విశాఖ ఉక్కులో మాత్రం కొత్త జీతాలు చెల్లించకపోవడం అన్యాయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడకుంటే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

టీచర్ల బదిలీ ప్రక్రియ రేపటి నుంచే

- పాఠశాలలు తెరిచేలోపు పూర్తి
- విద్యాశాఖ మంత్రి బొత్స

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ బదిలీ ప్రక్రియ రేపటి నుంచే మొదలవుతుంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం నేడో రేపో విడుదల చేస్తుందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు అంశాలపై విజయవాడలోని సమగ్ర శిక్షా కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాలతో బుధవారం చర్చలు జరిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్లస్‌టు పాఠశాలల్లో పిజి అర్హత ఉన్న స్కూల్ అసిస్టెంట్లను ఒక ఇంక్రిమెంట్‌తో 1,752 పోస్టులను నింపుతామన్నారు. 6,269 మంది ఎస్‌జిటిలకు ఎస్ఎలుగా పదోన్నతి కల్పిస్తామని చెప్పారు. 350 ఎస్ఎలకు పదోన్నతులు ఉంటాయని తెలిపారు. కొత్తగా 679 ఎంఇఒ-2 పోస్టులను జెడ్‌పి యాజమాన్యం నుంచి పదోన్నతులు ద్వారా భర్తీ చేస్తామన్నారు. ప్రమోషన్ల లిస్టులు మరలా తయారు చేస్తామని, వాటి ప్రకారమే ప్రమోషన్లు ఉంటాయని తెలిపారు. అన్ని కేడర్లకు బదిలీలు ఉంటాయని, తరువాతే ప్రమోషన్లు ఉంటాయని చెప్పారు. జిఒ 117 వల్ల స్థాన చలనం కలిగిన వారికి పాత పాయింట్లు ఇస్తామన్నారు. ఉపాధ్యాయుల బదిలీలకు గరిష్ట సర్వీస్ ఎనిమిదేళ్లుగా, కనిష్ట సర్వీస్ సున్నాగా, ప్రధానోపాధ్యాయులకు ఐదేళ్లుగా నిర్ణయించారు. ఈ నెల చివరినాటికి కటాఫ్ తేదీగా తీసుకున్నారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్‌కుమార్, జాయింట్ డైరెక్టర్ ఎం రామలింగం పాల్గొన్నారు.

హైస్కూల్ ప్లస్ పదోన్నతులపై సంఘాలు అభ్యంతరం

హైస్కూల్ ప్లస్ టు పాఠశాలల్లో బోధించడానికి ఇక ఇంక్రిమెంట్‌తో స్కూల్ అసిస్టెంట్లను పనిచేయించడాన్ని ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకించాయి. ప్లస్‌టులో ఇచ్చే 1,752 పదోన్నతులు, సీనియారిటీ ప్రాతిపదికన, ఎఫ్‌ఆర్22(బి) ప్రకారం రెండు ఇంక్రిమెంట్లు, గెజిటెడ్ హోదా కల్పించాలని యుటిఎఫ్, ఎస్‌టియు, ఎపిటిఎఫ్-1938, ఎపిటిఎఫ్- 257తో పాటు కొన్ని సంఘాలు డిమాండ్ చేశాయి. రెగ్యులర్ ప్రాతిపదికన పదోన్నతులు కల్పించాలని కోరాయి. ఈ విధానం వల్ల ఉపాధ్యాయులకు నష్టం జరుగుతుందని తెలిపారు. గతంలో రూ.2,500 ప్రమోషన్ల కోసం ఎంపిక చేసుకొని వారి కోసం కూడా ప్రమోషన్ పొందే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశాయి. రూ.2500లకు పనిసర్దుబాటుతో పనిచేసిన వారందరికీ పదోన్నతులు కచ్చితంగా కదిలించాలని డిమాండ్ చేశారు. బదిలీలు, ప్రమోషన్లు కొత్త పద్ధతిలో వద్దన్నారు. అన్ని కేడర్లకు బదిలీలు జరిపి తరువాత పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్, ఎస్‌టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హెచ్ తిమ్మన్న, సాయిక్రిష్ణ, ఎపిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి హృదయరాజు, చిరంజీవి, ఎపిటిఎఫ్-257 అధ్యక్షులు సిహెచ్ మంజుల, ఆప్టా అధ్యక్షులు కె ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

టాప్-3 విద్యార్థులకు సన్మానం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించనున్నట్లు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ పాఠశాలలు, కళాశాలల్లో తొలి మూడు స్థానాల్లో మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించనున్నట్లు తెలిపారు. విజయవాడలోని సమగ్ర శిక్షా కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి మూడు కేటగిరిలలో సన్మానం ఉంటుందని చెప్పారు. టెన్త్, ఇంటర్మీడియట్‌లో కలిపి 2,831 మంది విద్యార్థులను సత్కరిస్తామన్నారు. ఈ నెల 23న రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల్లో ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. జిల్లా స్థాయిలో మొదటి మూడు స్థానాలు సాధించిన వారికి ఈ నెల 27న పతకం, అవార్డులతోపాటు రూ.50 వేల నగదు, ద్వితీయ స్థానం పొందిన వారికి రూ.30 వేలు, తృతీయ స్థానం పొందినవారికి రూ.10 వేల నగదుతో సత్కరిస్తామన్నారు. రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం పొందిన వారికి రూ.1 లక్ష నగదు, ద్వితీయ స్థానం పొందిన వారికి రూ.75 వేలు, తృతీయ స్థానం సాధించిన వారికి రూ.50 వేలు అందిస్తామన్నారు. ఈ నెల 31న జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రిని పిలిచే ఆలోచన చేస్తున్నామన్నారు. విద్యార్థులతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు జ్ఞాపికను, విద్యార్థి తల్లిదండ్రులను సత్కరించనున్నామని చెప్పారు.

న్యాయం చేయకపోతే రోడ్లపైకి..

- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మల్యాద్రి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డిఎస్‌సి-1998లో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటిస్తూ అర్హులైన వారందరికీ ఉద్యోగం ఇవ్వాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. ప్రభుత్వం న్యాయం చేయకపోతే జిల్లా కేంద్రాల్లో పెద్దఎత్తున రాస్తారోకోలకు సమాయత్తం కావాలని డిఎస్‌సి-1998 నిరుద్యోగులను కోరారు. బుధవారం విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో డిఎస్‌సి-1998 క్వాలిఫైడ్ పోస్టుల సాధన పోరాట కమిటీ నాయకులు బి శ్రీనివాసరావుతో కలిసి మాల్యాద్రి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిఎస్‌సి-1998 నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి కొంతమందికి మాత్రమే ఇచ్చారన్నారు. పేరుకే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని, వాస్తవంగా జగనన్నను కలిసే అవకాశం లేనందున సజ్జలన్నకు చెప్పుకునేందుకు పెద్దఎత్తున నిరుద్యోగులు తరలిరావాలని కోరారు. సమావేశంలో పోరాట కమిటీ నాయకులు పులివెందుల రమేష్ పాల్గొన్నారు.

జర్నలిజం మౌలిక సూత్రాలను పాటించాలి

ఎపిడబ్ల్యుజెఎఫ్ కార్యవర్గ సమావేశంలో కొమ్మినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జర్నలిజం మౌలిక సూత్రాలకు అనుగుణంగా మీడియా పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు కోరారు. విజయవాడలోని ఠాగూర్ గ్రంథాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం ప్రారంభ కార్యక్రమంలో కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడారు. ప్రస్తుతం జర్నలిజం అనేది క్రాస్ రోడ్స్ వద్ద దిక్కుతోచని స్థితిలో వుందన్నారు. ఈ ధోరణిని పాత్రికేయులే సరిదిద్దాలని అన్నారు. జర్నలిజం మౌలిక సూత్రాల ప్రకారం తమకు నష్టం కలిగినా, వాస్తవాన్ని మాత్రమే వార్తగా ప్రచురించాల్సి వుందన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ జర్నలిస్టుల సమస్యలతోపాటు వారి వృత్తి నైపుణ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ ఆర్ఎం బాషా, అధికార భాష కమిటీ అధ్యక్షులు విజయబాబు, మీడియా అకాడమీ సెక్రటరీ మామిడిపల్లి బాలగంగాధర తిలక్, ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు, ఎన్ఎజె కోశాధికారి ఆకుల అమరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్‌రాజ్, ఎపిబిజెఎ రాష్ట్ర నాయకులు కె మునిరాజు తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర నాయకులు రాజు (కడప), కె నాగేంద్ర (కర్నూలు), ప్రసాద్, రత్నాకర్ (గుంటూరు), కలిమిశ్రీ, నాథన్ (విజయవాడ), జుబేర్ (ఏలూరు), ఈశ్వరరావు (విశాఖ) తమ జిల్లాలో ఎపిడబ్ల్యుజెఎఫ్ కార్యకలాపాలను వివరించారు.

ఎన్‌టిఆర్ జిల్లా గొల్లపూడిలోని డ్వామా కార్యాలయం వద్ద ధర్నాలో మాట్లాడుతున్న వి.వెంకటేశ్వర్లు

'ఉపాధి' కార్మికులకు వేసవి భత్యం చెల్లించాలి

- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్/ఏలూరు

గ్రామాలతోపాటు పట్టణాల్లోనూ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని, పని ప్రదేశంలో తాగునీరు, మెడికల్ కిట్లు ఉంచాలని, రెండు పూటలా పని విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్‌టిఆర్ జిల్లా గొల్లపూడిలోని డ్వామా కార్యాలయం ఎదుట ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన ఉపాధి కార్మికులు బుధవారం ధర్నా చేశారు. ధర్నానుద్దేశించి ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వేసవి ఎండలు మండుతున్న తరుణంలో ఉపాధి కార్మికులకు 40 శాతం వేసవి భత్యం చెల్లించాలని డిమాండ్ చేశారు. వంద రోజులు పని దినాలను పూర్తి చేసిన కార్మకులకు అదనపు పని దినాలు కల్పించాలని కోరారు. ఆన్‌లైన్ మస్టర్ విధానం రద్దు చేయాలని, వేతనంపై పే స్లిప్‌లు ఇవ్వాలని, కూలి బకాయిలు చెల్లించాలని, పని ప్రదేశంలో టెంట్‌తోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని, ఉపాధి వేతనం రూ.500కు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జె సునీతకు వినతిపత్రం సమర్పించారు. ధర్నాలో సంఘం జిల్లా అధ్యక్షుడు వి నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి పాలెం ఆనందరావు, రైతు సంఘం, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

ఏలూరు జిల్లా నూజివీడులోని సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన ఉపాధి కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో పాత పద్ధతిలోనే సమ్మర్ అలవెన్స్, పే స్లిప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.నరసింహ పాల్గొన్నారు.

విజయవాడలో అభివాదం చేస్తున్న జగన్

రాష్ట్ర మంతా ధర్మప్రచారం

- దేవాదాయశాఖ అధికారలుకు సిఎం ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ధర్మ రక్షణ పరిషత్ ఏర్పాటు చేసి రాష్ట్ర మంతా ధర్మ ప్రచారం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన చండీ రుద్ర రాజ శ్యామల సుదర్శన సమిత శ్రీలక్ష్మి మహాయజ్ఞానికి సిఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా వేదపండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. అక్కడే మంత్రులు, అధికారులతో మాట్లాడారు. అలాగే దుర్గగుడి అభివృద్ధిపైనా చర్చించారు. ఈ అంశాలను దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మీడియాకు తెలిపారు. యాగం విజయవంతం అవడంపై సిఎం సంతోషం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. రూ.225 కోట్ల వ్యయంతో ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అభివృద్ధి పనులకు సంబంధించిన మాస్టర్‌ప్లాను సిఎం పరిశీలించి పలు సూచనలు చేశారని మంత్రి పేర్కొన్నారు. గుడిలోకి తూర్పువైపు నుండి వెళ్లి తూర్పువైపుగానే వచ్చేలా మార్పులు చేస్తున్నట్లు తెలిపారు. తిరుమల తిరుపతి తరహాలో మంచినీటి వసతి, టాయిలెట్లకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామని వివరించారు. ఆగ్నేయంలో మూడు అంతస్తుల్లో ప్రసాదపోటు పెడుతున్నామని చెప్పారు. ఈ నెల 25 నుంచి 31 వరకూ శ్రీశైలంలోని శివాజి రాజగోపురంపై ముఖ్యమంత్రి చేతుల మీదుగా బంగారు కలశం ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. దేవాదాయశాఖ కమిషనరు శ్రీరామ్ సత్యనారాయణ కూడా మాట్లాడారు.

రవాణా వాహనాలపై త్రైమాసిక పన్ను ఉపసంహరించుకోవాలి

- సిఐటియు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి ప్రభుత్వం రవాణా వాహనాలపై విధించిన త్రైమాసిక పన్నును ఉపసంహరించుకోవాలని సిఐటియు కోరింది. ఈ మేరకు బుధవారం సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నరసింగరావు ప్రకటన విడుదల చేశారు. త్రైమాసిక పన్నులు పొరుగు రాష్ట్రాల కంటే ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. పన్నుల పెంపు భారం లారీ యజమానులపైనే కాకుండా నిత్యావసర సరుకులు వస్తువుల ధరలపైనా తీవ్రంగా ఉంటుందని, కరోనా సంక్షోభంతో ఉన్న ఈ రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరింత కుదేలు చేస్తోందని తెలిపారు. 30 శాతం పన్నులు పెంచుతూ ఇచ్చిన నోటిఫికేషన్‌పై యజమానులు, సంస్థలు అభ్యంతరం తెలిపినా ప్రభుత్వం ఖాతరు చేయలేదని వివరించారు. రవాణాశాఖ అధికారులు, మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఈ త్రైమాసిక పన్నులతోపాటు గ్రీన్ ట్యాక్స్ కూడా రూ.20 వేలకు పెంచారని అన్నారు. డీజిల్ పన్నులు కూడా ఇతర రాష్ట్రాల కంటే ఇక్కడ ఎక్కువని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయాన్ని పెంచేందుకు సామాన్య ప్రజలపై భారాలు మోపాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని, ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని కోరారు. లేనిపక్షం రవాణా కార్మికులు, యజమానులతో కలిసి భారాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య ఉద్యమ కార్యాచరణ చేపడతామని, భారాలు తగ్గించే వరకూ పోరాడతామని హెచ్చరించారు.

బదిలీలకు గ్రీన్‌సిగ్నల్

మొదటి పేజి తరవాయి

పేర్కొన్నారు. ఈ బదిలీలను పూర్తిగా రిక్వెస్ట్ బదిలీలుగానే పరిగణిస్తామని, అందువల్ల రవాణా భృతి, ఇతర అలవెన్సులు వర్తించబోవని స్పష్టం చేసింది.

ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రాధాన్యత

బదిలీల నేపథ్యంలో ముందుగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఖాళీల భర్తీకే ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. 50 ఏళ్లలోపు వయసున్న ఉద్యోగులను, గతంలో ఎప్పుడూ ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేయని వారిని గిరిజన ప్రాంతాల్లో నియమించేందుకు నిర్ణయించారు. అదే గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకుపైగా పనిచేస్తున్న వారికి కూడా బదిలీల్లో ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.

ఈ బదిలీల్లో పూర్తిగా పారదర్శకత పాటించాలని, ఎటువంటి ఆరోపణలు, ఫిర్యాదులకు ఆస్కారం రాకుండా చూడాలని అన్ని శాఖలకు ఆర్థికశాఖ సూచించింది. ఈ బదిలీల్లో పాఠశాల విద్య, ఉన్నత విద్య, సాంకేతిక విద్యతోపాటు సంక్షేమశాఖ కింద ఉన్న విద్యా సంస్థల్లో పనిచేసే వారికి అవకాశం లేదు. వారికి త్వరలోనే ప్రత్యేక మార్గదర్శకాలు విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. వివిధ యూనియన్లలో ఆఫీస్ బేరర్లుగా ఉన్నవారు మూడు విడతలుగా లేదా తొమ్మిదేళ్లు ఒకేచోట ఉంటేనే వారికి బదిలీలు వర్తిస్తాయని స్పష్టం చేసింది. జూన్ ఒకటి నుంచి మళ్లీ బదిలీలపై నిషేధం అమలులోకి వస్తుందని పేర్కొన్నారు.

ఎన్‌టిటిపిఎస్‌లో నిలిచిన విద్యుదుత్పత్తి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ విద్యుదుత్పత్తి (ఎన్‌టిటిపిఎస్) కేంద్రంలో బుధవారం సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో విద్యుదుత్పాదన నిలిచిపోయింది. సాంకేతిక లోపం కారణంగా మొత్తం ఏడు యూనిట్లలో ఐదు యూనిట్లు పూర్తిగా నిలిచిపోయినట్లు ఎన్‌టిటిపిఎస్ అధికారులు తెలిపారు. ఏడు యూనిట్ల ద్వారా 1760 మెగావాట్ల విద్యుదుత్పాదన జరుగుతుండగా, ఐదు యూనిట్లు పూర్తిగా నిలిచిపోవడంతో 1050 మెగావాట్ల విద్యుత్పత్తి నిలిచిపోయింది. అధికారులు సాంకేతిక లోపాన్ని గుర్తించే పనిలో ఉన్నారు. సమస్యను త్వరగా గుర్తించి సరి చేయకపోతే పలు జిల్లాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది.

గోదావరి కట్ట వద్ద ర్యాంప్ ఏర్పాటు ప్రొసీడింగ్స్ రద్దు

ప్రజాశక్తి-అమరావతి

రాజమహేంద్రవరంలోని గోదావరి 'కట్ట' వద్ద ఇసుక తవ్వకాలకు వీలుగా ర్యాంప్ ఏర్పాటుకు తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది. గోదావరి వరదను అడ్డుకునేందుకు వీలుగా గోదావరి నదిలో కట్ట నిర్మాణానికి కలెక్టరు ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను మహ్మద్ జమా సహా ఐదుగురు సవాల్ చేసిన వ్యాజ్యాన్ని జస్టిస్ రఘునందన్‌రావు విచారించి పై ఉత్తర్వులు జారీ చేశారు. ర్యాంప్‌పై భారీ వాహనాల రాకపోకలు జరిగితే వచ్చే నష్టాన్ని అధికారులు అంచనా వేయాలంది. గోదావరి నదిలో ఇసుక తీసుకెళ్లేందుకు భారీ వాహనాలు రావడం వల్ల 18 అడుగుల కట్ట దెబ్బతింటోందని, ప్రజలకు కూడా ఇబ్బందికరంగా ఉందని పిటిషనరు వాదన. రెవెన్యూ, గనులశాఖల పరిశీలన తర్వాతే ప్రొసీడింగ్స్ ఇచ్చామని, ర్యాంప్ ఏర్పాటుకు అనుమతిచ్చామని కలెక్టరు వాదన. కన్జర్వేటర్ అనుమతి తర్వాతే ర్యాంప్‌లను నోటిపై చేయాలన్న నిబంధనలకు విరుద్ధంగా కలెక్టరు అనుమతులిచ్చారని హైకోర్టు తప్పుపట్టింది. అందుకే కలెక్టరు ప్రొసీడింగ్స్‌ను రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది.

ఉక్కుపై కేంద్రం అష్టదిగ్బంధం

- రైలు ర్యాకులు అందకుండా కుట్రలు
- ఉత్పత్తి సాగకుండా ఆటంకాలు
- 2022 జనవరి నుంచి బ్లాస్ట్ ఫర్నేస్-3 మూసివేత

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను వంద శాతం అమ్మేయాలని 2021 జనవరి 27న కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారు బహిరంగ మార్కెట్‌లో పెట్టిన నుంచీ ప్లాంట్ మనుగడను దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతూనే వస్తోంది. ఉక్కు చుట్టూ 'అష్ట దిగ్బంధం' ఉచ్చు బిగించి పీక నులిమేస్తోంది. స్టీల్‌ప్లాంట్‌ను ఎలాగైనా నష్టాల్లోకి నెట్టాలన్న ప్రణాళికను మూడేళ్లుగా మోడీ ప్రభుత్వం అమలు చేస్తూనే ఉంది. కరోనా కష్టకాలంలో సైతం రూ.950 కోట్లు మేర లాభాలను వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఆర్జించినా అడుగడుగునా ఆటంకాలను సృష్టిస్తూనే ఉంది. 2022 జనవరి నుంచి ప్లాంట్‌లోని బ్లాస్ట్ ఫర్నేస్-3ని మూసేసింది. దీంతో, రూ.3 వేల కోట్లు లాభాల్లో నడిచే అవకాశం చేజారింది. ఏటా 75 లక్షల టన్నుల ఉత్పత్తి వైజాగ్ స్టీల్ సామర్థ్యం కాగా, రోజుకు 21 వేల టన్నులు జరగాలి. కానీ, మూడు ఫర్నేస్‌లకు రెండే నడుస్తున్నాయి. రోజుకు తాజాగా ఎనిమిది వేల టన్నులలోపే ఉత్పత్తి జరగడం చూస్తే ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వం ఎంత గడ్డు పరిస్థితుల్లోకి నెట్టేసిందే స్పష్టమవుతోంది.

కీలక అధికారులను నియమించకుండా నిర్లక్ష్యం

ప్లాంట్‌లో పూర్తి స్థాయి డైరెక్టర్ ఫైనాన్స్, డైరెక్టర్ ఆపరేషన్స్ ఖాళీలను 2021 నుంచి నియమించకుండా కేంద్రం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. ఈ ఇద్దరు అధికారుల పర్యవేక్షణలోనే ఏటా రూ.50 వేల కోట్ల లావాదేవీలు జరగాల్సి ఉన్నా, ఈ పోస్టులను భర్తీ చేయడం లేదు. కేంద్రం వత్తాసుతో స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ఈ పోస్టులను భర్తీ చేయకుండా ఇన్‌ఛార్జి ఛైర్మన్‌పై పనిభారం మోపుతూ వస్తోంది. కేంద్రం ఇప్పుడు ఈ రెండు పోస్టులను భర్తీ చేయాలనుకున్నా ఆరు నెలల సమయం పడుతుందని స్టీల్‌ప్లాంట్ కార్మికులు చెబుతున్నారు. ఈ నిర్వాకాలన్నీ కలిసి తడిసిమోపుడై వైజాగ్ స్టీల్ నెత్తిన మూడేళ్లుగా నష్టాల గుదిబండగా కూర్చొన్నాయి.

కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ ఏం చేస్తోంది...

రైల్వే నుంచి వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు రైలు ర్యాకుల సరఫరా దాదాపు స్తంభించిపోయింది. నెలకు కనీసం 50 ర్యాకులు రైల్వే నుంచి స్టీల్‌ప్లాంట్‌కు ఇవ్వాల్సి ఉన్నా 15లోపే అందుతున్నాయి. రైల్వేకు స్టీల్‌ప్లాంట్ ఈ ర్యాకుల అద్దె ఎప్పుడూ బకాయిపడలేదు. ఎంత సొమ్మయినా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామంటూ స్టీల్ సిఎండియే పలుమార్లు వెల్లడించారు. కానీ, కేంద్రం మోకాలడ్డుతోంది. రైల్వే ఉన్నతాధికారులు చెబుతున్న ప్రకారం రైల్వే జోన్ వైజాగ్‌కు వస్తే ర్యాకులు వందైనా ఇవ్వొచ్చు. నిర్ణయాధికారం ఇక్కడే ఉంటుంది. అయితే, జోన్‌తో సంబంధం లేకుండానే కేంద్ర స్టీల్ మంత్రిత్వ శాఖ ఆదేశానుసారం రైల్వేనే పంపిణీ చేయొచ్చు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఆ పనిచేయడం లేదు.

కనీసం డివిజన్ ఉన్నా రైలు ర్యాకులు తెచ్చుకునేవాళ్లం

గతంలో రైల్వే డివిజన్ ఉన్నప్పుడు కనీసం 30 వరకూ రైల్ ర్యాకులు ప్లాంట్‌కు నెలకు లభించేవి. కేంద్రంలోని మోడీ సర్కారు వాల్తేరు రైల్వే డివిజన్‌ను ఎత్తేసి విశాఖకు స్టీల్‌ప్లాంట్‌కు ద్రోహం చేసింది. జోన్ ఇస్తానని డివిజన్ ఎత్తేసి మోసపుచ్చింది. స్టీల్‌ప్లాంట్‌లో ఐదు వేల పోస్టులు ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్నా కేంద్ర మంత్రిత్వ శాఖ భర్తీ చేయడం లేదు. ఏటా వేల సంఖ్యలో నిరుద్యోగులు ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారు. ఎలాగైనా ప్లాంట్‌ను మూసేసే దిశగా కేంద్రం కుట్రలు చేస్తోంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొని ప్లాంట్‌ను కాపాడుకోవడానికి కార్మికవర్గం సిద్ధంగా ఉంది.

జె.అయోధ్యరామ్,
విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో-కన్వీనర్

వడదెబ్బతో ఐదుగురు మృతి

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉష్ణగాలుల ప్రభావంతో రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. వడగాలులు, ఉక్కపోతతో సామాన్యప్రజానీకం అల్లాడుతున్నారు. ఎండ వేడిమి తాళలేక బుధవారం ఐదుగురు మరణించారు.

- ఏలూరు జిల్లా కొవ్వాడలంక గ్రామానికి చెందిన జల్లూరి ప్రసాదరావు భార్య జయలక్ష్మి చేపల వేట సాగిస్తూ జీవనం సాగిస్తుంటారు. వారం రోజుల క్రితం రేపల్లెలో చేపలవేటకు వెళ్లారు. తిరిగి స్వగ్రామానికి చేరుకునేందుకు రేపల్లె నుంచి వస్తున్న చేపల లారీ ఎక్కారు. భైరవపట్నం రైల్వే గేటువద్ద లారీ దిగి, ఇంటికి వెళ్లేందుకు మరో ఆటో కోసం వేచి ఉన్నారు. ఈ తరుణంలో ఆమె ఒక్కసారిగా కళ్లు తిరిగి కిందపడి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందారని తెలిపారు.
- ప్రకాశం జిల్లా సుంకేసుల గ్రామ వాసి కొండేటి చిన్నగాలయ్య (50) అనారోగ్యంతో హాస్పిటల్‌కి వెళ్లి వస్తుండగా.. వడదెబ్బతో మరణించారు. ఆయన ప్రతిరోజు కంభం వెళ్లి కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు.
- నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణం కనిగిరి రోడ్డులోని శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన ఇరువూరి మాలకొండయ్య (75) వయోభారంతో ఇంటివద్దనే ఉంటున్నారు. వడగాల్పులు, ఉక్కపోతతో రెండు రోజులుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండవేడిమి తాళలేక బుధవారం మృతిచెందారు.
- చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం పెద్దబైలు గ్రామానికి చెందిన సాంబ శివరెడ్డి (65) మంగళవారం తన పొలంలో పనులు చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. స్థానికులు వెళ్లి చూసేటప్పటికే అచేతన స్థితిలో పడి ఉన్నారు.
- కాకినాడ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులు కావూరి రాంబాబు (64) మంగళవారం తన విధులు పూర్తి చేసుకుని ఇంటికి వచ్చి అకస్మాత్తుగా పడిపోయారు వెంటనే కుటుంబ సభ్యులు స్థానిక ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. ఎండవేడిమికి తాళలేక మరణించినట్లు వైద్యులు తెలిపారు.

నంద్యాల టిడిపిలో భగ్గుమన్న విభేదాలు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

నంద్యాల జిల్లా టిడిపిలో మరోసారి విభేదాలు భగ్గుమన్నాయి. ఎపి విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఎవి సుబ్బారెడ్డి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మధ్య గతంలో నుంచే విభేదాలు ఉన్నాయి. పలు సందర్భాల్లో అవి బయటపడ్డాయి. తాజాగా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో మరోసారి బహిర్గతమయ్యాయి. లోకేష్ ఎదుట తమ బలా బలాలను నిరూపించుకునేందుకు ఇద్దరు నేతలు ప్రయత్నించారు. అఖిల ప్రియను తోసుకొని సుబ్బారెడ్డి ముందుకు వెళ్లే క్రమంలో సుబ్బారెడ్డి చెయ్యి ఆమెకు తగిలింది. ఆగ్రహించిన ఆమె అనుచరులు ఎవిపై దాడికి దిగారు. కిందపడేసి పిడిగుద్దులు గుద్దారు. లోకేష్ ఎదుటే ఇద్దరు నేతలు బాహాబాహీకి దిగారు. అఖిలప్రియ సైతం సుబ్బారెడ్డిని వెంబడించి దాడికి పాల్పడ్డారు. పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువురి కార్యకర్తలను చెదరగొట్టడంతో ఘర్షణ సర్దుమణిగింది. దాడిలో గాయపడిన సుబ్బారెడ్డిని నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గతంలో సుబ్బారెడ్డిపై అఖిలప్రియ భర్త నేతృత్వంలో హత్యకు ప్లాన్ చేయడాన్ని కడప జిల్లా పోలీసులు గుర్తించి కేసులు పెట్టారు. అప్పట్లో ఈ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. నాటి నుంచి నేటి వరకూ ఈ రెండు గ్రూపుల మధ్య పోరు నివురుగప్పిన నిప్పులా ఉంది. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో తనకే ఆళ్లగడ్డ టికెట్ వస్తుందన్న ధీమాతో సుబ్బారెడ్డి ఉన్నారు. ఈ విషయాన్ని లోకేష్ పాదయాత్ర ద్వారా అందరికీ తెలియజేయాలని భావించారు.

చంద్రబాబు సీరియస్

నంద్యాల టిడిపిలో భగ్గుమన్న విభేదాలపై టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సీరియస్ అయ్యారు. పార్టీలో క్రమశిక్షణ మీరి అలర్లను ప్రోత్సహించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఇదే అంశంపై లోకేష్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.

నంద్యాల ఘటనపై అధ్యయన కమిటీ

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నంద్యాలలో తమ పార్టీ నేతల మధ్య చోటుచేసుకున్న ఘర్షణపై అధ్యయన కమిటీని నియమిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఘటనపై కూలంకుషంగా అధ్యయనం చేసి పూర్తి నివేదిక అందించేలా త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఘటనపై సమగ్రంగా అధ్యయనం చేసి నివేదిక ఆధారంగా భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పార్టీ నిర్ణయించిందని పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో గందరగోళం సృష్టించేందుకు అధికార వైసిపి నేతలు ప్రయత్నిస్తున్నారని, టిడిపి నేతలు క్రమశిక్షణతో సంయమనం పాటించాలని అన్నారు.

జగన్‌ను సిబిఐ విచారించాలి

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో సిఎం జగన్‌ను కూడా సిబిఐ పిలిచి విచారించాలని అచ్చెన్నాయుడు మరో ప్రకటనలో పేర్కొన్నారు. వివేకా దారుణ హత్యకు గురైన రోజు తెల్లవారుజామున అజేయకల్లంతో జగన్ చెప్పారని పేర్కొన్నారు. గుండెపోటు కాదు గొడ్డలిపోటు అని ప్రజలకు తెలిసిపోయిన మరుక్షణం మాట మార్చేశారని విమర్శించారు. హత్య ఏ విధంగా జరిగిందో స్వయంగా చూసినట్లు ఒక్కొక్క విషయాన్నీ జగన్ బాగా వివరించారని తెలిపారు. అంత చక్కగా పూస గుచ్చినట్లు ఎలా వివరించారో జగన్‌ను సిబిఐ విచారించాలని, అప్పుడే వివేకా కుటుంబానికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యాన మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని సర్ సివి రామన్ పబ్లిక్ స్కూల్లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారంఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. దీనిని ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. రాజమహేంద్రవరంలోని జిఎస్‌ఎల్ ట్రస్ట్, కేన్సర్ హాస్పిటల్ వైద్యులు ఈ శిబిరంలో సుమారు 600 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గుండె, ఎముకలు, ఊపిరితిత్తులు, అంకాలజీ, గైనకాలజీ, ఇఎన్‌టి, అప్తమాలజీ, డెంటల్ విభాగాల్లో వైద్య పరీక్షలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా యుటిఎఫ్ ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని అన్నారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఇంత పెద్ద ఎత్తున మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. గతంలో కోనసీమ ప్రాంతంలో వరదల సమయంలోనూ యుటిఎఫ్ పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందించిందని గుర్తు చేశారు. వైద్య పరీక్షలు చేయించుకునేందుకు వచ్చినవారికి మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెంకే వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బసు, గౌరవాధ్యక్షులు ఎంటిబి సుబ్బారావు, అసోసియేట్ అధ్యక్షులు శిరోమణి, జిల్లా ట్రెజరర్ కె సురేష్ కుమార్, స్కూల్ చైర్మన్ రమణం వేణుగోపాలరావు, ప్రిన్సిపల్ శ్రీనివాస్, సిపిఎం నాయకులు కారెం వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు, ఎస్‌ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఐవి

ఉద్యోగులను విస్మరిస్తే పతనం

- మరో 'చలో విజయవాడ' ఆలోచన రానీయొద్దు
- ఎపి జెఎసి అమరావతి 'అనంత' గర్జనలో వక్తలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

'రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని శాంతియుత పోరాటం నడుస్తోంది. ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఉద్యోగుల కడుపు కొట్టాలని చూస్తే ప్రభుత్వ పతనం తప్పదు' అని పలువురు ఉద్యోగ, ప్రజాసంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మరో విజయవాడ తరహా ఉద్యమం చేయాలనే ఆలోచన రాక మునుపే ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల బకాయిలన్నీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ అరియర్స్ తక్షణం చెల్లించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఎపి జెఎసి అమరావతి ఆధ్వర్యంలో బుధవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని కృష్ణ కళామందిరం ఆవరణలో రెండవ ప్రాంతీయ సదస్సును 'అనంత గర్జన' పేరుతో నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన యూనియన్ రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగ సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చలో విజయవాడ తలపెడితే ప్రభుత్వం దిగొచ్చి చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి లిఖిత పూర్వకంగా హామీలు ఇచ్చిందన్నారు. వీటిలో ఏ ఒక్క హామీనీ అమలు చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం, మోసకారితనానికి నిదర్శనమని విమర్శించారు. గత ఎన్నికల్లో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన సిపిఎస్ రద్దు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ వంటి అంశాలపై ప్రస్తుతం ఊసెత్తడం లేదన్నారు. ఉద్యోగుల సదస్సుకు మద్దతుగా హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలంటే పోరాటమే మార్గమన్నారు. ఉద్యోగుల శ్రమకు తగ్గ వేతనాలు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు అండగా పోరాటాలు చేస్తామన్నారు. ఎపి జెఎసి అమరావతి జిల్లా చైర్మన్ ఆర్‌ఎన్.దివాకరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో అసోసియేట్ రాష్ట్ర చైర్మన్ టివి.ఫణిపేర్రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పిఎస్.ఖాన్, సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అనంత గర్జన సదస్సులో మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

త్వరలో పీల్చే గాలిపైనా పన్ను

- రాష్ట్ర ప్రజలపై అన్ని రకాలు భారాలూ వేసిన సిఎం
- యువగళం పాదయాత్రలో లోకేష్

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల భారాలూ వేసిందని, త్వరలో వలంటీర్లు మీ ఇంటికి వచ్చి మీరు పీల్చే గాలిపై కూడా పన్ను వేస్తారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ విమర్శించారు. యువగళం పేరుతో ఆయన చేపట్టిన పాదయాత్ర బుధవారం నంద్యాల మూలమఠం నుంచి ప్రారంభమై నంద్యాల పట్టణంలోకి ప్రవేశించింది. శ్రీనివాస సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడారు. ఒక్క అడుగుతో నా ప్రయాణం మొదలైందని..నేడు మహా ఉద్యమంగా మారిందన్నారు. ఒక్కో అడుగుతో జగన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని తెలిపారు. పాదయాత్రలో పదిలక్షల మంది భాగస్వామ్యం అయ్యారని, జగన్ బెదిరింపులకు బయపడేవారెవ్వరూ లేరన్నారు. జగన్ ఈ మధ్య జబర్దస్త్ కామెడీ చేస్తున్నారని.. పేదవాడు, ఒంటరి వాడినంటూ కామెడీ చేస్తున్నారని విమర్శించారు. రూ. లక్ష కోట్ల ప్రజాధనం కొట్టేసినవారు పేదవాడా? రూ.లక్ష ఖరీదైన చెప్పులు వేసుకునే వారు పేదవాడా? బెంగళూరు యలహంక, హైదరాబాద్, తాడేపల్లి, ఇడుపులపాయలో, విశాఖపట్నంలో ప్యాలెస్‌లు కట్టుకున్న వారు పేదవాడా? సిమెంట్ కంపెనీలు, పవర్ ప్లాంట్లు, సొంత న్యూస్ పేపర్, ఛానల్ ఉన్నవాడు పేదవాడు ఎలా అవుతాడని ప్రశ్నించారు. జగన్ దేశంలోనే ధనిక ముఖ్యమంత్రి అని, రాష్ట్రం మాత్రం అప్పుల్లో నంబర్‌వన్ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగన్ గురించి తెలుసుకున్న తల్లి, చెల్లి దూరం అయ్యారని, అందుకే జగన్ ఒంటరి అయ్యారని ఎద్దేవా చేశారు. చంద్రబాబుది రామ రాజ్యమైయితే, జగన్ ది జంగిల్ రాజ్ పాలన అంటూ ఆరోపించారు. చంద్రబాబువి అంబేద్కర్ చట్టాలు అయితే, జగన్‌వి బ్రిటిష్ చట్టాలని, అందుకే ప్రతిపక్షాలపైన, ప్రశ్నించే వారి పైన నిర్బంధం పెడుతున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయం ఎదుట కిక్కిరిసిన భక్తులు

తిరుమలలో వేసవి రద్దీ

- క్యూలైన్లలో యాత్రికుల పడిగాపులు

ప్రజాశక్తి- తిరుమల

తిరుమలలో యాత్రికుల రద్దీ రోజుకు రోజుకూ పెరిగిపోతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లన్నీ బుధవారం నిండిపోయాయి. కృష్ణతేజ గెస్ట్‌హౌస్ వరకూ యాత్రికులు క్యూలైన్లలో వేచి ఉన్నారు. యాత్రికులు అధిక సంఖ్యలో తరలిరావడంతో టిటిడి తగు చర్యలు తీసుకుంది. క్యూలైన్లలో ఉన్న యాత్రికులకు అన్నప్రసాదాలను సరఫరా చేసింది. నడకదారిలో వచ్చే యాత్రికులకు ఐదు గంటలు, టోకెన్లు లేకుండా సర్వదర్శనం క్యూలైన్‌లో ప్రవేశించే యాత్రికులకు 24గంటలు, రూ.300ల ప్రత్యేక దర్శనం టికెట్లు కొనుగోలు చేసిన యాత్రికులకు శ్రీవారి దర్శనం మూడు నుంచి నాలుగు గంటలు పడుతుందని అధికారులు తెలిపారు. విద్యార్థులకు వేసవి సెలవులు పూర్తయ్యేంత వరకూ రద్దీ కొనసాగుతుందని, యాత్రికులు ఈ విషయాన్ని గమనంలో పెట్టుకోవాలని సూచించారు. 77,436 మంది యాత్రికులు మంగళవారం శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.77కోట్లు వచ్చిందని అధికారులు తెలిపారు.

మహిళల పొదుపు పథకంపైనా పన్ను

న్యూఢిల్లీ : మోడీ సర్కార్ ఎంతో అర్భాటంగా ప్రకటించిన మహిళల పొదుపు పథకంపైనా వడ్డీ బాదాలని నిర్ణయించింది. మహిళల కోసం ఉద్దేశించిన మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ స్కీమ్‌లో వచ్చే వడ్డీపైనా పన్ను చెల్లించాల్సిందేనని సిబిడిటి స్పష్టం చేసింది. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రకటించింది. ఇది 2023 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది. చిన్న మొత్తంలో పొదుపు చేసుకోవాలని భావించే మహిళలకు ఇది మంచి స్కీమ్ అని బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఈ స్కీమ్‌లో పొదుపు చేసిన వారికి పన్ను లాభాలు ఉంటాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. తాజాగా కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) చేసిన ప్రకటనతో చిన్న మొత్తంలో పొదుపు చేసుకోవాలని భావించిన పేద, మధ్య తరగతి మహిళలకు షాక్ ఇచ్చినట్లయ్యింది. దీని వల్ల పొదుపుపై మహిళల ఆశలు సన్నగిల్లినట్లయ్యింది.

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194ఎ కింద మహిళా సమ్మాన్ సేవింగ్స్ స్కీమ్‌పై వచ్చే వడ్డీ మొత్తంపై టిడిఎస్ చెల్లించాల్సి ఉంటుందని సిబిడిటి స్పష్టం చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా సమ్మాన్ పథకంలో ఒక ఆర్థిక సంవత్సరంలో వడ్డీ రూపంలో రూ.40,000 పైన రాబడి ఉంటే అప్పుడు సెక్షన్ 194ఎ కింద టిడిఎస్ చెల్లించాల్సి ఉంటుంది. అలాగే పోస్టాఫీసు, బ్యాంకుల్లో డిపాజిట్ చేసిన మొత్తం కూడా ఈ సెక్షన్ పరిధి కిందకే వస్తుంది. సీనియర్ సిటిజన్లకు ఈ పరిమితి రూ.50,000 ఉంటుంది. పరిమిత కాలం వరకే ఈ పథకం అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతం ఈ పథకంలో చేరిన వారికి 7.5 శాతం వరకు వడ్డీ లభిస్తోంది. ఈ స్కీమ్‌లో కనిష్ఠంగా రూ.1000, గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు పొదుపు చేసుకోవడానికి వీలుంది.

ఈ పథకంలో వచ్చే ఏడాది చివరి వరకు చేరవచ్చు. ఇప్పటికే అనేక చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను కేంద్ర ఆర్థిక శాఖ తగ్గించింది. ఎంతో ఆశగా మహిళా సమ్మాన్‌లో చేరి పొదుపు చేసుకున్న వారికి తాజా షరతు ఆందోళన కలిగిస్తోంది.

ఎల్ఐసి హెచ్‌ఎఫ్‌ఎల్ 425% డివిడెండ్

న్యూఢిల్లీ : ప్రముఖ గృహ రుణాల జారీ సంస్థ ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రతీ రూ.2 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్‌పై ఏకంగా రూ.8.50 లేదా 425 శాతం డివిడెండ్‌ను ప్రకటించింది. దీనికి సంస్థ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపారు. వార్షిక సాధారణ సమావేశం (ఎజిఎం)లో అనుమతి లభించాల్సి ఉంటుంది. 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో ఆ సంస్థ లాభాలు 5.5 శాతం పెరిగి రూ.1,180.3 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.1,118.6 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.5,299 కోట్లుగా ఉన్న సంస్థ రెవెన్యూ.. క్రితం త్రైమాసికంలో 20.83 శాతం వృద్ధితో రూ.6,415.17 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. 2023 మార్చి 31 నాటికి ఎల్ఐసి హైసింగ్ ఫైనాన్స్ నికర విలువ రూ.24,674.98 లక్షల కోట్లకు చేరింది. సంస్థ స్థూల నిరర్థక ఆస్తులు 4.41 శాతంగా, నికర ఎన్‌పిఎలు 2.50 శాతంగా నమోదయ్యాయి. బుధవారం బిఎస్ఇలో ఈ సంస్థ షేర్ 6.37 శాతం తగ్గి రూ.369.60 వద్ద ముగిసింది.

2024లో భారత వృద్ధి 6.7% : ఐక్యరాజ్య సమితి అంచనా

న్యూఢిల్లీ: వచ్చే ఏడాది భారత వృద్ధి రేటు 6.7 శాతంగా ఉండొచ్చని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. దేశీయ డిమాండ్ జిడిపికి ప్రధాన మద్దతును అందించనుందని విశ్లేషించింది. 2023 మధ్యస్థానికి సంబంధించిన ప్రపంచ ఆర్థిక పరిస్థితి, అంచనా రిపోర్ట్‌ను విడుదల చేసింది. 2023లో 5.8 శాతం వృద్ధి ఉండొచ్చని అంచనా వేసింది. అధిక వడ్డీ రేట్లు, విదేశీ డిమాండ్‌లో తగ్గుదల ఉన్నప్పటికీ 2023లో పెట్టుబడులు, ఎగుమతులు మెరుగ్గానే ఉండొచ్చని పేర్కొంది. భారత ద్రవ్యోల్బణం సూచీ 5.5 శాతంగా నమోదు కావొచ్చని తెలిపింది.

డిజిటల్ ప్రకటనల్లోనే అధిక ఉల్లంఘనలు

- గేమింగ్‌లో భారీగా పెరుగుదల
- ఆస్కి రిపోర్ట్

న్యూఢిల్లీ : డిజిటల్ ప్రకటనల రంగంలోనే అత్యధిక ఉల్లంఘనలు చోటు చేసుకుంటున్నాయని అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఆస్కి) ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. 2022-23కు సంబంధించిన వార్షిక ఫిర్యాదుల నివేదికను ఆస్కి విడుదల చేసింది. ఈ ఏడాది కాలంలో ప్రింట్, డిజిటల్, టెలివిజన్‌తో సహా వివిధ మాధ్యమాలలో 7,928 ప్రకటనలను ఆస్కి సమీక్షించింది. డిజిటల్ ప్రకటనలు కేవలం ఉల్లంఘనల్లో టాప్‌లో ఉండటంతో పాటుగా నిబంధనలను అతి తక్కువగా పాటిస్తున్నాయి. 92 శాతం గేమింగ్ ప్రకటనలు ఉల్లంఘనలకు పాల్పడ్డాయని ఆస్కి తెలిపింది. "మార్గదర్శకాలను ఉల్లంఘించే ప్రకటనల విషయంలో డిజిటల్ మాధ్యమం ముందుంది. ఇది ఆన్‌లైన్ వినియోగదారు భద్రత, విశ్వాసం గురించి ముఖ్యమైన ఆందోళనలను లేవనెత్తుతుంది. వినియోగదారుల ప్రయోజనాలను కాపాడేందుకు ఈ సమస్యను అత్యవసర ప్రాతిపదికన పరిష్కరించడానికి ప్రకటనకర్తలు, కంటెంట్ సృష్టికర్తలు, ప్లాట్‌ఫామ్‌లు కలిసి రావాలి. మార్గదర్శకాలను ఉల్లంఘించే గేమింగ్ ప్రకటనల సంఖ్య గణనీయంగా పెరగడాన్ని కూడా పరిశ్రమ తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉంది." అని ఆస్కి సిఇఒ, సెక్రటరీ జనరల్ మనీషా కపూర్ పేర్కొన్నారు.

ASCI The Advertising Standards Council of India

రెండో రోజూ మార్కెట్ల నేల చూపులు

- సెన్సెక్స్ 372 పాయింట్ల పతనం

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ నష్టాలు చవి చూశాయి. అమెరికాలో రుణ సంక్షోభం చోటు చేసుకోనుందనే అంచనాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేశాయి. ఈ నేపథ్యంలోనే బుధవారం బిఎస్ఇ సెన్సెక్స్ 372 పాయింట్లు కోల్పోయి 61,561కు పడిపోయింది. రెండు సెషన్లలో ఈ సూచీ దాదాపు 900 పాయింట్ల మేర నష్టపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 105 పాయింట్ల నష్టంతో 18,115 వద్ద ముగిసింది. సెన్సెక్స్-30లో ఆసియన్ పెయింట్స్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నలాజీస్, ఇన్ఫోసిస్ షేర్లు అధికంగా 1-2 శాతం వరకు నష్టపోయిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.2 శాతం తగ్గగా.. స్మాల్ క్యాప్ 0.3 శాతం పెరిగింది.

సంపాదకీయం

ప్రభుత్వం..యజ్ఞం...

రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నుంచి బుధవారం వరకు విజయవాడ ఇందిరాగాంధీ మైదానంలో అష్టోత్తర శత కుండాత్మక చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం నిర్వహించింది. సంక్షేమ పాలన అందించేందుకు, ప్రజలకు ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, సుఖ సంతోషాల కోసం, మొత్తంగా లోకకళ్యాణార్థం మహా యజ్ఞాన్ని తలపెట్టామని సర్కారు తరఫున దేవాదాయ శాఖ మంత్రి ఒకటికి పదిసార్లు వల్లె వేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు యజ్ఞాన్ని సందర్శించారు. కాగా ఒక మతపరమైన క్రతువును ప్రభుత్వం నిర్వహించడం మన రాజ్యాంగం అనుమతించదు. భారత రాజ్యాంగానికి పునాది లౌకికవాదం. అన్ని మతాల, జాతుల, కులాల, ప్రాంతాల వారి సమాహారం మన దేశం. వారందరి స్వేచ్ఛాయుత జీవనానికి ఆధారం లౌకిక తత్వమే. విభిన్న ప్రజలను దండలో దారం మాదిరి కలిపి ఉంచేది లౌకికవాదమే. రాజ్యం నుంచి మతాన్ని వేరుచేసేదే సెక్యులరిజం. ప్రభుత్వాలు ఏ ఒక్క మతాన్నో భుజానేసుకోరాదు. ప్రభుత్వ వ్యవహారాల్లో మత ప్రమేయం ఉండరాదు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకొచ్చిన వైసిపి ప్రభుత్వం ఒక మతాచారమైన యజ్ఞాన్ని నిర్వహించడం రాజ్యాంగ ఉల్లంఘన. లౌకికవాద స్ఫూర్తికి విఘాతం. ఆరు రోజుల యజ్ఞ ఆర్భాటాన్ని చూస్తే ఈ విషయాలు కనీసమాత్రం ప్రభుత్వ మననంలో లేవనిపిస్తుంది.

రాజులు మునులతో యజ్ఞాలు నిర్వహించగా, దేవాదాయశాఖ ద్వారా తమ ప్రభుత్వం శ్రీలక్ష్మీ యజ్ఞాన్ని చేయిస్తున్నామని సమర్థించుకుంటోంది ప్రభుత్వం. తామే దైవాంశ సంభూతులమని రాజులు చెప్పుకున్నారు కనుక వారు ఏం చేసినా అడగటానికి లేదు. ప్రస్తుతం మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం. ప్రజలందరిదీ ప్రభుత్వం. అలాంటప్పుడు ప్రజలందరూ చెల్లించే పన్నులతో ఒక మతానికి చెందిన క్రతువు నిర్వహించడం చెల్లదు. తామే మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజల డబ్బుతో యాగం చేయడాన్ని సైతం ప్రజాస్వామ్యం అంగీకరించదు. ప్రభుత్వం యజ్ఞానికే పరిమితం కాలేదు. ఉద్యమంలా ప్రచారం కల్పించింది. వివిధ జిల్లాల నుంచి భక్తులను వేసవి వడగాడ్పుల్లో తరలించింది. సమీకరణకు 30 దేవాలయాలకు టార్గెట్లు విధించింది. బస్సులకు, ఇతర ఖర్చులకు ఆయా గుళ్ల ఆదాయం నుంచి వ్యయం చేయాలని అధికారులను పురమాయించింది. ఏడు ప్రధాన ఆలయాల ఆదాయం నుంచి రూ.లక్షలు సమీకరించింది. ప్రభుత్వ ఖజానా నుంచి నయాపైసా ఇవ్వకుండా ఆలయాల నిధులు తీసుకుంది. ఆలయాలకు ఒక్క మతం వారే కానుకలు, విరాళాలు ఇవ్వరు. అన్ని మతాల వారూ ఉంటారు. ఆలయాల భూములు, దుకాణాల నుంచి వచ్చే లీజులు, అద్దెలు అందరివీ. వాటిని ఆలయాల్లో పని చేసే వారి జీతభత్యాలకు, సంక్షేమానికి ఖర్చు చేయడమే నిజమైన సంక్షేమం. కానీ ఆ సొమ్మును యజ్ఞం కోసం కూడేసి దాని ద్వారా లభించే ప్రచారంతో ప్రభుత్వం లబ్ధి పొందడం అన్యాయం.

యజ్ఞ నిర్వహణ సందర్భంగా చేసిన ఖర్చుల్లో అవినీతి ఆరోపణలు గుప్పుమంటున్నాయి. టెండర్ల ద్వారా రాజస్థాన్ నుంచి తెప్పించామంటున్న నెయ్యి ఖరీదు, బహిరంగ మార్కెట్ ధర కంటే చాలా ఎక్కువ. భోజనాల టెండర్లలోనూ చేతివాటం చూపారంటున్నారు. యజ్ఞ సంకల్ప ఫల సిద్ధి సంగతేమోకానీ, యజ్ఞం వలన కొందరి జేబులు నిండాయని తెలుస్తుంది. పక్కదారి పట్టింది ప్రజాధనమే. మంత్రాలకు చింతకాయలు రాలవన్నది యథార్థం. శాస్త్ర విజ్ఞానం, మానవ కృషి మాత్రమే అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి మూలం. లౌకిక ప్రభుత్వం యజ్ఞ యాగాలు చేయడం సమస్యల్లో ఉన్న ప్రజలకు వాస్తవం, హేతువు తెలియనీకుండా తప్పుదారి పట్టించడానికే. ఆ విషయంలో బిజెపి ముందుంటుంది. రాష్ట్రంలో గతంలోనూ వర్షాల కోసం యజ్ఞాలు, దివిసీమలో పాముకాట్ల నివారణకు సర్పయాగాలు జరిగాయి. కేంద్రంలో బిజెపి వచ్చాక మూఢ నమ్మకాలు, అభూత కల్పనల ప్రచారం, సైన్స్‌పై దాడి, చరిత్ర వక్రీకరణ ఎక్కువైంది. లౌకికత్వంపై సైద్ధాంతిక దాడిని ఎక్కుపెట్టింది. ఈ తరుణంలో లౌకిక ప్రభుత్వాలు ఏం చేయాలో, ఏం చేయకూడదో విస్పష్ట మార్గదర్శకాల నియమావళి రూపొందించుకొని ఆచరించాలి. అదే అసలు సిసలు లోకకళ్యాణం.

మహనీయుల మాట



సమాజం మతం మత్తులో
పడకుండా వుండాలంటే,
మూఢనమ్మకాలు తొలగిపోవాలంటే
విద్యావిధానంలో మార్పు రావాలి.
- థామస్ అల్వా ఎడిసన్,
ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త.

మరణం ఎరుగని విప్లవ సంకేతం హోచిమిన్

నివాళి

ఆర్. రఘు

హోచిమిన్ అంటే వియత్నాం విప్లవం. విప్లవ జీవితం తప్ప వ్యక్తిగత జీవితం లేని మహోన్నత విప్లవ నేత హోచిమిన్. 80 సంవత్సరాల పాటు ఫ్రాన్స్ వలస దేశంగా, అత్యంత క్రూరంగా పరిపాలించబడ్డ దేశం వియత్నాం. అభివృద్ధి లేదు. ప్రజలు కటిక దారిద్ర్యంలో, తీవ్రమైన వెనుకబాటుతనంతో మగ్గుతున్న వియత్నాంలో అనేక విప్లవ పోరాటాలు లేవనెత్తబడ్డాయి. కాని, ఏదీ విజయం సాధించలేదు. ఆ విప్లవాల నాయకుల దేశభక్తి, సామ్రాజ్యవాద వ్యతిరేకత, వారి అశేష త్యాగాలు అనేక కారణాల రీత్యా ఫలితాలను ఇవ్వలేదు. అటువంటి గడ్డ మీద దేశభక్తితో ప్రారంభించి, ఆ దేశాన్ని విముక్తి చేయడమే గాక దానిని సోషలిస్టు రాజ్యంగా తీర్చిదిద్దిన ఘనత ఆయనది. 18వ శతాబ్దం నుండి పెట్టుబడిదారీ వ్యవస్థ భూస్వామ్య రాచరికంపై అనేక తిరుగుబాట్లు, విప్లవాలు రేపింది. పెట్టుబడిదారీ వ్యవస్థ నిలదొక్కుకునే కొద్దీ దాని అసాధారణ క్రూరత్వంపై కార్మికవర్గ తిరుగుబాట్లు, విప్లవాలు ప్రారంభమైనాయి. అటువంటి విప్లవాలు జరుగుతున్నాయి. జరుగుతాయి. విప్లవ పోరాటాలు విఫలమైనా లేక విజయం సాధించినా సమాజాన్ని ముందుకే నడిపిస్తాయని మానవ చరిత్ర పదేపదే చెబుతున్నది. ఆ విప్లవాలు ప్రజా నాయకులను, త్యాగధనులను ముందుకు తెస్తాయి. అటువంటి వారిలో ఒకరు అత్యున్నత స్థాయికి చెందిన అంతర్జాతీయ విప్లవ నేత హోచిమిన్. ఆయన జీవితం... వెనుకబాటుతనంతో కునారిల్లే మనలాంటి సాంఘిక వ్యవస్థలున్న దేశాలలో సాంఘిక విప్లవాలను నిర్మిస్తున్న ప్రతి కార్యకర్తకి గొప్ప పాఠ్యాంశం అవుతుంది.

వీర వియత్నాం విప్లవం

వియత్నాం విప్లవం ప్రధానంగా రెండు దశలుగా జరిగింది. మొదటిది, 1930 నుండి 1945 వరకు. 1945 ఆగస్టులో విప్లవం జయప్రదమై ఉత్తర వియత్నాంలో ప్రజాతంత్ర రిపబ్లిక్‌ను వియత్నాం వర్కర్స్ పార్టీ స్థాపించింది. 1945 నుండి 1969 వరకు దక్షిణ ఉత్తర వియత్నాంల ఏకీకరణ, వియత్నాంలో సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం ప్రారంభం రెండవ దశ. 1945 ఆగస్టు విప్లవంతో 80 సంవత్సరాల ఫ్రెంచి పాలన అంతరించింది. వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ముఖ్యంగా కామ్రేడ్ హోచిమిన్ నాయకత్వం, అంతర్జాతీయ సంఘీభావాన్ని కూడగట్టడంలో ఆయన కృషి ఫలితంగా 1954 జెనీవా ఒప్పందం జరిగింది. దాని ప్రకారం వియత్నాం పునరేకీకరణకు 1956లో సాధారణ ఎన్నికలు జరపాలని నిర్ణయించడం జరిగింది. వీరోచిత వియత్నాం ప్రజల విప్లవ పోరాటంతో దద్దరిల్లిన ఫ్రెంచి సామ్రాజ్యవాదం వెనక్కి తగ్గింది. కానీ సామ్రాజ్యవాద శిబిర నాయకుడు అమెరికా...దక్షిణ వియత్నాంని ఆక్రమించి ఏకీకరణకు విరుద్ధంగా, దక్షిణ వియత్నాంని సామ్రాజ్యవాద శిబిరంలో నిలబెట్టడానికి శతవిధాలా ప్రయత్నించింది. కానీ కామ్రేడ్ హోచిమిన్ అసాధారణ ప్రతిభ, మార్క్సిస్టు లెనినిస్టు అవగాహన ఫలితంగా వియత్నాంలో సోషలిస్టు వ్యవస్థ అభివృద్ధి చెందింది. దక్షిణ వియత్నాంలో సామ్రాజ్యవాద వ్యతిరేక గెరిల్లా, సాయుధ ప్రజల తిరుగుబాట్లు ఫలితంగా ఎట్టకేలకు అమెరికన్ సామ్రాజ్యవాదం 20 సంవత్సరాల పాటు వియత్నాం ప్రజలపై అత్యంత పాశవిక దాడి జరిపినా దాని పెత్తనం సాధ్యంగాక 1968 నవంబర్ నెలలో చేతులు ఎత్తి పారిపోయింది. వియత్నాం ప్రజలు, సాయుధ బలగాలు "మన నేలపై ఒక్క దురాక్రమణదారుడు వున్నా, వాడిని సైతం తుడిచి పెట్టేదాకా మనం పోరాడాల్సిందే" అన్న హోచిమిన్ ఆదేశాలను మనస్ఫూర్తిగా పాటించి అఖండ విజయం సాధించాయి. "యుద్ధాన్ని నిలబెట్టడానికి యుద్ధం" అన్న అమెరికన్ వ్యూహాన్ని హోచిమిన్ నాయకత్వాన వియత్నాం ప్రజలు చావుదెబ్బ కొట్టి అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని ప్రపంచం ముందు శాశ్వతంగా దోషిగా నిలబెట్టారు.

వియత్నాం ప్రజల జీవన సంకేతం ఆయన

హోచిమిన్ 1890 మే 19న వియత్నాం లోని ఒక దేశభక్త, మధ్యతరగతి కుటుంబంలో జన్మించాడు. ఆయన అసలు పేరు గుయన్ సిన్హ్ కంగ్ / గుయన్ ఐక్వాన్. తండ్రి ఉపాధ్యాయుడు. తల్లి వ్యవసాయం చూసేది. తండ్రి ఫ్రెంచ్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వియత్నాం విముక్తి కోసం పరితపించేవాడు.ఈ క్రమంలో నైతిక విలువల గురించి ప్రత్యేకంగా తన పిల్లలకు గట్టిగా బోధించే వాడు. బహుశా అందుకే హోచిమిన్ నైతికత మీద, దాన్ని మరింత అభివృద్ధి చేసి విప్లవ నైతికత అనే గొప్ప నూతన నినాదాన్ని రూపొందించాడు. 1918 మొదటి ప్రపంచ యుద్ధానంతరం గెలిచిన దేశాల కూటమి (ఇంగ్లాండ్, ఫ్రాన్స్, అమెరికా) వర్సైల్స్‌లో ప్రపంచం కళ్ళు గప్పడానికి, మానవాళికి వారు చేసిన ద్రోహాలను కప్పిపుచ్చుకోవడానికి శాంతి సభ నిర్వహిం చారు. దానికి హోచిమిన్ ఎనిమిది అంశాల లేఖ రాశాడు. ఫ్రాన్స్ తను పాలించే దేశాల ప్రజలకు తమ దేశ ప్రజలతో సమానత్వం ఇవ్వాలని కోరాడు. ఇది వియత్నాంలో సంచలనం సృష్టించింది. ఆ లేఖను "సిగ్నల్ షాట్" (రాబోయే పోరాటానికి మొదటి దెబ్బ)గా అనేక పత్రికలు పేర్కొనడం జరిగింది.

తన 21వ యేట ఆయన విదేశీ పర్యటనలు ప్రారంభించాడు. 1911లో ఒక ఫ్రెంచి నౌకలో 'బా' అనే

మే19న హోచిమిన్ 133వ జయంతి

పేరిట వంటవాడిగా చేరి ఫ్రాన్స్ చేరుకున్నాడు. మూడు సంవత్సరాలు సీమన్‌గా పని చేశాడు. 1915-17 లండన్‌లో గడిపాడు. 1917-23 (6 సంవత్సరాలు) తిరిగి ఫ్రాన్స్‌లో ఉన్నాడు. తోటమాలిగా, స్వీపర్‌గా, వెయిటర్‌గా ఇలా ఎన్నో వృత్తులు చేస్తూనే ఫ్రెంచి సోషలిస్టు పార్టీలో చురుకుగా పాల్గొన్నాడు. ఈ క్రమంలో ఆయన ఐదు ఖండాలు తిరిగాడు. వెళ్లిన ప్రతిచోటా వియత్నాం దేశభక్తులను కూడదీస్తూనే ఆయా దేశాలలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, ప్రత్యేకించి ఫ్రెంచ్ సామ్రాజ్యవాదం వియత్నాం తదితర దక్షిణాసియా దేశాల్లో సాగిస్తున్న దమనకాండకు వ్యతిరేకంగా ప్రచారం సాగించాడు. 1930లో ఇండో చైనా కమ్యూనిస్టు పార్టీని ప్రారంభించాడు. 1945 నుండి 1969 వరకు వియత్నాం దేశాధ్యక్షుడిగా ఉన్నాడు.

విప్లవ నైతికత

ఆయన నడిపిన వీరోచిత పోరాటాలకి, ఈ మహత్తర విజయాలకు, ప్రధాన కారణం ఆయన విప్లవాత్మక కార్యాచరణకి, తన నిరాడంబర జీవితానికి, నిజాయితీకి ఉన్న ఐక్యతే. ఆరు దశాబ్దాలకు పైగా విదేశాలలో, స్వదేశంలో నడిచిన ఆయన జీవితం మొత్తంగా చూసినప్పుడు విప్లవకారుల లక్షణాలను ఆయన చెక్కుచెదరకుండా కాపాడుకోగలిగాడు. జైళ్లలో భయంకరమైన జీవితాన్ని గడుపుతున్న కాలంలో కాళ్లు చేతులు కట్టివేసిన దుర్భర దినాలలో సైతం ఆ విప్లవ మూర్తి అచంచలమైన మనో నిగ్రహంతోనే ప్రవర్తించాడు. ఆయనది నిరాడంబరమైన, నిష్కల్మషమైన జీవితం. అహోరాత్రులు పనిచేసేవాడు. తనకు తానుగా చేసుకోగలిగిన ఏ పనికీ ఆయన ఇతరుల సహాయం కోరేవాడు కాదు. తన వద్దనున్న సహాయకులను ట్రోంగ్, కీ, కాంగ్, దాంత్, లోయి వంటి పేర్లు పెట్టి పిలిచేవాడు. వీటన్నింటినీ కలిపి చదివితే 'శత్రువుకి వ్యతిరేకంగా పోరాడి విజయం సాధించే వియత్నాం ప్రజల వజ్ర సంకల్పం' అనే అర్థం వస్తుంది. హోచిమిన్ తన తోటి సహచరుల పట్ల, దేశ ప్రజల పట్ల విపరీతమైన ఆదరాభిమానాలు చూపేవాడు. ప్రతి వ్యక్తికి పోరాటంలో పని అప్పగించి, అతని పని విధానాన్ని, అతని జీవితాన్ని అభిమానంగా పరిశీలించేవాడు. మరో గొప్ప విషయం ఏమంటే, కార్యకర్తలకు గైడెన్స్ ఇవ్వడంలో, వారి పొరపాట్లను సరిదిద్దటంలో ఆయన అనురాగాన్ని ప్రదర్శించేవాడు. "ప్రజల అండదండలు లేకుండా అత్యంత సులభమైన పని కూడా జరగదు. ప్రజల సహకారంతో అత్యంత కష్టమైన పనిని సైతం సాధించవచ్చు" అని చెప్పేవాడు. కృషి, పొదుపరితనం, నిజాయితీ, హుందాతనం, ప్రజాప్రయోజనాల కోసం అంకితం కావడం, సంపూర్ణమైన స్వార్థరాహిత్యాలను కలిపి ఆయన "విప్లవ నైతికత" అని చెప్పేవారు. విప్లవ సాధనలో కమ్యూనిస్టు నాయకులకు ప్రత్యేకించి విప్లవ నైతికత ఉండాలని, లేకుంటే విప్లవ సాధనలో అశేష జన బాహుళ్యాన్ని సమీకరించడం, పోరాటంలో నిలబెట్టడం, వారిని త్యాగాలకు సిద్ధం చేయడం, విజయ సాధనకు సంసిద్ధం చేయడం సాధ్యం కాదని ఆయన పదేపదే బోధిస్తూ ఉండేవాడు.

సోషలిస్టు నిర్మాణం

వియత్నాంలో సోషలిస్టు వ్యవస్థని నిర్మించడం కష్ట సాధ్యమైన విషయం. దశాబ్దాల సామ్రాజ్యవాద పాలనలో సర్వనాశనమైన ఆర్థిక వ్యవస్థ. వెనుకబాటుతనంతో ఉన్న ప్రజలు. ఓ పక్క సామ్రాజ్యవాదులతో పోరాడుతూనే ఉత్తర వియత్నాంలో సోషలిస్టు విప్లవ నిర్మాణం కోసం ప్రజలను స్వచ్ఛందంగా రంగంలోకి దించాడు. సోషలిజం మాత్రమే వందల సంవత్సరాల నికృష్టమైన జీవితాలను బాగుపరచ గలదని, స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను ప్రసాదించగలదని, వేగంగా అభివృద్ధి చెందగలుగుతామని ప్రజా బాహుళ్యాన్ని ఆయన ఒప్పించగలిగాడు. అందుకు ముందుగా ఓ బలమైన ప్రజా విప్లవ పార్టీని నిర్మించాడు. వియత్నాంలో ఉన్న అనేక సాంఘిక అంతరాలను అధిగమించే కృషి చేశాడు. ప్రత్యేకించి మహిళలను ఉద్యమాలలోకి, విప్లవంలోకి తీసుకు రాగలిగాడు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన మొత్తం దేశానికి దిశా నిర్దేశం చేసే క్రమంలో మహిళలు విముక్తి కాకపోతే మనం సగం సోషలిజాన్నే నిర్మించినట్లు అవుతుందని ప్రకటించాడు. అలాగే "ప్రభుత్వం, పార్టీ ఆదేశాలు ఇచ్చేవరకు ఆగకండి, మీ పోరాటం కొనసాగించండి. హక్కుల కోసం నిలబడండి" అని మహిళలకు ఆయన బోధించేవాడు. మహిళలకి సమానత్వం రావాలంటే మన దేశంలో నాలుగు అంశాల పైన చట్టం తేవాలని ఆయన పేర్కొన్న ఫలితంగా 1959లో ప్రభుత్వం చట్టం చేసింది. 1.పెద్దలు కుదిర్చిన పెళ్లి (అరేంజ్డ్ మ్యారేజ్) అనే పద్ధతి రద్దు చేయడం. 2. బహు భార్యత్వాన్ని రద్దు చేయడం. 3. సమాజంలోనే కాకుండా ఇంట్లో కూడా స్త్రీ పురుషుల సమానత్వాన్ని గుర్తించడం 4. మహిళల, పిల్లల హక్కులను గుర్తించడం. ఈ చట్టం వియత్నాం సాంఘిక పరిస్థితులను విప్లవాత్మకంగా మార్చింది.

అవినీతి, వృథా, అధికార నియంతృత్వం అనేవి ప్రభుత్వం, సైన్యం, ప్రజల యొక్క శత్రువులు అని ఆయన పేర్కొన్నారు. అందువలన ప్రభుత్వం నుండి సాధారణ ప్రజా సంఘాలు, ప్రజల వరకు మొత్తం దేశం గానే విప్లవాన్ని నిలబెట్టుకోవాలంటే పై మూడు రుగ్మతలను పూర్తిగా వ్యతిరేకిస్తూ ఉండాలి అని ఆయన చేసిన బోధనలను వియత్నాం ప్రజలు నేటికీ పాటిస్తున్నారు. కరోనా మహమ్మారితో పెట్టుబడిదారీ ప్రపంచం అల్లాడిపోయినా సోషలిస్టు వియత్నాం ఆ మహమ్మారిని ఎదుర్కోవడంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది.

ఎల్ల కాలాలకూ ఆయన జీవితం ఆదర్శమే

హోచిమిన్ లేకున్నా ఈ సంక్షోభ కాలంలో కూడా ముందుకు పోతున్న వియత్నాం మన కళ్ళ ముందు ఉంది. వియత్నాం విప్లవ చరిత్ర మన ముందుంది. అత్యంత బలమైన అమెరికన్, ఫ్రెంచి సామ్రాజ్యవాద దేశాలను శతాబ్దంపైగా పోరాడి, మట్టి కరిపించిన ఆ దేశ చరిత్ర మన ముందుంది. వీటన్నింటిలో పూసల్లో దారంలా మహోన్నత విప్లవ నేత హోచిమిన్ విప్లవ జీవితం మన ముందుంది. విప్లవ కార్యాచరణకి, విప్లవ నైతికతకి మధ్యనుండే విడదీయరాని బంధాన్ని కామ్రేడ్ హోచిమిన్ జీవితం మనకి కళ్ళకి కట్టినట్టు చూపిస్తున్నది. అవినీతి, స్వార్థం, వ్యక్తిగత ప్రయోజనాలు, అసంబద్ధమైన పోటీ, వ్యక్తిగత హోదాలకై పాకులాడటం వంటి దోపిడీ వర్గ లక్షణాల ప్రభావం కార్మికోద్య మం మీద, విప్లవోద్యమాల మీద విస్తారంగా ప్రభావితం చూపుతున్న నేటి తరుణంలో వీటికి వ్యతిరేకంగా కార్యకర్తలకు మనోధైర్యాన్ని కల్పించడానికి వియత్నాం ప్రజల వీరోచిత విప్లవ పోరాట చరిత్రని, దాన్ని నడిపిన హోచిమిన్ జీవితాన్ని తెలియజెప్పటం, తెలుసుకోవడం నేడు అత్యవసరం.

/ వ్యాసకర్త: సిపియం కృష్ణా జిల్లా పూర్వ కార్యదర్శి /

గవర్నర్ల పెత్తనం, ప్రభుత్వాల కూల్చివేతపై సుప్రీం కొరడా

విశ్లేషణ

వీపీ

గత గురువారం ఒక్కరోజే సుప్రీం కోర్టు రాష్ట్రాల హక్కులనూ రాజ్యాంగ విలువలనూ కాపాడే కీలకమైన తీర్పులు ఇచ్చింది. జాతీయ రాజధాని ప్రాంతం ఢిల్లీ (ఎన్‌సిటిడి)లో అధికారాల విభజన పైనా మహారాష్ట్రలో ఉద్ధవ్ థాకరే నాయకత్వంలోని మహా వికాస్ అగాధీ (ఎంవిఎ) సర్కారు పతనానికి కారణమైన అప్పటి గవర్నర్ భగత్ సింగ్ హోషియారీ నిర్ణయాలపైన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నాయకత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన ఈ తీర్పులు రాబోయే కాలానికి మార్గదర్శకాలుగా వుంటాయి. ఇటీవలి కాలంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారు రాష్ట్రాల అధికారాలను కాలరాసి కత్తెర వేసి నిరంకుశాధిపత్యం సాగించడానికి గవర్నర్లనూ రాజ్‌భవన్‌లనూ ఘోరంగా దుర్వినియోగపరుస్తున్న పూర్వరంగంలో ఈ తీర్పులకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. ప్రతిపక్షాలు, రాజ్యాంగ నిపుణులు వీటిని స్వాగతించడానికి కారణమదే. ఈ క్రమంలోనే అత్యున్నత న్యాయ వ్యవస్థలో కానవచ్చే విపరీత పోకడలూ వివాదాస్పద తీర్పుల తీరును కూడా ఇవి బహిర్గతం చేశాయి. అందుకే ఇవి చారిత్రాత్మకమైనవి.

సమాఖ్య తత్వానికే చేటు చేస్తారా?

మొదటగా ఢిల్లీ విషయం తీసుకుందాం. ఢిల్లీ దేశ రాజధానిగా చాలా కాలం పాటు మెట్రోపాలిటన్ కౌన్సిల్ పాలనలో వుండేది. తర్వాత దాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చారు. వాజ్‌పేయి హయాంలో ఎన్‌సిటిడి ఏర్పడింది. శాసనసభతో కూడిన కేంద్రపాలిత ప్రాంతమైంది. అయితే కొన్ని విషయాల్లో కేంద్రానికి నిర్ణయాధికారం కల్పించబడింది. కాంగ్రెస్, బిజెపిలే ఢిల్లీలో పాలన చేసినంత కాలం ఇదేం సమస్య కాలేదు. కాని వారిద్దరికీ భిన్నమైన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారింది. కేజ్రీవాల్ వరుసగా రెండు సార్లు అధికారంలోకి రావడమే గాక కొన్ని ప్రజానుకూల చర్యలతో ప్రజాదరణ పొందడం, క్రమంగా పంజాబ్ లోనూ ఆప్ అధికారంలోకి రావడం, మోడీ స్వంత రాష్ట్రమైన గుజరాత్ లోనూ ఓట్లు సంపాదించి జాతీయ పార్టీగా ఎదగడం బిజెపి భరించలేని పరిణామం. అందుకే చాలా కాలంగా కేజ్రీవాల్ సర్కారును నిబంధనలు అడ్డుపెట్టుకుని వేధిస్తూనే వున్నారు. ఇప్పటికి ఇద్దరు లెఫ్టినెంట్ గవర్నర్లు మారినా ఈ పెత్తనం పెరిగిందే గాని తగ్గలేదు. పేరుకే అధికారం గాని ఢిల్లీ సర్కారుకు ఏ అధికారం లేదన్నది కేంద్రం వాదన. తాము నియమించే లెఫ్టినెంట్ గవర్నర్లు (కేంద్రపాలిత ప్రాంతాలకే ఇలా అంటారు) నిజమైన అధినేతలని విడ్డూరమైన వాదన తెచ్చారు. ప్రభుత్వం ఆమోదించిన అనేక శాసనాలను ఆమోదించకుండా తిప్పి పంపారు. ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులపైనా దాడులు చేశారు. ఇవన్నీ కేంద్ర దురహంకారానికి నిదర్శనాలు. ఇక కేజ్రీ రెండవ సారి వచ్చాక జాతీయ పార్టీగా విస్తరించడం బిజెపి అసలు భరించలేకపోయింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ అనే దాంతో సహా ఏవేవో ముందుకు తెచ్చి అప్పటి ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో సహా పలువురిని వెంటాడింది. ముఖ్యమంత్రిపైనా విచారణ జరిపింది (ఈ కేసు లోనే బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితనూ ఎ.పి లో వైసిపి నేతలనూ వారి బంధువులను కూడా చేర్చింది). ఇదంతా ఆప్‌ను దెబ్బ తీసే కుట్ర అని స్పష్టమై పోయింది. అసలు ఈ కుంభకోణానికి ఆధారాలేమిటని ఢిల్లీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి నాగ్ చివాట్లు పెట్టడంతో బండారం బహిర్గతమైంది.

ఈ రెండు కేసుల్లోనూ గవర్నర్ల దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘనను సుప్రీం కోర్టు తప్పు పట్టిన తీరు రాష్ట్రాల హక్కుల రక్షణ పోరాటంలోనూ ప్రభుత్వాల ఏర్పాటు, కూల్చివేత ప్రక్రియ లోనూ చాలా కీలకమైన నిర్దేశాలు ఇచ్చింది. వాటిని గట్టిగా అమలు జరిగేలా చూడటం రాజకీయ పక్షాల, వ్యవస్థల బాధ్యత. తప్పు జరిగితే గట్టిగా పోరాడాలి గాని బేలగా లోబడిపోవడం కాదు.

వాస్తవానికి ఢిల్లీ ప్రభుత్వ పాలనాధికారాల గురించిన ఈ కేసు అంతకన్నా ముందుది. 2019లో దీనిపై సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం తీర్పు ఇవ్వలేకపోయింది. 2019 ఫిబ్రవరిలో ధర్మాసనం లోని ఇద్దరూ చెరో తీర్పు ఇవ్వడంతో ప్రతిష్టంభన ఏర్పడింది. ఆ కేసులో జస్టిస్ సిక్రీ ఢిల్లీ ప్రభుత్వానికి జాయింట్ కార్యదర్శి హోదాకు లోపున వున్నవారిపైనే అజమాయిషీ కలిగివుందని తీర్పు చెప్పారు. అప్పటి లెఫ్టినెంట్ గవర్నర్ ఐఎఎస్ లు, ఐపిఎస్ లు తనకే లోబడి వుండాలని చేస్తున్న వాదనను బలపర్చింది. కాగా మరో జడ్జి అశోక్ భూషణ్ అసలు ఢిల్లీ ప్రభుత్వానికి ఏ అధికారమూ లేదని తీర్పు చెప్పారు. ఇద్దరూ రెండు తీర్పులు చెప్పడంవల్ల అప్పటి ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ జస్టిస్ డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలో మరో ధర్మాసనం నియమించారు. ఈలోగా చంద్రచూడ్ ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. కేంద్రం, రాష్ట్రం తమ వాదనలు వినిపించాయి. చివరకు గురువారం నాడు సంచలన తీర్పు వెలువరించారు. ఢిల్లీ రాష్ట్ర పాలనాధికారం ప్రజలెన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వానిదేనని తేల్చి చెప్పారు. ఎంతటి ఉన్నతాధికారులైనా ప్రభుత్వానికి జవాబుదారిగా వుండాల్సిందేనని ఆదేశించారు. ఎన్‌సిటిడి చట్టం సెక్షన్ 239 ఎఎ లో 1,2,18 కింద వచ్చే ప్రజా వ్యవహారాలు, పోలీసు, భూమి మాత్రమే కేంద్రం పరిధిలో వుంటాయి గనక లెఫ్టినెంట్ గవర్నర్ పరిధిలోకి వస్తాయన్నది. ఇవిగాక మరే విభాగాలపై పెత్తనం చేయడమైనా కుదరదని తేల్చింది. పాలనా వ్యవహారాలు రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయి స్తుందని, అధికారులెవరైనా దానికి లోబడి వుండకపోతే అసలు జవాబుదారీతనమే దెబ్బతిని అలసత్వం ప్రబలుతుందని హెచ్చరించింది. రాజ్యాంగం ఏడవ షెడ్యూల్‌లో పేర్కొన్న పాలనా వ్యవహారాలన్నీ పౌర పోలీసు అధికారులతో సహా ప్రభుత్వానికే నివేదించాలని నిర్దేశించింది. బదిలీలు కూడా వారి పనేనని చెప్పింది. కేంద్రం అండ చూసుకుని లెఫ్టినెంట్ గవర్నర్ చలాయించిన ఆధిపత్యానికిది చెల్లు చీటీ. అదే సమయంలో సుప్రీం కోర్టు గవర్నర్‌కు సర్వాధికారాలు కట్టబెడితే సమాఖ్య విధానం ఏమవుతుందని ప్రశ్నించింది. పూర్తి రాష్ట్ర స్థాయి లేని ఢిల్లీ వంటి చోటనే సుప్రీం కోర్టు తీర్పు ఇంత తీక్షణంగా వుంటే ఇక రాష్ట్రాల సంగతి ఏం చెప్పాలి? అందుకే ఇది మోడీకి పెద్ద ఎదురు దెబ్బ.

పార్టీల్లో తగాదాలు మీకెందుకు?

ఇక మహారాష్ట్ర తీర్పు మరింత కీలకమైంది. నిజానికి ఆ గవర్నర్ భగత్ సింగ్ కోషియారి ఇప్పుడు పదవిలో లేరు. ఆరెస్సెస్ వీరవిధేయుడైన కోషియారి అనేక విధాల ఉద్ధవ్ థాకరే ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టారు. ఆఖరుకు ముఖ్యమంత్రి థాకరేను శాసనమండలికి నామినేట్ చేయడానికి కూడా అడ్డుపడి ఉద్రిక్తతకు కారణమైనారు. మెజార్టీ లేకున్నా దేవేంద్ర ఫడ్నవిస్‌తో తెల్లవారుఝామునే రహస్యంగా ప్రమాణ స్వీకారం చేయించి పట్టం కట్టారు. కర్ణాటక లోనూ 2018లో యెడియూరప్పకు మెజార్టీ లేకున్నా అలాగే ప్రమాణ స్వీకారం చేయించారు. రెండు చోట్ల వారం తర్వాత వారు గద్దె దిగిపోవలసి వచ్చింది. కొత్త సంకీర్ణాలు అధికారం చేపట్టాయి. మహారాష్ట్రలో ఉద్ధవ్ థాకరే ప్రభుత్వం ఏర్పడ్డం గవర్నర్ ఎన్నడూ జీర్ణించుకోలేకపోయారు. అనేక సార్లు ఆ మంత్రులను, ఎంపీలను వేధించేందుకు సిబిఐని ఉపయోగించారు. రోజుకో రణరంగంగా పాలన నడిచింది. చివరకు ఏక్‌నాథ్ షిండే అకస్మాత్తుగా కనిపించకుండా పోవడంతో సంక్షోభం పరాకాష్టకు చేరుకుంది. సుప్రీం కోర్టు ఆ విషయమే తీర్పునిచ్చింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌తో సహా అనేక చోట్ల ఇలాంటి పరిణామాలు చూశాం. ఎప్పుడూ చెప్పుకునే ఎస్ఆర్ బొమ్మై తీర్పు కూడా దీనికి సంబంధించిందే. 1989లో మెజార్టీ కోల్పోయారనే పేరుతో బొమ్మై ప్రభుత్వాన్ని నాటి గవర్నర్ సిఫార్సుపై ఏకపక్షంగా కేంద్రం రద్దుచేసింది. దీన్ని సుప్రీం కోర్టు తప్పు పట్టింది. మెజార్టీలు తేలవలసింది శాసనసభలో తప్ప రాజ్‌భవన్‌లో కాదని 1994లో తీర్పునిచ్చింది. అయితే దీన్ని కూడా ఆచరణలో దుర్వినియోగపర్చడానికి ఆస్కారముందని మోడీ ప్రభుత్వం చాలాసార్లు నిరూపించింది. ఫిరాయింపులను ప్రోత్సహించి ప్రభుత్వాలను బలపరీక్షకు పురికొల్పి కూలదోయడం ఒక రివాజుగా మారింది. మహారాష్ట్రలో కూడా అప్పటి గవర్నర్ ఏ కారణం లేకుండానే ఉద్ధవ్ ప్రభుత్వం మెజార్టీ కోల్పోయిందని, బలపరీక్ష కోరడం సరైంది కాదని సుప్రీం కోర్టు ఇటీవలి తీర్పులో తేల్చిచెప్పింది. షిండే వర్గం తిరుగుబాటు చేయడం వారి అంతర్గత వ్యవహారం. దాంట్లో తలదూర్చాల్సిన అవసరం, అవకాశం గవర్నర్‌కు లేవు. తాము ఉద్ధవ్‌పై విశ్వాసం కోల్పోయామని వారేమీ లేఖ రాయలేదు. అవిశ్వాసం నోటీసు ఇవ్వలేదు.

పార్టీ అంటే పార్టీనే, సభాపక్షం కాదు

మరోవైపు కొత్తగా ఎన్నికైన స్పీకర్ రాహుల్ నార్వేకర్...ఏక్‌నాథ్ షిండే వర్గాన్ని అసలైన శివసేనగా గుర్తించడం, వారు ప్రతిపాదించిన గోగావాలేను చీఫ్ విప్‌ను చేయడం చట్ట విరుద్ధం అని సుప్రీం తీర్పు తేల్చిచెప్పింది. విప్ ఎన్నిక శాసనసభా పక్షానిదే గాని సంబంధిత రాజకీయ పార్టీతో నిమిత్తం లేదని షిండే వర్గం స్పీకర్ చేసిన వాదనను తోసిపుచ్చింది. పదవ షెడ్యూలు లోని ఫిరాయింపుల నిరోధక చట్టం సెక్షన్ 2లో పార్టీ అంటే రాజకీయ పార్టీ తప్ప శాసనసభా పార్టీ కాదని స్పష్టం చేసింది. ఒక రాజకీయ పార్టీకి దాని శాసనసభా పక్షానికి మధ్య బొడ్డు పేగు లాంటి పాత్ర చీఫ్ విప్‌దని అభివర్ణించింది. అభ్యర్థి ఓట్లు కోరేది పార్టీ తరపున అయినప్పుడు శాసనసభా పక్షం వేరు కాబోదని ఈ కేసులో సుప్రీం ఇచ్చిన తీర్పు చాలా కీలకమైంది. గతంలో చాలాసార్లు ఈ సమస్య వచ్చింది. ఉమ్మడి ఎ.పిలో తెలుగుదేశం పార్టీ రెండు సార్లు ఈ సమస్యను ఎదుర్కొంది గాని అది వేరే చర్చ. గవర్నర్ బలపరీక్ష ఆదేశం, స్పీకర్ షిండే వర్గాన్ని గుర్తించి విప్‌గా నియమించడం రెండూ తప్పే గనక ఈ ప్రభుత్వ మార్పు చెల్లదు. అయితే అప్పటి ఉద్ధవ్ థాకరే ప్రభుత్వాన్ని పునరుద్ధరించడం సాధ్యం కాదని కూడా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలోని ధర్మాసనం నిర్ధారించింది. బలపరీక్షను థాకరే సవాలు చేసినా బహిష్కరించినా ఏం జరిగేదో గాని ఆయన ముందే తనకు తాను రాజీనామా చేసి కూర్చున్నారు. కనుక ఆయనను మళ్లీ నియమించడం కుదిరేపని కాదు. థాకరే రాజీనామా చేయడంతో ముఖ్యమంత్రి పదవి ఖాళీ ఏర్పడింది గనక షిండేను నియమించడం కూడా తప్పు కాదని కోర్టు భావించింది. ఇది కూడా ఒక పెద్ద గుణపాఠం. రాజకీయాలలో అవసరమైన పోరాటం చేయకుండా దుర్బలంగా వ్యవహరించడం, ముందే తప్పుకోవడం ఎంత దెబ్బ తీస్తుందో చెప్పే ఉదాహరణ. తప్పులు జరిగినప్పుడు గతంలో కొన్నిసార్లు తొలగించిన వారిని సుప్రీం కోర్టు పునర్నియమించిన సందర్భాలున్నాయి. కాని ఉద్ధవ్ థాకరే రాజీనామాతో ఆ అవకాశం లేకుండా పోయిందిట. మొత్తంపైన ఈ రెండు కేసుల్లోనూ గవర్నర్ల దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘనను సుప్రీం కోర్టు తప్పు పట్టిన తీరు రాష్ట్రాల హక్కుల రక్షణ పోరాటంలోనూ ప్రభుత్వాల ఏర్పాటు, కూల్చివేత ప్రక్రియ లోనూ చాలా కీలకమైన నిర్దేశాలు ఇచ్చింది. వాటిని గట్టిగా అమలు జరిగేలా చూడటం రాజకీయ పక్షాల, వ్యవస్థల బాధ్యత. తప్పు జరిగితే గట్టిగా పోరాడాలి గాని బేలగా లోబడిపోవడం కాదు. తెలంగాణ, కేరళ, తమిళనాడు, బెంగాల్ వంటి చోట్ల గవర్నర్ల రాజ్యాంగ విరుద్ధ పాత్రకు ఇదో చెంప దెబ్బ. ★

రక్షణ రంగంలో తగ్గుతున్న పెట్టుబడులు

- దిగుమతుల పైనే ఆధారం
- పట్టించుకోని మోడీ ప్రభుత్వం

న్యూఢిల్లీ : దేశ భద్రతకు అత్యంత కీలకమైన రక్షణ రంగంలో బిజెపి ప్రవచిస్తున్న 'ఆత్మనిర్భరత' ఎక్కడా కానరావడం లేదు. ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు గడిచినా మూడు త్రివిధ దళాలనూ సైనిక సామగ్రి కొరత వేధిస్తూనే ఉంది. భారత సైనిక పాటవంపై ఇది ప్రతికూల ప్రభావం చూపుతోంది. పొరుగున ఉన్న అణు, శత్రు దేశాల నుండి అనుక్షణం భద్రతాపరమైన ముప్పు పొంచి ఉన్న తరుణంలో ఈ పరిణామం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రక్షణ సామగ్రి కొరత అధికంగా ఉంటోందని త్రివిధ దళాలు 2014 నుంచి పదేపదే ప్రభుత్వానికి మనవి చేసుకుంటూనే ఉన్నాయి. అయితే ఆ కొరతను కనీసం పాక్షికంగా తీర్చేందుకు కూడా ప్రయత్నాలు జరగలేదు. ఇప్పటి వరకూ భారత సాయుధ దళాలకు రష్యా కీలకమైన ఆయుధ సామగ్రిని, విడి భాగాలను సరఫరా చేస్తోంది. అయితే ఉక్రెయిన్ యుద్ధం కారణంగా అమెరికా విధించిన ఆంక్షల నేపథ్యంలో ఆ దేశం నుంచి సరఫరాలు సరిగా జరడం లేదు.

దేశ రక్షణ విషయంలో మోడీ ప్రభుత్వ అలసత్వంపై సైనిక విశ్లేషకుడు మేజర్ జనరల్ ఏపీ సింగ్ మండిపడ్డారు. జాతీయవాదం గురించి బీజేపీ పదేపదే గొప్పలు చెబుతోందని, అయితే అదే సమయంలో భారత సైనిక సామర్థ్యాన్ని పెంచలేకపోతోందని ఆయన చెప్పారు. 2014 తర్వాత భారత స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో సైనిక దళాలకు వార్షిక కేటాయింపులు రెండు శాతం కూడా దాటలేదని ఓ అధికారి తెలిపారు. దేశీయంగా సైనిక అవసరాలను తీర్చేందుకు ఉద్దేశించిన ఆత్మనిర్భరత చర్యలు అందుకు ఏ మాత్రం దోహదపడలేదని ఆయన విమర్శించారు.

భారత వైమానిక దళంలో యుద్ధ విమానాల కొరత అధికంగా ఉంది. రెండు లేక అంతకంటే ఎక్కువ యుద్ధ విమానాలను, వాటిని నడిపేందుకు అవసరమైన సిబ్బందిని కలిపి స్క్వాడ్రన్ యూనిట్ అంటారు. వైమానిక దళానికి ఇలాంటి యూనిట్లు 42 అవసరం కాగా ప్రస్తుతం 29 మాత్రమే ఉన్నాయి. వీటి సంఖ్య కూడా రానురానూ మరింత తగ్గిపోతోంది. వీటితో పాటు మిడ్-ఎయిర్ రిఫ్యుయలర్స్, రోటరీ వింగ్ యుద్ధ విమానాలు, అదనపు యుద్ధ పరికరాలు కూడా తగిన సంఖ్యలో లేవు.

ఇక నౌకాదళం విషయానికి వస్తే సముద్ర జలాలలో కార్యకలాపాలు సాగించే సంప్రదాయక యుద్ధ నౌకల కొరత ఎక్కువగానే ఉంది. ఐఎన్ఎస్ విక్రాంత్‌లో పని చేసేందుకు విశ్వసనీయమైన సిబ్బంది లేకుండా పోయారు. వ్యూహాత్మక హిందూ మహాసముద్రంలో కార్యకలాపాల కోసం అరవై ఐదు వేల టన్నుల బరువుండే యుద్ధ విమానాన్ని తీసికెళ్లే సామర్థ్యం కలిగిన వాహక నౌకను దేశీయ పరిజ్ఞానంతో తయారు చేయాల్సిన అవసరం ఉన్నదని నౌకాదళం కోరుతున్నా పట్టించుకున్న నాథుడు లేడు.

ఇక సాయుధ దళాల డిమాండ్ల చిట్టా చాంతాడంత బారున ఉంది. తుపాకులు, యుద్ధ ట్యాంకులు, పదాతి దళాలకు అవసరమైన వాహనాలు కావాలని సాయుధ దళం అడుగుతోంది. అత్యాధునిక ఆయుధాలు అవసరమని కోరుతున్నప్పటికీ రక్షణ శాఖ పట్టించుకోవడం లేదు. ఇది సాయుధ దళాల సామర్థ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేసేందుకు విదేశీ ఉత్పత్తిదారులతో కలిసి స్థానిక ప్రైవేటు లేదా ప్రభుత్వ విక్రేతతో వ్యూహాత్మక భాగస్వామ్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే అది ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. అసలు ఈ కార్యక్రమంతో ఒరిగేదేమీ ఉండదని, సమయం వృథా అవడం తప్పించి ఏమీ జరగదని బ్రిగేడియర్ భోన్స్లే వ్యాఖ్యానించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడానికి విదేశీ ఉత్పత్తిదారులు ఇష్టపడరని ఆయన చెప్పారు.

త్రివిధ దళాల అవసరాల కోసం విదేశాల నుండి దిగుమతులను తగ్గించుకొని దేశీయ ఉత్పత్తులపై దృష్టి సారిస్తామని, దీనివల్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుందని ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది. అయితే దేశీయంగా ఉత్పత్తి చేస్తామని చెబుతున్న జాబితాలో నట్లు, బోల్టులు, స్క్రూలు, వాషర్లు, బుష్‌లు, క్లాంపులు, గాస్కెట్లు వంటి చిన్న చిన్న సామగ్రి ఉండడం భారత్ వంటి పారిశ్రామిక దేశానికి అవమానకరమని సైనిక విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఆత్మనిర్భరత గురించి పదేపదే వల్లె వేస్తున్నప్పటికీ రక్షణ దిగుమతులలో మన దేశం అగ్రస్థానంలో ఉంది. 2018-22 మధ్యకాలంలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన ఆయుధ దిగుమతులలో భారత్ వాటా 11%గా ఉంది. 2014లో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత సాయుధ దళాల కోసం గుండుసూది మొదలుకొని యుద్ధ విమానం వరకూ కొనుగోలు చేశామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గత సంవత్సరం మార్చ్‌లో పార్లమెంటుకు తెలిపారు. యుపీఏ ప్రభుత్వం తన హయాంలో రక్షణ దళాల కోసం ఏమీ కొనలేదని కూడా చెప్పారు. అయితే యూపీఏ హయాంలో 142 రక్షణ ఒప్పందాలు కుదిరాయి. ఆ కాలంలో త్రివిధ దళాల కోసం 600 యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు కొనుగోలు చేశారు. అయితే ఈ వాస్తవాన్ని కప్పిపెట్టి పార్లమెంట్ సాక్షిగా ఆర్థిక మంత్రి అసత్యాలు వల్లె వేశారు.

దేశీయ పరిజ్ఞానంతో రక్షణ అవసరాలను తీర్చుకునే విషయంపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని రక్షణ నిపుణులు అభిప్రాయపడ్డారు. స్థానికంగా నట్లు, బోల్టులు తయారు చేసే విషయంపై శ్రద్ధ పెడితే రక్షణ రంగంలో స్వావలంబన ఎలా సాధ్యపడుతుందని వారు ప్రశ్నించారు. ఆత్మనిర్భరత కార్యరూపం దాల్చాలంటే ఈ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశోధనలు అవసరమవుతాయి.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు. ద.మ రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు

తేది: 17.05.2023, టెండర్ నోటీసు నం.: 04/డబ్ల్యూడబ్ల్యూఎస్/ఆర్‌వైపిఎస్/2023-24, PUB/0519

భారత రాష్ట్రపతి మరియు డిప్యూటి చీఫ్ మెకానికల్ ఇంజనీర్/ఆర్‌వైపిఎస్, సౌత్ సెంట్రల్ రైల్వే, వాగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి-521241 తరపున ఇ-టెండర్లను ఆహ్వానించడమైనది.

1. టెండర్ నం.: జిఆర్/ఎమ్/196/ఆర్‌ఎస్‌పి/డిఐవి/04/2023, వివరణ: అన్ని బిఓఎక్స్ఎన్ వేరియంట్లు మరియు బిఓఎక్స్ఎన్‌హెచ్ఎల్ రకం వ్యాగన్‌లలో డోర్ల యొక్క ప్రత్యేక మరమ్మతులు/మార్పులు క్యూటీ :2200 ఎస్‌సిఆర్ జోన్‌లోని 04 డిపోల వద్ద డోర్స్ యాక్టివిటీ వారీగా మరియు జివై డిపోలో 900 సంఖ్యల సైడ్ స్టాంచియన్స్ రీప్లేస్‌మెంట్ 06 నెలల వ్యవధిలో" పరిమాణం : కార్యాచరణ వారీగా, పరిమాణం: కార్యాచరణ వారీగా పరిమాణం, పూర్తి కాలం: 06 నెలలు, టెండర్ విలువ: (రూ.) 3,35,17,748/- (మూడు కోట్ల ముప్పై ఐదు లక్షల పదిహేడు వేల ఏడు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే) ధరావత్తు డిపాజిట్ మొత్తం: (రూ.) 3,17,600/- (మూడు లక్షల పదిహేడు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)

టెండర్ డాక్యుమెంట్ ఖరీదు: ఉచితంగా
ఆఫర్ చెల్లుబాటు: ప్రారంభం తేది నుండి 60 రోజులు
టెండర్ రకం: ఐఆర్‌జిసిసి-2022 ద్వారాపనుల టెండర్లు నిర్వహించబడ్డాయి
టెండరింగ్ సిస్టం: ఓపెన్ టెండర్-సింగిల్ ప్యాకెట్
బిడ్ ముగింపు తేది మరియు సమయం: తేది: 09.06.2023, 15.00 గం.
ప్రారంభ బిడ్ తేది మరియు సమయం: తేది: 09.06.2023, 15.15 గం.
టెండర్ డాక్యుమెంట్ మరియు సవరణ (ఏదైనా) : "http://www.ireps.gov.in" వెబ్‌సైట్ ని ఆహ్వానించండి.

డిప్యూ.చీఫ్ మెకానిక్ ఇంజనీర్, వాగన్ వర్క్‌షాప్/ గుంటుపల్లి

తేది: 12.05.2023, ఓపెన్ ఇ-టెండర్ నోటీసు నం.బి/ఇ.ఐజిఎస్/04/2023-24 PUB/0520

భారత రాష్ట్రపతి మరియు దిగువసంతకందారుడు తరపున క్రింది విధమైన పనుల కొరకు క్రింద పేర్కొన్న తేది 15.00 గం. వరకు ఇ-టెండర్లను ఆహ్వానించడమైనది.

1. టెండర్ నం.: బి/ఇ.29/ఐ/ఐజిఎస్/09/23-24, పని పేరు: కెపిటి (కృష్ణపట్నం పోర్ట్) రోడ్డు నం.7 వద్ద-విద్యుత్ ఏర్పాట్లు. వెల్డింగ్ సౌకర్యాలు ప్రతిపాదించడం/అమలు చేయడం కేటాయింపు. పూర్తి కాలం: 06 నెలలు. టెండర్ విలువ: (రూ.) 43,59,010/-, ఇ.ఎమ్.డి./బిడ్ సెక్యూరిటీ : (రూ.) 87,200/-, టెండర్ డాక్యుమెంట్ ఖరీదు: లేదు, ముగింపు తేది: 08.06.2023

1. భావి టెండర్‌దారులు ఏదైనా టెండర్ మార్పులు/సవరణ కొరకు టెండర్ ముగింపు తేదికి ముందువెబ్‌సైట్ "www.ireps.gov.in" ను సందర్శించబడని సూచించబడ్డారు.

డివిజనల్ రైల్వే మేనేజర్, (విద్యుత్), విజయవాడ.

తేది: 15.05.2023, ఇ-వేలం నోటీసు నం.బిజెడ్ఎ.2/2023-24 PUB/0522

భారత రాష్ట్రపతి మరియు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, సౌత్ సెంట్రల్ రైల్వే, విజయవాడ డివిజన్ తరపున తరపున పద్దెనిమిది సంవత్సరాలు పై బడిన ఇండియన్ పౌరులు మరియు www.ireps.gov.in & ఓవర్ డివిజన్ పార్కింగ్ స్టాండ్ ఒప్పందం కొరకు ఐరెప్స్ మాడ్యూల్ 'ఇ-వేలం లీజింగ్' ద్వారా ఇ-వేలం కొరకు కంపెనీలు/సంస్థలను ఆహ్వానించడమైనది. ఇ-వేలం షెడ్యూల్ వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి. వేలంలో పెట్టబడిన ఆఫర్ అసెట్స్ యొక్క వివరాలు ఐరెప్స్ వెబ్‌సైట్‌లో చూడవచ్చును.

ఒప్పందం రకం: పార్కింగ్ స్టాండ్ ఒప్పందాలు వేలంలో ఉంచబడిన ఆఫర్ లాట్ల సంఖ్య: 04 పార్కింగ్ స్టాండ్లు అనగా.., సింగరాయకొండ వద్ద టూ వీలర్ ప్రీమియం, తాడేపల్లిగూడెం వద్ద నాలుగు వీలర్ల జనరల్, గూడూరు వద్ద నాలుగు వీలర్ల జనరల్, చిలకలపూడి స్టేషన్ వద్ద టూ వీలర్ జనరల్. వేలం షెడ్యూల్ ప్రారంభ తేది మరియు సమయం: 19.05.2023, 11.30 గం. వద్ద.

1. ఇ-వేలంలో పాల్గొనడానికి డిజిటల్ సంతకాన్ని పొందడం బిడ్డర్ యొక్క బాధ్యత.
2. బిడ్డర్ ఎస్‌బిఐలో కరెంట్ ఖాతాను కలిగి ఉండాలి మరియు అది ఐరెప్స్ లోని ఇ-వేలం లీసింగ్ మాడ్యూల్ తో లింక్ చేయబడాలి.
3. ఇ-వేలంలో పాల్గొనడానికి వన్ టైమ్ ఆన్‌లైన్ స్వీయ రిజిస్ట్రేషన్ తప్పనిసరి, తద్వారా భారతీయ రైల్వేలోని ఏ డివిజన్‌లోనైనా పాల్గొనడానికి భౌగోళిక పరిమితులు లేవు.
4. ఐరెప్స్ అప్లికేషన్ (www.ireps.gov.in) లోని ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్‌లో పైన పేర్కొన్న ఇ-వేలం తేదీల సమయ స్లాట్‌లు అందుబాటులో ఉన్నాయి. దయచేసి గమనించండి మరియు తదనుగుణంగా వేలంలో పాల్గొనండి.

ఇ-వేలం సమయంలో ఐరెప్స్ పోర్టల్‌లో ఏర్పడే ఏదైనా అడ్డంకికి రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. ఇ-వేలం విధానాన్ని అర్థం చేసుకోవడానికి మరియు పాల్గొనడానికి ఐరెప్స్ అప్లికేషన్ (www.ireps.gov.in) హోమ్‌పేజీ యొక్క ఎడమ నావిగేషన్ బార్‌లో లెర్నింగ్ సెంటర్ లింక్ అందుబాటులో ఉన్నప్పటికీ, వినియోగదారు మాన్యువల్ ద్వారా వెళ్లాలని బిడ్డర్లు సలహా ఇస్తారు.

సీనియర్. డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ.
A0733

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైటు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి

ఉద్యోగాలిప్పిస్తామని రూ.2 కోట్లకు టోకరా

పోలీసులకు పట్టుబడిన నిందితులు

ప్రజాశక్తి- తెర్లాం (విజయనగరం జిల్లా)

ఆంధ్రా యూనివర్సిటీలో ఉద్యోగాలిప్పిస్తామని చెప్పి పలువురు నిరుద్యోగుల నుంచి సుమారు రూ.2 కోట్లు వసూలు చేసి పరారైన నిందితులు ఎట్టకేలకు పోలీసులకు పట్టుబడ్డారు. మండలంలోని పెరుమాలి గ్రామానికి చెందిన భార్యాభర్తలు బేరి గంగాధర్, పూర్ణచందన ఉద్యోగాలిస్తామని చెప్పి భారీగా డబ్బులు వసూలు చేశారు. బేరి పూర్ణచందన ఆంధ్ర యూనివర్సిటీలో ఉద్యోగంలో పెద్ద పోస్టులో ఉన్నానని, డబ్బులు ఇస్తే వివిధ పోస్టుల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని బంధువులకు, స్నేహితులకు చెప్పడంతో నిజమేనని నమ్మారు. పెరుమాలి, నెమలం, రాజాం, నరసన్నపేట తదితర గ్రామాలకు చెందిన నిరుద్యోగులు డబ్బులు చెల్లించారు. కొన్ని రోజుల తరువాత రూ.22 వేల జీతంతో నకిలీ ఆర్డర్లు సృష్టించి, నకిలీ గుర్తింపు కార్డులు, జాబ్ కార్డులు సృష్టించి ఇచ్చారు. అవి నకిలీ ఆర్డర్లని తెలియడంతో మోసం చేశారని గుర్తించిన బేరి ప్రశాంత్ కుమార్, తోలేటి రాజేష్, బాలరాజు, భుజంగరావు, పుచ్చల గురుమూర్తి, మరికొంత బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో నకిలీ ఉద్యోగాల గుట్టురట్టు అయింది. నిందితుల కోసం రెండేళ్లుగా పలు జిల్లాలు, రాష్ట్రాల్లో పోలీసులు గాలించారు. చివరకు చీపురుపల్లిలో వారిని అరెస్టు చేసి పలు సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. వీరిని బొబ్బిలి కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు చెప్పారు.

రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీల్లో విజేత విజయనగరం

ప్రజాశక్తి- విజయనగరం టౌన్

అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో గత మూడు రోజులుగా జరిగిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ క్రీడా పోటీల్లో విజయనగరం బాలికల జట్టు మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా క్రీడాకారులను అనంతపురం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్ కుమార్ తదితరులు చేతులు మీదుగా బహుమతి అందుకున్నారు.

పాతి పెట్టిన మృత దేహాన్ని వెలికితీత

ప్రజాశక్తి - రామభద్రపురం

మండల పరిధిలోని ముచర్లవలసకు చెందిన రేగాన గనేశ్వర రావు (29) సొంత ఇంట్లోనే ఈ నెల 10 తెల్లవారు జామున ఉరి వేసుకొని మృతి చెందాడు. అప్పట్లో ఎవరికీ తెలియజేయకుండా వారి కులాచారం మేరకు మృతదేహాన్ని పాతి పెట్టారు. ఐతే ఇతని ఉరి వేసుకోవడం పై కుటుంబ సభ్యులకు కొన్ని అనుమానాలు రావడంతో మంగళవారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ సురేంద్ర నాయుడు, ఇంచార్జి తహశీల్దార్ సుబ్బారావు, వైద్యాదికారులతో కలిసి బుధవారం పాతిపెట్టిన మత దేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

మానవత్వం చాటిన జక్కువ గ్రామ పెద్దలు

- రెండు కిడ్నీలు పాడైన యువకునికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి- మెంటాడ (విజయనగరం జిల్లా)

ఎవరి స్వార్థం వారు చూసుకుంటూ రక్త సంబంధీకులకు సహితం సహకరించని నేటి సమాజంలో ఇంకా మానవత్వం ఉందని జక్కువ గ్రామ పెద్దలు చాటిచెప్పారు. మండలంలోని జక్కువ గ్రామానికి చెందిన మన్నేపూరి నారాయణరావు డిగ్రీ వరకు చదువుకుని ఖాళీగా ఉండడంతో గ్రామ పెద్దల సహకారంతో గ్రామ సచివాలయంలో వలంటీర్‌గా అవకాశం కల్పించారు. వృద్ధాప్యంలో ఉన్న తన తల్లిదండ్రులను ఆ వచ్చిన జీతంతో కుటుంబాన్ని పోషించుకుంటున్న తరుణంలో తన రెండు కిడ్నీలు పాడైపోయి తల్లిదండ్రులకు భారంగా మారాడు. తన కిడ్నీలు ఆపరేషన్ కోసం సుమారు రూ.10 లక్షలు ఖర్చు అవుతుందని తెలుసుకొని ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో కొట్టిమిట్టాడుతుండగా గ్రామ పెద్దలు అండగా నిలిచారు. ఆరోగ్యశ్రీ పథకంలో రూ.5లక్షలు వరకు వస్తాయని మిగతా డబ్బులు మానవతా దృక్పథంతో సహకరించాలని గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు, సివిల్ కాంట్రాక్టర్ కుప్పిరెడ్డి మోహన్ రావు కోరుతూ ఆయన రూ. 10వేలు అందించారు. ఆయనతో పాటు మండల వ్యవసాయ సలహా కమిటీ అధ్యక్షులు లచ్చిరెడ్డి అప్పలనాయుడు, జక్కువ పిఎసిఎస్ అధ్యక్షులు రెడ్డి అప్పారావు, కర్రి అప్పలస్వామి రూ. 5వేలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఎవరైనా మానవత్వం కలిగిన వారు ఆ యువకునికి సహాయం చేయాలని తన పైనే ఆధారపడి బ్రతుకుతున్న తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

గంగూలీకి జెడ్ కేటగిరీ భద్రత

కోల్‌కతా : భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, బిసిసిఐ మాజీ అధ్యక్షులు సౌరవ్ గంగూలీకి ఇక నుంచి జెడ్ కేటగిరీ భద్రత కల్పించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని సీనియర్ అధికారి ఒకరు బుధవారం తెలిపారు. ఇప్పటి వరకూ వై కేటగిరీ భద్రతలో ఉన్న గంగూలీకి ఇక నుంచి జెడ్ కేటగిరి భద్రత కల్పించాలని మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. జెడ్ కేటగిరి భద్రతలో భాగంగా గంగూలీకి ఎనిమిది నుంచి పది మంది భద్రతా సిబ్బంది పహారా కాస్తారని చెప్పారు. ప్రస్తుతం ఐపిఎల్ ఢిల్లీ డేర్‌డెవిల్స్ జట్టుతో ఉన్న గంగూలీ ఈ నెల 21న కోల్‌కతాకు తిరిగి వస్తారని, అప్పటి నుంచి ప్రతీరోజూ జెడ్ కేటగిరి భద్రత ఉంటుందని అధికారి తెలిపారు.

బైడెన్ ఆస్ట్రేలియా పర్యటన రద్దు

- క్వాడ్ మీటింగ్ క్యాన్సిల్ ..

కాన్‌బెర్రా : వచ్చేవారం ఆస్ట్రేలియాలో జరగాల్సిన క్వాడ్ సదస్సుని రద్దు చేసినట్లు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ బుధవారం తెలిపారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తన ఆస్ట్రేలియా పర్యటనను వాయిదా వేయడంతో ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడు బైడెన్ లేకుండా క్వాడ్ సమావేశాన్ని నిర్వహించలేమని అన్నారు. ఆస్ట్రేలియాలో, బైడెన్ భారత ప్రధాని మోడీ, జపాన్ ప్రధాని ఫ్యూమియో కిషిదా మరియు ఆస్ట్రేలియాకు చెందిన అంథోనీ అబ్బనీస్‌లతో మూడవ క్వాడ్ సదస్సులో పాల్గొనాల్సివుంది. తాను ఆస్ట్రేలియా పర్యటన రద్దు కావడం నిరాశకు గురిచేసిందని బైడెన్ పేర్కొన్నారని అస్ట్రేలియాప్రధాని ఆంథోనీ అల్బనీస్ పేర్కొన్నారు. అయితే హిరోషిమాలో జరగనున్న జి 7 సదస్సులో ఆస్ట్రేలియా, అమెరికా, ఇండియా, జపాన్ నేతలు కలుసుకోనున్నట్లు ఆయన చెప్పారు. జి7 దేశాల జాబితాలో బ్రిటన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్‌తో పాటు భారత్, ఆస్ట్రేలియా కూడా ఉన్నాయి. మే 19వ తేదీ నుంచి మే 21 వరకు జి7 భేటీ జరగనుంది. క్వాడ్ సమావేశాన్ని నిర్వహించలేకున్నా.. భారత ప్రధాని మోడీ మాత్రం ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు అల్బనీస్ తెలిపారు. అమెరికాను రుణ గరిష్ఠపరిమితి సమస్య వెంటాడుతోంది. డెట్ సీలింగ్‌కు చట్టసభ ఆమోదం లభించకపోతే అగ్రరాజ్యం దివాలా తీసే ప్రమాదముంది.

దీంతో ఈ అంశంపై జో బైడెన్ ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీతో చర్చలు జరిపేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలోనే ఈ వారాంతంలో మొదలయ్యే తన ఆసియా పర్యటనను బైడెన్ కుదించుకున్నారు. జపాన్‌లో జరిగే జి7 సదస్సుకు హాజరుకానున్న బైడెన్.. ఆ తర్వాత వెళ్లాల్సిన ఆస్ట్రేలియా, పపువా న్యూ గినియా పర్యటనను వాయిదా వేసుకున్నారు. ఈ విషయాన్ని ఆసీస్ ప్రధాని అల్బనీస్‌కు.. అమెరికా అధ్యక్షుడు ఫోన్లో సమాచారమిచ్చారు. అయితే, తన ఆసీస్ పర్యటనను రద్దు చేసుకున్న బైడెన్.. అల్బనీస్‌ను అమెరికాకు రావాలని ఆహ్వానించారు. మరోవైపు, భారత ప్రధాని మోడీ కూడా వచ్చే నెలలో అమెరికాలో పర్యటించనున్నారు.

మధ్యప్రదేశ్‌లో హృదయ విదారక ఘటన..

కుమార్తె మృతదేహాన్ని బైక్‌పై తరలించిన తండ్రి

భోపాల్ : మధ్యప్రదేశ్‌లోని షాడోల్‌లో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. ఆస్పత్రి అంబులెన్స్‌ను నిరాకరించడంతో ఓ తండ్రి తన 13 ఏళ్ల కుమార్తె మృతదేహాన్ని మోటార్‌సైకిల్‌పై తరలించారు. మంగళవారం ఈ ఘటన జరిగింది. వివరాల ప్రకారం.. కోటా గ్రామానికి చెందిన లక్ష్మణ్ సింగ్ కుమార్తె మాధురి ఎనీమియా వ్యాధితో బాధపడుతోంది. వ్యాధి తీవ్రం కావడంతో తమ గ్రామానికి 70 కిలోమీటర్ల దూరంలోని షాడోల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ బాలిక సోమవారం రాత్రి మరణించింది. దీంతో మృతదేహాన్నితరలించేందుకు అంబులెన్స్ కోసం ఆస్పత్రి అధికారులను సంప్రదించారు. కేవలం 15 కి.మీ వరకు మాత్రమే అంబులెన్స్ అందుబాటులో ఉంటుందని, దూర ప్రాంతాలకు ఉచితంగా వాహనాన్ని ఇచ్చేదిలేదని తెగేసి చెప్పారు. దీంతో చేసేదేమీ లేక లక్ష్మణ్‌సింగ్ కుమార్తె మృతదేహాన్ని మోటార్‌సైకిల్‌పై తరలించేందుకు సిద్ధమయ్యారు. మరోగ్రామానికి వెళుతున్న షాడోల్ కలెక్టర్ వందన వైద్య ఈ విషయం తెలుసుకుని వారికి అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించారని లక్ష్మణ్‌సింగ్ తెలిపారు. ఆర్థిక సాయం కూడా అందించారని అన్నారు. ఈ ఘటనపై కలెక్టర్ విచారణకు ఆదేశించినట్లు సమాచారం.

రక్షణ ఒప్పందాల కారణంగానే రష్యాలో భారతీయ కరెన్సీ నిల్వలు

మాస్కో : భారత్‌తో రక్షణ ఒప్పందాల చెల్లింపుల కారణంగానే రష్యాలో భారీ మొత్తంలో భారతీయ కరెన్సీ పోగుపడినట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ప్రత్యేక వ్యక్తిగత నగదు ఖాతాలు లేవని, నగదు నిల్వలన్నీ రక్షణ ఆయుధాల విక్రయాలకు సంబంధించినవేనని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డిజిఎఫ్‌టి) పాత్రికేయులకు తెలిపారు. అయితే ఎంత మొత్తం నగదు నిల్వలు ఉన్నాయన్న అంశంపై సమాచారాన్ని మాస్కో వెల్లడించలేదు. గతేడాది భారత్ రష్యాకు చెల్లించాల్సిన 2 బిలియన్‌డాలర్లు నిలిచిపోయినట్లు బ్లూమ్‌బెర్గ్ నివేదిక పేర్కొంది. అలాగే రష్యా నుండి పది బిలియన్ డాలర్ల విలువైన విడిభాగాలు, ఎస్ -400 మిసైల్‌కి చెందిన బ్యాటరీలను రష్యా పంపిణీ చేయాల్సి వుంది. రష్యా భారత్‌కు అతిపెద్ద రక్షణ పరికరాల సరఫరాదారు. భారతీయ బ్యాంకుల్లో బిలియన్ల కొద్దీ నగదు నిల్వ ఉందని, కానీ వినియోగించడానికి అవకాశం లేదని భారత పర్యటన సమయంలో రష్యావిదేశాంగ మంత్రి సెర్గీ ప్రకటించిన సంగతి తెలిసిందే.

నూతన వలస విధానాలను ప్రవేశపెట్టిన క్యూబా

హవానా : వలసదారుల కోసం క్యూబా ప్రభుత్వం నూతన వలస విధానాలను ప్రవేశపెట్టింది. పాస్‌పోర్ట్ చెల్లుబాటు గడువును పెంచడంతో పాటు దాని చెల్లుబాటు వ్యవధిలో అనుమతి పత్రాల పొడిగింపును తొలగిస్తున్నట్లు ప్రకటించింది. విదేశాల్లోని తమ జాతీయులతో క్యూబా సంబంధాలను బలోపేతం చేసేందుకు ఈ చర్యలు చేపట్టామని, జులై 1 నుండి ఇవి అమల్లోకి రానున్నాయని విదేశాంగ శాఖ కాన్సులర్ వ్యవహారాల డైరెక్టర్ జనరల్ ఎర్నెస్టో సోబరెన్ మంగళవారం నిర్వహించిన ప్రత్యేక మీడియా సమావేశంలో తెలిపారు. 16 ఏళ్ల కన్నా ఎక్కువ వయస్సున్న క్యూబా పౌరులకు ప్రస్తుత పాస్‌పోర్ట్ చెల్లుబాటును ఆరు నుండి 10 సంవత్సరాలకు పొడిగించింది.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
MANAPPURAM HOME FINANCE LTD.
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్: U65923K12010PIC039179
నమోదిత కార్యాలయం: IV/470A(పాతది)W/638A(కొత్తది) మణప్పురం హౌస్ వలపడ్ త్రిస్సుర్, కేరళ 680567
కార్పోరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబాయి 400093, మహరాష్ట్ర. ఫోన్ నం.022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("యంఎహెచ్‌ఎఫ్ఐయన్") అధీకృత అధికారి అయిన దిగువసంతకందారుడు., సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను పిలుస్తు నోటీసులో పేర్కొన్న మొత్తం సదరు నోటీసు తేదీ నుండి 60రోజుల్లోగా మొత్తాన్ని చెల్లించవలసిందిగా డిమాండ్ నోటీసు జారీచేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని చెల్లంచుటలో విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 9తో చదవబడే సదరు చట్టం లోని సెక్షన్ 13 (4) క్రింద అతను/ఆమెకి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారుడు ఇందులో దిగువ వివరించిన ఆస్తిని లాంచనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని జరిపే ఏవేని లావాదేవీలు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు లోబడి ఉంటాయని తెలియపరుచుచున్నాము.

క్ర. సం	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు మరియు లోను ఖాతా నంబర్/శాఖ	సృష్టింబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	డిమాండ్ నోటీసు పంపిన తేది & మొత్తం బకాయిలు	స్వాధీనతా తేది
1	తిరివీది రవి, తిరివీది ఝాన్సీరాణి, తిరివీది సల్మోన్‌రాజు/ MO90LALONS000005010702/ విజయవాడ.	డోర్ నెం. 15-52/1, ఆర్.ఎస్.నం.4814/1బి, మూల్యాంకనం నం.4029, అంబేద్కర్ పార్క్ వద్ద, గన్నవరం గ్రామ పంచాయతీ, గన్నవరం మండలం, విజయవాడ, పి.ఓ.జి వరం సెంటర్, కృష్ణ, ఆంధ్రప్రదేశ్, పిన్-521101	22-02-2023 & Rs.934615/-	13-05-2023

తేది: 18.05.2023
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/- ఆధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
Chola Enter a better life
కార్పొరేట్ ఆఫీసు: 1వ అంతస్తు, 'దేర్ హౌస్', నెం.2, ఎన్.ఎస్.సి.బోస్ రోడ్, చెన్నై-600001
బ్రాంచ్ ఆఫీసు: ఇంటి నెం.6-9-23, వార్డు 3, 9వ లేన్, 2వ అంతస్తు, అరుండేల్, గుంటూరు-522002

స్వాధీనతా ప్రకటన రూల్ 8(1) క్రింద

ఏదైతే, క్రింది సంతకందారు మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) [illegible]

షెడ్యూల్డు వివరణ

[illegible] ఆస్తికి ఆనుకుని ఉన్న విషయం ఆస్తి స్వంత గోడ, దక్షిణం : దేవిశెట్టి హనుమంత రావు ఆస్తికి ఆనుకుని ఉన్న విషయం ఆస్తి స్వంత గోడ, &ఎఎంపి, అదర్స్ అండ్ పాత్ వే సైట్ 28.6అ.లు, ఎఎంపి& స్టెప్ 7.6 అడుగులు, అందుకు 36 అడుగులు, పశ్చిమం : బజార్, 8.10 అడుగులు, & ఎఎంపి, 1.6 అడుగులు ఆ విధంగా 10.2 అడుగులు, ఉత్తరం : కొత్తూరు లక్ష్మయ్య, & ఎఎంపి, సబ్జెక్ట్ ఆస్తి మరియు ఆస్తి మధ్య ఉమ్మడి గోడ, ఇతరులు 36 అ.లు.

తేది: 18-05-2023
ప్రదేశం: గుంటూరు
సం/- అధీకృత అధికారి,
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ kotak
రిజిస్టర్డు ఆఫీసు: 27 బికెసి, సి-27, జి-బ్లాక్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051
బ్రాంచి ఆఫీసు: 29-4-19, రహమాన్ పార్క్ వాటర్ ట్యాంకు ఎదురుగా, కోదండరామి రెడ్డి వీధి, గోవర్నర్ పేట్, విజయవాడ-520002.
డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద చట్టబద్ధమైన నోటీసు.

క్రింది సంతకందారు **కొటక్ మహీంద్ర లిమిటెడ్,** బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949లోని బ్యాంకింగ్ కంపెనీ, దీని **రిజిస్టర్డు ఆఫీసు: 27 బికెసి, సి-27, జి-బ్లాక్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051** మరియు దీని బ్రాంచి ఆఫీసు అలాగే **రీజినల్ ఆఫీసు: 29-4-19, కోదండరామి రెడ్డి వీధి, రహమాన్ పార్క్ వాటర్ ట్యాంకు ఎదురుగా, గోవర్నర్ పేట్, విజయవాడ-520002** (ఇకమీదట "ది బ్యాంకు/కెఎంబిఎల్"గా పేర్కొనబడను) యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నియమించబడిన వారు దిగువ నోటీసును జారీచేస్తున్నారు. ఈ నోటీసు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద నియమాలను అనుసరించి జారీచేయబడినది.

క్ర. సం.	కస్టమర్ రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు మరియు హామీదారు(ల) పేరు రుణ ఖాతా నెం.లతో	ఎన్‌పిఏ తేది, డిమాండ్ నోటీసు తేది & మొత్తాలు	తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ
1	రుణ ఖాతా నెం. HF37600406 & HF37600450 CRN No. 243411416 1. **శ్రీ. భానుప్రసాద్ అత్తోట, తండ్రి శ్రీ వెంకటేశ్వర్లు అత్తోట,** శ్రీ మహీంద్రా ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నం.305, 3వ అంతస్తు, ఎదురుగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడేపల్లి, విజయవాడ-522051. **ఇంకా ఇక్కడ: శ్రీ. భానుప్రసాద్ అత్తోట, తండ్రి శ్రీ వెంకటేశ్వర్లు అత్తోట,** రాయల్ హెూమ్స్, ఫ్లాట్ నెం.402, 3వ అంతస్తు, ఆశారామం రోడ్, సిఎస్ఆర్ దగ్గర, తాడేపల్లి, విజయవాడ-522051. **1. శ్రీ. భానుప్రసాద్ అత్తోట, తండ్రి శ్రీ వెంకటేశ్వర్లు అత్తోట,** డోర్ నెం.3-21, తోట్ల పాలెం, గుంటూరు-522212 **(రుణగ్రహీత). 2. శ్రీమతి శిరీషా సింగమనేని, భర్త భానుప్రసాద్ అత్తోట,** శ్రీ మహీంద్రా ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నెం.305, 3వ అంతస్తు, ఎదురుగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడేపల్లి, విజయవాడ-522051. ఇంకా ఇక్కడ: **2.శ్రీమతి శిరీషా సింగమనేని, భర్త భానుప్రసాద్ అత్తోట,** రాయల్ హెూమ్స్, ఫ్లాట్ నెం.402, 3వ అంతస్తు, ఆశారామం రోడ్, సిఎస్ఆర్ దగ్గర, తాడేపల్లి, విజయవాడ-522051. **2. శ్రీమతి శిరీషా సింగమనేని, భర్త భానుప్రసాద్ అత్తోట,** డోర్ నెం.3-21, తోట్ల పాలెం, గుంటూరు-522212 **(సహ-రుణగ్రహీత)**	డిమాండ్ నోటీసు తేది: 10.05.2023 ఎన్‌పిఎ తేది: 02.05.2023 పూర్తి బకాయి మొత్తాలు: లోన్ అగ్రిమెంట్ నెం. HF37600406 రుణం (1) కుగాను 10.05.2023 నాటికి రూ.22,23,404.68పై.(రూ. ఇరవైరెండు లక్షల ఇరవైమూడువేల నాలుగువందల నాలుగు & అరవై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు లోన్ అగ్రిమెంట్ నెం. HF37600450 రుణం (2)కుగాను 10.05.2023 నాటికి బకాయి సరాసరి రూ.37,60,957.17పై. (రూ.ముప్పైఏడులక్షల అరవైవేల తొమ్మిదివందల యాభైఏడు & పదిహేడు పైసలు మాత్రమే)	**దిగువ ఆస్తుల పై తాకట్టు:** గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్ ఆఫీసు, తాడేపల్లి గ్రామం & మండలం లోని డోర్ నెం.67/2చే కవరుచేసిన **"రాయల్ హోమ్స్ అపార్ట్‌మెంట్"**లోని 1700చ.అ.ల విస్తీర్ణపు ఉమ్మడి ఏరియాల, కార్ పార్కింగ్‌తోకలిపి మరియు 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.402, ట్రిపుల్ బెడ్‌రూమ్‌తోసహా 701.80చ.గ.లు లేదా 586.77చ.మీ.లకుగాను 70చ.గ.లు లేదా 58.53చ.మీ.ల విస్తీర్ణపు సైట్ మొత్తం మరియు సరిహద్దులు: **"రాయల్ హోమ్స్ అపార్ట్‌మెంట్"** లోని 3వ అంతస్తు, ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం.402 యొక్క సరిహద్దులు: **ఫ్లాట్ నెం.402 (తాకట్టుపెట్టిన ఆస్తి) సరిహద్దులు:** తూర్పు: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: మెట్లు, కారిడార్ & లిఫ్ట్, ఉత్తరం: ఒపెన్ టు స్కై. **స్థలానికి సరిహద్దులు:** తూర్పు: బొమ్ము పిచ్చిరెడ్డి స్థలం-50.5", దక్షిణం:బొమ్ము పిచ్చిరెడ్డి స్థలం-116.9", పడమర: చంగంటి సాంబిరెడ్డి స్థలం-54.8", ఉత్తరం: షేక్ ఖాసీమ్ స్థలం-115.0".

తేది: 18-05-2023, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

బాలికపై అత్యాచారం

- పోక్సో కేసు నమోదు.. నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి-వరదయ్యపాలెం (తిరుపతి)

కామంతో కళ్లు మూసుకుపోయి చెల్లెలపైనే నాలుగు నెలలుగా అత్యాచారం చేసిన వరుసకు అన్నపై ఫోక్సో కేసు నమోదు చేసిన సంఘటన వరదయ్యపాలెం మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాలు ఇలా.. సంతవేలూరు గ్రామానికి చెందిన బాలిక తండ్రి ఆటో నడుపుతుండగా.. తల్లి ఓ కంపెనీలో పని చేస్తోంది. ఇటీవలే పదో తరగతి పరీక్షలు రాసి ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికపై తన పెద్దనాన్న కుమారుడు, వరుసకు సొంత అన్న విక్రమ్ రాజా బాలికను బెదిరించి నాలుగు నెలలుగా అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించాడు. ఇదిలా ఉండగా బాలికకు గత కొన్ని రోజులుగా కడుపులో నొప్పి రావడంతో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు బాలికను ప్రశ్నించగా నాలుగు నెలలుగా అత్యాచారం చేసిన విషయం చెప్పడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Daba Gardens, Visakhapatnam -530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC/1118/2019 11-04-2023

Union Bank of India, Ayodhya Nagar Branch, Vijayawada, Krishna Dist.
Versus
Sri Puli Srinivasa Rao

To
(CD 1) **Sri Puli Srinivasa Rao,** S/o. Kotayya, D.No. 41-12-1, Gundu Kotaiah Street, Opp. Fire Station, Krishna Lanka, Vijayawada, Krishna Dist. AP

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/157/2018** an amount of **Rs. 30,74,596.29p/- (Rupees Thirty Lakhs Seventy Four Thousand Five Hundred Ninety Six and Paise Twenty Nine only)** along with pendentellite and future **interest @ 9.60% p.a. with monthly rests w.e.f. 17/01/2018** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/ Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned **on 16/05/2023 at 10.30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to pay :

a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date : 11-04-2023

(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Daba Gardens, Visakhapatnam -530020

FORM - 17

(See Rule 53 of the Second Schedule to the Income - tax Act, 1961)

NOTICE FOR SETTLING A SALE PROCLAMATION

R.P. No. 1160 of 2019 in OA No. 166 of 2018

Union Bank of India, Ayodhyanagar Branch, Vijayawada
Versus
M/s. Sai Jyothi Publishers & Others

To
(CD 1) **M/s. Sai Jyothi Publishers,** Rep. by its Prop. Smt. P. Naga Kumari, D.No. 24-11-3/4/A, 5th Line, Bavajipet, Vijayawada
(CD 2) **Smt. P. Naga Kumari,** W/o. P. Srinivasa Rao, D.No. 24-11-3/4/A, 5th Line, Bavajipet, Vijayawada
(CD 3) **Sri Parchuri Srinivasa Rao,** S/o. P. Ramulu, D.No. 24-11-3/4/A, 5th Line, Bavajipet, Vijayawada

Whereas in execution of Recovery Certificate dated 25-08-2021 in **O.A. No. 166/2018 for Rs. 54,39,968.86 ps** with further interest @ 14.65% p.a. with monthly rests from **17-01-2018** till realization forwarded by the Hon'ble presiding officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

2) You, the Certificate Debtors / Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTY

Schedule A : All that part and parcel of the land measuring to an extent of 141.83 sq.yds., together with RCC Tile house on old D.No. 5-2-1, T.S.No. 655/1, Ward No. 11, Block No. 7, Pilli Yesudas Street, Padisonpeta, Ithanagar, Opposite Road of Tenali Municipality Vehicle Shed, Tenali Town & Municipal Area, Guntur District and boundaries mentioned herein : East : Municipal Road; South : House wall of Manduri Rajendra Prasad; West : House wall of Vangivarpu Babu Rao; North : 3 feet width nadava site of Vangivarpu Babu Rao;

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 25th April, 2023)

(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer - II
Debts Recovery Tribunal, Visakhapatnam

इंडियन बैंक ఇండియన్ బ్యాంక్
इलाहाबाद ALLAHABAD

ప్రకాశం రోడ్ బ్రాంచి : # 27-6-170, అన్నపూర్ణ థియేటర్ ప్రక్కన, ప్రకాశం రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002

APPENDIX –IV RULE 8(1)
SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీతలు / హామీదారులు : 1) మెస్సర్స్ లాకా షాపింగ్ మాల్ (ఋణగ్రహీత), # 43-147-1, సుందరరావు రోడ్డు, అజిత్‌సింగ్‌నగర్, విజయవాడ - 520015. 2) శ్రీమతి లాకా సత్యవతి, భర్త : వెంగలరావు యాదవ్ (ఋణగ్రహీత / తనఖాదారు), డి.నెం. 41-20/1-26, గుంటూరు వారి వీధి క్రాస్ రోడ్డు, శివ శంకరపురం, కృష్ణలంక, విజయవాడ - 520013. 3) శ్రీ లాకా వెంగలరావు యాదవ్, తండ్రి : చిన్న అంజయ్య (హామీదారు), డి.నెం. 41-20/1-26, గుంటూరు వారి వీది క్రాస్ రోడ్డు, శివ శంకరపురం, కృష్ణలంక, విజయవాడ - 520013. ఇండియన్ బ్యాంక్, ప్రకాశం రోడ్డు బ్రాంచి వారు సదరు సంతకందారుకి ది. 07-02-2023 న నోటీసు జారీచేశారు. బకాయి ది. 15-05-2023 నాటికి రూ. 1,40,63,495/- (అక్షరాల ఒక కోటి నలభై లక్షల అరవై మూడు వేల నాలుగు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) (OCC -50418311910 - Rs. 72,52,615/-; Term Loan - 50418027325 - Rs. 39,23,432/-; IND GECLS -50519832166 - Rs. 14,21,017/-; IND GECLS 1.0 Extn -7124404833 - Rs. 12,01,325/-; IND SDSM TL -58004773001 - Rs. 2,65,106/-) + 16-05-2023 నుండి తిరిగి చెల్లించే తేదీ వరకు మరియు వడ్డీతో పాటుగా తదుపరి వడ్డీని నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ది. 07-02-2023న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు బకాయిసొమ్ము చెల్లించడంలో విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని **ది. 16-05-2023న స్వాధీనత** తీసుకోవడమైనది ఋణగ్రహీతకు / చట్టపరమైన వారసులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ఇచ్చి తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలైనా బ్యాంక్ వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము రూ. 1,40,63,495/- మరియు ది. 16-05-2023 నుండి తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు ఇండియన్ బ్యాంక్, ప్రకాశం రోడ్డు బ్రాంచి వారి ఛార్జీలకు లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీత / హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

స్థిరాస్తుల వివరములు

భద్రతా ఆసక్తిని సృష్టించిన ఆస్తుల నిర్దిష్ట వివరాలు ఈ క్రింద వివరించబడ్డాయి : తనఖా ఆస్తులు : షెడ్యూలు -ఎ : విజయవాడ, పటమట ఎస్.ఆర్.ఓ, కృష్ణలంక, శివశంకరపురం, గుంటూరువారి వీధి క్రాస్ రోడ్డు, బ్లాక్ నెం. 10, వార్డు నెం. 23, పాత వార్డు నెం. 29/2, రెవిన్యూ వార్డు నెం. 10, పాత అసిస్‌మెంట్ నెం. 27067డి, కొత్త అసెస్‌మెంట్ నెం. 235094 కంప్రెస్డ్ ఇన్ ఎన్‌టిఎస్ నెం. 324, డి.నెం. 41-20/1-26 వద్ద 210.20 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస భూమి అందలి జి+3 ఆర్‌సిసి రూఫ్డ్ బిల్డింగ్. హద్దులు : తూర్పు : జొన్నవిత్తుల చిదానందశర్మ గారి ఆస్తి, దక్షిణం : మున్సిపల్ రోడ్డు, పడమర : జాయింట్ బజారు, ఉత్తరం : మల్లాది సీతారామయ్య గారి భూమి.

తనఖాపెట్టబడిన ఆస్తులు :

షెడ్యూలు -బి : తనఖా పెట్టబడిన రెడీమేడ్ గార్మెంట్స్, గోల్డ్ మరియు సిల్వర్ జ్యూవెలరీ స్టోర్ కి చెందిన 1) లాకా షాపింగ్ మాల్, # 17-237-డి, రెవిన్యూ వార్డు నెం. 17, ఆర్.టి.సి. రోడ్డు, నూజివీడు - 521201.

2) లాకా షాపింగ్ మాల్, # 20/13, 20/19, గ్రౌండ్ ఫ్లోర్ & ఎ.యం.పి, 20-162/2, 1వ అంతస్తు, షాపు నెంబర్లు : 101, 102, 103, ఇందుపల్లి ఎస్టేట్, చిన్నగాంధీ బొమ్మ సెంటర్, హనుమాన్‌జంక్షన్ రోడ్డు, నూజివీడు - 521201.

3) లాకా షాపింగ్ మాల్, # 43-114-8, పైపులరోడ్డు జంక్షన్, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ - 520015.

గమనిక : ది. 09-05-2023 నాటి మా మునుపటి స్వాధీనం నోటీసు ఉపసంహరించబడినది. మరియు దానిని రద్దు చేసినట్టు పరిగణించగలరు. అందుకే ఈ తాజా స్వాధీనత నోటీసు.

తేది : 16-05-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ ఇండియన్ బ్యాంక్

పట్టుకు ప్రోత్సాహం కరువు

- రెండేళ్లుగా రైతుల ఎదురుచూపు
- రీలర్లకు అదేపరిస్థితి
- బకాయిల చెల్లింపులో జాప్యం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా సత్యసాయి జిల్లాలో మల్బరీ సాగవుతోంది. పట్టు ఉత్పత్తి కూడా అధికమనే చెప్పాలి. అయితే ప్రభుత్వం పట్టు రైతులకు, పట్టు ద్వారా దారం తీసే రీలర్లకు అందివ్వాల్సిన ప్రోత్సాహకాల్లో తీరని జాప్యం జరుగుతోంది. సత్యసాయి జిల్లా పరిధిలో 50,016 ఎకరాల్లో మల్బరీ సాగవుతోంది. మార్కెటింగ్ సౌకర్యం కూడా ఈ జిల్లా పరిధిలోనే అధికంగా ఉంటుంది.

ఎస్‌డిఎస్ కోసం పట్టు రైతుల ఎదురుచూపు

పట్టుగూళ్లు ఉత్పత్తి చేసి విక్రయించే సమయంలో ధర తక్కువగా ఉంటే కిలోకు రూ.50 చొప్పున రైతులకు ప్రోత్సాహం కింద ప్రభుత్వం ఎస్‌డిఎస్ (రాష్ట్ర అభివృద్ధి నిధి) కింద అందజేయడం జరుగుతుంది. దీని కింద 2021-22 సంవత్సరంలో రూ.7.03 కోట్లు కావాల్సి ఉండగా ప్రభుత్వం రూ.1.77 కోట్లు మాత్రమే మంజూరు చేసింది. ఇందులోనూ రూ.77.50 లక్షలు బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. తక్కిన కోటి రూపాయలు బ్యాంకు ఖాతాల్లోకే జమవ్వలేదు. మంజూరవని మొత్తం పెండింగ్‌లోనే ఉండిపోయింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.1.70 కోట్లు కేటాయించింది. కాని నిధులు ఇప్పటికీ మంజూరు కాలేదు. రైతులు ఈ ప్రోత్సాహం కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు.

రీలర్లకూ పెండింగే...

పట్టు రీలర్ల పరిస్థితి ఇలానే ఉంది. పట్టు కొనుగోలు చేసిన రీలర్లకు ప్రోత్సాహం ఎస్‌డిఎస్ కింద మంజూరు చేస్తారు. కాని రెండేళ్లుగా వీరి పరిస్థితి అదే తీరున ఉంటోంది. 2021-22 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.1.65 కోట్లు ప్రోత్సాహం కింద మంజూరవ్వాల్సి ఉంది. ఇందులో రూ.1.54 కోట్లు మంజూరు చేసినప్పటికీ రీలర్ల ఖాతాలకు జమైంది మాత్రం రూ.36 లక్షలు మాత్రమే. ఇంకా రూ.1.18 కోట్లు జమవ్వాల్సి ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరం సంబంధించి రూ.1.85 కోట్లు మంజూరవ్వాల్సి ఉంది. కాని ఇప్పటి వరకు ఒక్క రూపాయి జమవలేదు. వీటి కోసం రీలర్లు ఎదురు చూస్తూనే ఉన్నారు.

నాలుగేళ్లుగా బకాయిలున్నాయి

రాష్ట్ర వ్యాప్తంగా నాలుగేళ్లుగా పట్టు రైతులు, రీలర్లకు అందాల్సిన ప్రోత్సాహకాలు అందలేదు. సుమారు రూ.50 కోట్ల వరకు బకాయిలున్నాయి. వీటిని చెల్లించాలని అనేక మార్లు ప్రభుత్వానికి విన్నవించాం. ఇటీవల ప్రభుత్వ సలహాదారు సజ్జలరామకృష్ణారెడ్డిని కూడా పట్టు రైతులు కలిసి సమస్యను విన్నవించారు. బకాయిలను చెల్లిస్తామని ఆయన హామీనిచ్చారు. ఇంకా మంజూరవ్వలేదు. ఇప్పటికైనా బకాయిలను విడుదల చేయాలి. అదే సమయంలో ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణ చేపడతామని చెబుతోంది. అందులో భాగంగా పట్టు పరిశ్రమ శాఖ కమిషనరేట్‌ను హిందూపురంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. మల్బరీసాగు సత్యసాయి, మదనపల్లి ప్రాంతాల్లోనే అధికంగా ఉంది. ఈ ప్రాంతానికి అనువుగా ఇక్కడ ఏర్పాటు చేస్తే పట్టు రైతులకు ఉపయోగంగా ఉంటుంది.

వెంకటరామిరెడ్డి,
ఎపి పట్టు రైతు సంఘం రాష్ట్ర నాయకులు.

చదువు రాదని మోసం చేశారు

- అప్పు కట్టినా నగదు జప్తు
- కెనరా బ్యాంకు నిర్వాకంపై మహిళ ఆవేదన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: బ్యాంకింగ్ రంగ సంస్థలు ఎంతో పారదర్శకంగా ఉంటాయన్నది ప్రజల నమ్మకం..అక్కడ మోసాలు జరగవని, మనం దాచుకునే డబ్బుకు, తీసుకునే రుణాలకు భద్రత ఉంటుందనే ప్రగాఢ విశ్వాసం..అందుకే ప్రజలు చెమటోడ్చి తమ సొమ్మును అక్కడ దాచుకుంటారు..తీసుకున్న రుణాలను సకాలంలో తీర్చేస్తుంటారు. అయితే చేతివాటం ప్రదర్శించే కొందరు సిబ్బంది వల్ల బ్యాంకుల ప్రతిష్ట దెబ్బతింటోంది. చదువురాని వారిని లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి సంఘటనే శ్రీకాళహస్తి కెనరా బ్యాంకులో చోటు చేసుకుంది. వివరాల్లోకి పోతే.. తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం చిట్టత్తూరు గ్రామానికి చెందిన దాసరి మునెమ్మ ఖాతానంబర్-5061101001685 తో కెనరా బ్యాంకులో ఆర్థిక లావాదేవీలు నడుపుతున్నారు. వ్యవసాయ అవసరాల నిమిత్తం బంగారుపై రుణం తీసుకుని తీర్చేస్తూ వస్తున్నారు. అలా 2020 నవంబరు 8న రూ.30 వేలు, 2021 నవంబరు 15న రూ.45 వేలు రుణం తీసుకుని తీర్చేశారు. చివరగా తీసుకున్న రుణాన్ని నిర్ణీత గడువు 2022 నవంబర్ 14లోపే కట్టేయడంతో తిరిగి ఆమెకు అదే నెల 23వ తేదీ బ్యాంకు అధికారులు కొత్త రుణాన్ని మంజూరు చేస్తూ రూ.49 వేలు ఆమె ఖాతాలో జమ చేశారు. అయితే అప్పటికే ఆమె ఖాతాలో కుమార్తె పెళ్లికోసం దాచుకున్న రూ.50 వేలతో కలిపి మొత్తం లక్ష వరకు నగదు నిల్వ ఉంది. అందులోంచి 2023 ఫిబ్రవరి 8న ఆమె రూ.48 వేలు డ్రా చేశారు. 2023 ఏప్రిల్ 10న కుమార్తె పెళ్లి కోసం మరో రూ.1.60 లక్షలు తన ఖాతాలో జమ చేశారు. ఈ క్రమంలో ఆమె ఖాతాలో మొత్తం రూ.2.20 లక్షల నగదు ఉండగా, బ్యాంకు అధికారులు అదేరోజు రూ.51,489 కట్ చేశారు. ఆ తర్వాత ఆమె అదే నెల 17న తన నగదును తనిఖీ చేయగా ఖాతాలో రూ.1.71 వేలు మాత్రమే ఉండటంతో కంగుతున్నారు.

ఇదేంటని బ్యాంకు అధికారులను ప్రశ్నించగా ముందు తీసుకున్న గోల్డ్ లోను తీర్చలేదని, అందుకే ఫీల్డ్ ఆఫీసర్ ఖాతా నుంచి రుణ మొత్తాన్ని పట్టుకున్నట్లు వివరించారు. తాను నిర్ణీత గడువుకు ముందే పాత రుణాన్ని తీర్చేశానని, తర్వాతే నాకు కొత్త రుణం ఇచ్చారని మునెమ్మ ఎంత మొత్తుకున్నా బ్యాంకు అధికారులకు పట్టకపోవడం గమనార్హం. ఇదిలా ఉంటే పాత రుణం తీరకుండా కొత్త రుణం ఎలా ఇస్తారనేది ఇక్కడ ప్రశ్నార్థకంగా మారింది. తాను చదువుకోలేదని బ్యాంకు అధికారులు అప్పు కట్టేసినా తన ఖాతా నుంచి తనకు తెలియకుండా నగదు కట్ చేశారంటూ మునెమ్మ బ్యాంకు ఎదుట వాపోయింది. సంబంధిత బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలంటూ ప్రాధేయపడుతోంది.

రుణం కట్టినట్టు ఆధారాలు ఏమీ లేవు

మునెమ్మ తమ బ్యాంకులో తీసుకున్న రెండో కంతు రుణం తీర్చినట్లుగా ఆధారాలు ఏమీ లేవు. రుణం తీరకుండా కొత్త రుణం ఇవ్వడంపై విచారణ జరుపుతున్నాం. మునెమ్మ రుణం తీర్చినట్లుగా ఏదైనా ఆధారాలు తీసుకొస్తే న్యాయం జరిగే అవకాశం ఉంటుంది.

- విజయ్, కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్

ఎంఎఫ్‌యు పరీక్షా ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-కడప అర్బన్

డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్, కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, అర్బన్ రీజనల్ ప్లానింగ్ విభాగాలకు సంబంధించిన మొదటి సెమిస్టర్, మూడవ సెమిస్టర్, ఐదవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విశ్వవిద్యాలయ విసి ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి.సురేంద్రనాథ్‌రెడ్డి విడుదల చేశారు. బుధవారం విశ్వవిద్యాలయంలో పరీక్ష విభాగంతో కలిసి ఫలితాలను స్క్రీన్‌పై విడుదల చేశారు. ఈ సందర్భంగా విసి ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ మొదటి సెమిస్టర్ కాలేజ్ అఫ్ ఫైన్ ఆర్ట్స్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్‌లో 96 శాతం, ముడవ సెమిస్టర్ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ 76 శాతం, మూడవ సెమిస్టర్ అర్బన్ రీజనల్ ప్లానింగ్ 80 శాతం, ఐదవ సెమిస్టర్ కాలేజ్ అఫ్ ఫైన్ ఆర్ట్స్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ 80 శాతం మంది ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్‌సైట్‌లో పొందుపరిచామ న్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్టర్ రాజేష్ కుమార్‌రెడ్డి, సూపరింటెండెంట్ వై.పవన్ కుమార్‌రెడ్డి, అదనపు పరీక్షా నియంత్రణ అధికారి డాక్టర్ ఇసి.సుప్రియ, పరీక్షల నియంత్రణ సహాయ అధికారి ఉదయ ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

Dr. YSR Architecture And Fine Arts University

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Daba Gardens, Visakhapatnam -530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC/340/2020 11-04-2023

Union Bank of India, (e-Andhra Bank), Main Branch, Kothapeta, Guntur
Versus
M/s. Jaya Lakshmi Cotton Traders & Others

To
(CD 1) **M/s. Jaya Lakhsmi Cotton Traders,** Rep. by its Prop. Mrs. Gummadi Dhana Lakhsmi, W/o. Sri Venkaiah Chowdary, D.No. 5/33, Chintapallypadu Village, Vatticherukuru Mandal, Guntur.
(CD 2) **Sri Gummadi Hemanth Kumar Chowdary,** S/o. Sri Gummadi Venkaiah Chowdary, Flat No. 201, Mehatas Plaza, Main Road, Beside Maruthi Nagar, Gujjanagulla, Guntur

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/155/2019** an amount of **Rs. 2,95,52,863.35p/- (Rupees Two Crore Ninety Five Lakhs Fifty Two Thousand Eight Hundred Sixty Three and Paise Thirty Five only)** along with pendentellite and future **interest @ 12.75% p.a. with monthly rests w.e.f. 02/02/2019** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/ Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned **on 16/05/2023 at 10.30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to pay :

a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date : 11-04-2023

(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Daba Gardens, Visakhapatnam -530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC/1100/2018 02-05-2023

Union Bank of India, Main Branch, Vijayawada
Versus
M/s. Sri Lakshmi Agencies & Others

To
(CD 1) **M/s. Sri Lakshmi Agencies, Rep by its Partners Sri Narasimha Rao & B Sudhakar,** Plot No. 78, Block No. 21, 4th Cross, 3rd Road, Auto Nagar, Vijayawada, Krishna District.
(CD 2) **Sri S Narasimha Rao,** Plot No. 78, Block No. 21, 4th Cross, 3rd Road, Auto Nagar, Vijayawada, Krishna District.
(CD 3) **Sri B Sudhakar,** Plot No. 78, Block No. 21, 4th Cross, 3rd Road, Auto Nagar, Vijayawada, Krishna District.
(CD 4) **Sri Kanuparthi Trinath Vijay Kumar,** S/o. Krishna Rao, D.No. 23-12-25A, Abburivari Street, Satyanarayanapuram, Vijayawada, Krishna District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/467/2013** an amount of **Rs. 73,09,320.00/- (Rupees Seventy Three Lakhs Nine Thousand Three Hundred Twenty only)** along with pendentellite and future **interest @ 18.00% p.a. with monthly rests from 01/11/2013** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/ Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned **on 06/06/2023 at 10.30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to pay :

a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date : 02-05-2023

(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer

శుద్ధ.. సుందర.. తిరుమల విజయవంతం

అధికారులు, ఉద్యోగులకు టిటిడి ఇఒ ధర్మారెడ్డి అభినందన



ప్రజాశక్తి- తిరుపతి సిటి

తిరుమలను ప్లాస్టిక్ రహిత ఆధ్యాత్మిక క్షేత్రంగా మార్చేందుకు నిర్వహించిన శుద్ధ తిరుమల.. సుందర తిరుమల కార్యక్రమాన్ని టీటీడీ అధికారులు, ఉద్యోగులు, ఇతర విభాగాల సిబ్బంది విజయవంతం చేశారని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి అభినందించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ విభాగాల్లో పనిచేసేవారు, ఇతరులు స్వచ్ఛందంగా ఈకార్యక్రమంలో భాగస్వాములు కావడానికి ముందుకు వస్తే వారి సేవలు వినియోగించుకోవాలని ఆరోగ్యాధికారికి సూచించారు. తిరుపతి శ్రీపద్మావతి విశ్రాంతి గహంలో బుధవారం ఈవో సీనియర్ అధికారులతో సమీక్ష జరిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలతో పాటు నడకదారుల్లోని దుకాణదారులకు పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. టాక్సీ, ప్రైవేట్ వాహనాలు , ఆర్టీసీ బస్సుల ద్వారా తిరుమలకు వెళ్ళే భక్తులకు ప్లాస్టిక్ ఉత్పత్తుల నిషేధంపై అవగాహన కల్పించడానికి పోలీస్, ఆర్టీసీ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. తిరుమలతో పాటు ఘాట్ రోడ్లు, నడకదారుల్లో ప్లాస్టిక్ ఉత్పత్తులను వాడకుండా భక్తులకు అవగాహన కల్పించేలా దుకాణ దారులకు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. విరివిగా చెత్తబుట్టలు ఏర్పాటు చేసి వ్యర్థ పదార్థాలను అందులోనే వేసేలా అవగాహన కల్పించాలన్నారు. శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి భవనాల నిర్మాణం వేగం పెంచాలని ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమయ్యే యంత్ర పరికరాల సమీకరణకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. స్విమ్స్, బర్డ్, చిన్నపిల్లల గుండె చికిత్సల ఆసుపత్రిలో రోగులు, సిబ్బంది, డాక్టర్లకు సౌకర్యవంతంగా ఉండేలా కేఫ్టేరియా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వేద విశ్వవిద్యాలయంలో కొత్తగా ధ్యాన మందిరం నిర్మించి అక్కడ క్రియ యోగ శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. ఆధునిక జీవన విధానంపై వేదవిజ్ఞానం ప్రాముఖ్యతపై ఎస్వీ బీసీ కార్యక్రమాలు రూపొందించాలని ధర్మారెడ్డి చెప్పారు. తిరుమల అడవుల్లో అకేషియా చెట్ల తొలగింపు పై సమీక్షించారు. జేఈవో సదా భార్గవి, వీరబ్రహ్మం, ఎస్వీ బీసీ సీఈవో షణ్ముక్ కుమార్, లా ఆఫీసర్ వీర్రాజు, ఎఫ్ఏసిఎఓ బాలాజీ, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ శేష శైలేంద్ర, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆందోళన చేపడుతున్న మహిళలు

ఖాళీ బిందెలతో మహిళల ఆందోళన

ప్రజాశక్తి-డుంబ్రిగూడ
(అల్లూరి సీతారామరాజు జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలంలోని గుంటసీమ పంచాయతీ చర్యవలస గ్రామంలో మరమ్మతు గురైన సోలార్ తాగునీటి పథకాన్ని మరమ్మత్తు చేసి వెంటనే తాగునీటి సౌకర్యం పునరుద్ధరించాలని కోరుతూ ఆ గ్రామస్తులు, గిరిమహిళలు ఖాళీ బిందెలతో గ్రావిటీ పథకం వద్ద బుధవారం ఆందోళన చేపట్టారు. వెంటనే మరమ్మతులు చేసి తాగునీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి సూర్యనారాయణ మాట్లాడుతూ, ఆ గ్రామంలో తాగునీటి సౌకర్యం కోసం గత మూడు సంవత్సరాల క్రితం సోలార్ విద్యుత్ ద్వారా గ్రావిటీ పథకాన్ని రూ 15 లక్షలతో నిర్మించారన్నారు. ప్రస్తుతం మరమత్తు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడంతో ఆ గ్రామంలో తీవ్రమైన మంచినీటి ఎద్దడి ఏర్పడిందని చెప్పారు. సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. తప్పని పరిస్థితుల్లో ఆ గ్రామానికి సమీపంలోని పొలంలోని బురద నీటిని సేకరించి ఉపయోగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకుడు పి. తిలక్, కె.రామన్న నాయుడు, జి.డానియల్, పి.హరిశ్చంద్ర, కే.కర్రి బుడ్డి, పి.ప్రమీల, జి ముక్తా, కేలక్ష్మి, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఆర్మీ జవాన్ ఆత్మహత్య

ప్రజాశక్తి -పీలేరు(అన్నమయ్య జిల్లా)

ఆర్థిక ఇబ్బందులతో ఆర్మీ జవాన్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన పీలేరు మండలం, కావలిపల్లె పంచాయతీ, ములగూరవాండ్లపల్లెలో చోటు చేసుకుంది. వివరాలి లావున్నాయి. లక్కిరెడ్డిపల్లె మండలం మద్దిరాళ్ల గ్రామం సోమలోళ్లపల్లెకు చెందిన సోమల పెద్ద వెంకటరామయ్య కుమారుడు సోమల దేవంద్ర కుమార్(25) గత ఏడు సంవత్సరాలుగా శ్రీనగర్ లో ఆర్మీ జవాన్‌గా పని చేస్తున్నారు. మూడేళ్ల క్రితం మండలంలోని ముల్లగూరవాండ్లపల్లెకు చెందిన రామ నారాయణ కుమార్తె వాణితో వివాహం జరిగింది. ప్రస్తుతం వాణి ఎనిమిది నెలల గర్భవతి. దేవేంద్రకుమార్ కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. రెండు వారాల క్రితం సెలవుపై స్వగ్రామానికి వచ్చారు. అక్కడి నుంచి ములగూరవాండ్లపల్లెలోని అత్తవారింటికి వెళ్లారు. మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఇంటిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. సంఘటనపై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ నరసింహుడు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దక్షిణమధ్య రైల్వే

మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు. ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

నం.జిఎన్‌టి/సి 79 /కేటరింగ్/ ఇ-వేలం /4-5/2023 తేదీ:16-05-2023'ఇ' వేలం లీజింగ్ ద్వారా వాణిజ్య సంపాదన మరియు నాన్ ఫేర్ రెవెన్యూ కాంట్రాక్టుల కోసం గుంటూరు డివిజన్ యొక్క క్యాటరింగ్ యూనిట్ల జాబితా

PUB/0523

భారత రాష్ట్రపతి మరియు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు డివిజన్, గుంటూరు, తరపున ఐరెప్స్ వెబ్ పోర్టల్ యొక్క ఇ వేలం లీజింగ్ మాడ్యూల్ ద్వారా ఇ బిడ్‌లను ఆహ్వానిస్తారు. ప్రచురించబడిన క్యాటరింగ్ జాబితాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

డి,ఇ మరియు ఎఫ్ క్యాటగరీ స్టేషన్ వద్ద జనరల్ మైనర్ యూనిట్స్ (జిఎమ్‌యుఎస్)

క్ర. సం.	ఒప్పందం రకం	స్టేషన్/స్థానం	రిజర్వు కొరకు	ఒప్పంద పదవీకాలం	ఇఎమ్‌డి విలువ	వేలం ప్రారంభ తేది మరియు సమయం
1	టీ స్టాల్	నరసరావుపేట (ప్లాట్‌ఫారం నం.2 మరియు 3)	స్త్రీ-సాధారణ	5సంవత్సరాలు	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 06-06-2023
2	టీ స్టాల్	దొనకొండ (ప్లాట్‌ఫారం నం.1)	సాధారణ-FF/WW/RW	5సంవత్సరాలు	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 06-06-2023
3	టీ స్టాల్	మార్కాపురం రోడ్డు (ప్లాట్‌ఫారం నం.2 మరియు 3)	FF/WW/RW సాధారణ-	5సంవత్సరాలు	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 06-06-2023
4	జ్యూస్ బార్	సత్తెనపల్లి (ప్లాట్‌ఫారం నం.1)	స్త్రీ-సాధారణ	5సంవత్సరాలు	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 06-06-2023
5	టీ స్టాల్	మాచర్ల (ప్లాట్‌ఫారం నం.1)	సాధారణ	5సంవత్సరాలు	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 06-06-2023
6	టీ స్టాల్	రేపల్లె (ప్లాట్‌ఫారం నం.1)	సాధారణ	5సంవత్సరాలు	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 06-06-2023
7	టీ స్టాల్	శావల్యాపురం (ప్లాట్‌ఫారం నం.1)	స్త్రీ-సాధారణ	5సంవత్సరాలు	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 06-06-2023
8	టీ స్టాల్	కురిచేడు (ప్లాట్‌ఫారం నం.1)	శారీరకంగా మరియు మానసికంగా సవాలు చేయబడ్డ వ్యక్తులు	5సంవత్సరాలు	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 06-06-2023
9	టీ స్టాల్	గజ్జెలకొండ (ప్లాట్‌ఫారం నం.1)	సాధారణ FF/WW/RW	5సంవత్సరాలు	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 06-06-2023
10	టీ స్టాల్	చిట్యాల (ప్లాట్‌ఫారం నం.1)	స్త్రీ-సాధారణ	5సంవత్సరాలు	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 06-06-2023
11	టీ స్టాల్	రామన్నపేట (ప్లాట్‌పారం నం.1)	సాధారణ	5సంవత్సరాలు	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 06-06-2023

ఎ మరియు డి క్యాటగరి స్టేషన్ వద్ద జిఎమ్‌యుఎస్/ఎస్ఎమ్‌యుఎస్

క్ర. సం.	ఒప్పందం రకం	స్టేషన్/స్థానం	రిజర్వు కొరకు	ఒప్పంద పదవీకాలం	ఇఎమ్‌డి విలువ	వేలం ప్రారంభ తేది మరియు సమయం
1	జ్యూస్ బార్	గుంటూరు (ప్లాట్‌ఫారం నం.1)	మైనారిటీ-సాధారణ	5సంవత్సరాలు	5శాతం బిడ్ విలువ	10:00 hrs of 07-06-2023
2	టీ స్టాల్	వినుకొండ (ప్లాట్‌ఫారం నం.1)	సాధారణ	5సంవత్సరాలు	5శాతం బిడ్ విలువ	10:00 hrs of 07-06-2023
3	టీ స్టాల్	నడికుడి (ప్లాట్‌ఫారం నం.1)	ఎస్‌టి-సాధారణ	5సంవత్సరాలు	5శాతం బిడ్ విలువ	10:00 hrs of 07-06-2023
4	టీ స్టాల్	నల్లపాడు (ప్లాట్‌ఫారం నం.2 మరియు 3)	ఓబిసి-సాధారణ	5సంవత్సరాలు	5శాతం బిడ్ విలువ	10:00 hrs of 07-06-2023
5	టీ స్టాల్	వేమూరు (ప్లాట్‌ఫారం నం.1)	ఎస్‌టి-సాధారణ	5సంవత్సరాలు	5శాతం బిడ్ విలువ	10:00 hrs of 07-06-2023

ఇ-టెండర్‌లో పాల్గొనేందుకు డిజిటల్ సంతకం సర్టిఫికేట్ పొందడం మరియు ఐరెప్స్ 'ఇ' వేలం లీజింగ్‌లో తమను తాము నమోదు చేసుకోవడం టెండరర్ యొక్క బాధ్యత. ఐరెప్స్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ మరియు 'ఇ'వేలం లీజింగ్‌లో పాల్గొనడానికి ముందస్తు అవసరాలు www.ireps.gov.in పోర్టల్ యొక్క మాన్యువల్ మరియు మార్గదర్శకాల క్రింద అందుబాటులో ఉన్నాయి. టెండరర్లు అవసరమైన పత్రాలను పిలిచినప్పుడు సంతకం చేసిన కార్యాలయంలో సమర్పించాలి. టెండర్‌కు సంబంధించి అవసరమైన పత్రాల చెల్లింపు లేదా అప్‌లోడ్ సమయంలో ఐరెప్స్ పోర్టల్‌లో ఏర్పడే ఏదైనా అడ్డంకికి రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. టెండర్ ఫారంలో నిర్దేశించిన అన్నీ షరతులను నెరవేర్చకుండా స్వీకరించిన టెండర్లు తిరస్కరించబడతాయి. పై టెండర్ యొక్క పూర్తి వివరాలు www.ireps.gov.in పోర్టల్ యొక్క ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్‌లో అందుబాటులో ఉన్నాయి.

ఎస్ఆర్. డివిజినల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు

A0738

వచ్చే ఐదేళ్ళూ మండే కాలమే..

ఐక్యరాజ్య సమితి హెచ్చరిక

జెనీవా : 2023 నుండి ఐదేళ్ళ పాటు అంటే 2027 వరకు అత్యంత వేడిగా వుండే కాలంగా నమోదు కానుందని ఐక్యరాజ్య సమితి బుధవారం హెచ్చరించింది. కాలుష్య కారక వాయువులు, ఎల్‌నినో ప్రభావం ఈ రెండూ కలిసి ఉష్ణోగ్రతలను విపరీతంగా పెంచేస్తున్నాయని పేర్కొంది. పారిస్ వాతావరణ ఒప్పందాల్లో నిర్దేశించిన మరింత బృహత్తరమైన లక్ష్యాన్ని అంతర్జాతీయంగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు త్వరలోనే అధిగమించనున్నాయి. రాబోయే ఐదు సంవత్సరాల్లో ఒక సంవత్సరం కచ్చితంగా అలా వుంటుందనడానికి మూడింట రెండు వంతుల అవకాశాలు వున్నాయని ఐక్యరాజ్య సమితి వాతావరణ సంస్థ తెలిపింది. ఇప్పటివరకు నమోదైన 8 అత్యంత వేడిమి సంవత్సరాలు 2015-2022 మధ్యలోనే వున్నాయి. అయితే, వాతావరణ మార్పులు పెరుగుతుండడం వల్ల ఉష్ణోగ్రతలు కూడా విపరీతంగా పెరుగుతాయని అంచనా వేశారు.

కార్మికులపై అత్యంత దారుణమైన దాడి

- సిడబ్ల్యుయు నేత డేవ్ వార్డ్

లండన్ : మెరుగైన వేతనాలు, పని పరిస్థితుల కోసం నెలల తరబడి రాయల్ మెయిల్ కార్మికులు పోరాడుతున్నారు. రాయల్ మెయిల్ కార్మికుల కొరకు కుదిరిన కొత్త ఒప్పందం వివరాలను తెలియచేసేందుకు కమ్యూనికేషన్స్ వర్కర్స్ యూనియన్ (సిడబ్ల్యుయు) ప్రధాన కార్యదర్శి డేవ్ వార్డ్ దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. అందులో భాగంగా ఆయన మంగళవారం గ్లాస్గోలో బుధవారం బెల్‌ఫాస్ట్‌లో పర్యటించారు. ఈ పర్యటనలు ఆశించిన ఫలితాన్ని ఇస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆయన రాయల్ మెయిల్ భవితవ్యం, కార్మికుల కొత్త ఒప్పందం, లేబర్ పార్టీతో యూనియన్ సంబంధాలు తదితర అంశాలపై మాట్లాడుతున్నారు. 'చీఫ్ ఎగ్జిక్యూటివ్ సైమన్ థాంప్సన్ వెళ్ళిపోయారని, ఇంకా కొంతమంది వైదొలగాల్సిన అవసరం వుందని వార్డ్ అన్నారు. మార్పు రావాల్సిన ఆవశ్యకత వుందని స్పష్టం చేశారు. అయితే ఆ సంస్కృతిని విచ్ఛిన్నం చేయడం కష్టమే అయినా మార్పు తప్పదన్నారు. 1976లో తాను రాయల్ మెయిల్‌లో చేరానని, అప్పటి నుండి చూసినట్లైతే దశాబ్దాల కాలంలో కార్మికులపై ఇంత దారుణమై దాడి ఎన్నడూ జరగలేదని ఆయన వ్యాఖ్యానించారు. సమ్మె సమయంలో ప్రజలపై నిరంతరంగా దాడులు జరుగుతునే వున్నాయి. బెదిరింపులు, అడ్డగింపులు కొనసాగాయి. 300మందిని సస్పెండ్ చేయడమో లేదా తొలగించడమో జరిగిందని చెప్పారు. అభివృద్ధి కొరకు దార్శనికతను రాయల్ మెయిల్ పెంపొందించుకోవాల్సి వుందని వార్డ్ పేర్కొన్నారు.

25వ రోజుకు చేరిన రెజ్లర్ల ఆందోళన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బిజెపి ఎంపి, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలనే డిమాండ్‌తో రెజ్లర్లు చేస్తున్న ఆందోళన బుధవారం 25వ రోజు పూర్తి చేసుకుంది. బుధవారం రెజ్లర్లు హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా సహాయం అందించాలని రెజ్లర్లు కోరారు. అలాగే, రెజ్లర్ల ఆందోళనకు మద్దతుగా ప్రముఖ కేథర్నాథ్ ఆలయం వద్ద యువ రెజ్లర్లు బ్యానర్ ప్రదర్శించారు. కాగా, ఆందోళన ప్రాంగణం జంతర్ మంతర్ సమీపంలోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించడంతో తమ ఆందోళనను కొనసాగించారు. బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్న రెజ్లర్లు, బంగ్లా సాహిబ్ గురుద్వారాను కూడా సందర్శించారు. ఒలింపిక్ పతక విజేతలు సాక్షి మాలిక్, బజరంగ్ పునియా, ఆసియా ఛాంపియన్ వినేష్ ఫోగట్, సంగీతా ఫోగట్, ఇతర ప్రముఖ రెజ్లర్లు ఏప్రిల్ 23 నుండి దేశ రాజధానిలో బ్రిజ్ భూషణ్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్నారు. మల్లయోధుల ఆలయాన్ని సందర్శించిన అనంతరం బజరంగ్ మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, హెూంమంత్రి అమిత్ షా సహాయం కోసం కోరారు. "మా గొంతులు ప్రధాని మోడీకి చేరడం లేదని నేను భావిస్తున్నాను. మాకు న్యాయం జరిగేలా చూడాలని ఆయనను, హెూంమంత్రిని కోరుతున్నాం. 'బేటీ బచావో బేటీ పడావో' అంటూ నినాదాలు చేశారు. కాబట్టి ఈ కుమార్తెలకు న్యాయం చేయాలని కోరుతున్నాం. వారు కూడా దేశం కుమార్తెలు" అని పునియా అన్నారు. "దేశంలోని ఆడపిల్లలకు వీలైనంత త్వరగా న్యాయం జరిగేలా బజరంగ్ బలి ఆశీస్సులు పొందేందుకు మేము ఆలయానికి వచ్చాము" అన్నారు. బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలంటూ 25 రోజుల పాటు సాగుతున్న నిరసనలు దేశ దురదృష్టమని వినేష్ ఫోగట్ అన్నారు. "ఇది మన దేశ దురదృష్టం. దేశంలోని ప్రతి ఆడపిల్లకు న్యాయం జరగాలంటే ఆందోళన చేయాల్సిన అవసరం ఉందా? దోషులను శిక్షించలేమా? మన దేశం అంత బలహీనంగా ఉండకూడదు" అని అన్నారు. సాక్షి మాలిక్ మాట్లాడుతూ "న్యాయం కోసం మా పోరాటంలో మాకు మద్దతు ఇవ్వగల వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ వాలంటీర్లు మాకు అవసరం. మీరు మాకు మద్దతు ఇవ్వడానికి ఆసక్తి కలిగి ఉంటే దయచేసి సంప్రదించండి" అని అన్నారు.

ఆ మూడు ప్రాజెక్టులపై స్టే తొలగించలేం : సుప్రీం

- జరిమానా కింద మొదట రూ. 25 కోట్లు చెల్లించండి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆవులపల్లి, ముదివీడు, నేతిగుంటపల్లి ప్రాజెక్టుల నిర్మాణాలపై ఎన్‌జిటి విధించిన స్టేను ఎత్తివేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. చిత్తూరు జిల్లాలోని ఆవులపల్లి రిజర్వాయర్‌కు పర్యావరణ అనుమతిని ఎన్‌జిటి కొట్టి వేసింది. దీంతో ఎన్‌జిటి ఆదేశాలను సవాలు చేస్తూ సుప్రీంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిటిషన్ దాఖలు వేసింది. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం ఎన్‌జిటి విధించిన రూ.100 కోట్ల జరిమానాలో రూ.25 కోట్లు కృష్ణా బోర్డులో డిపాజిట్ చేయాలని కోర్టు ఆదేశించింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సుందరేశ్?లతో కూడిన ధర్మాసనం రూ.100 కోట్ల జరిమానా విధించవచ్చా? అన్న అంశంపై మాత్రం పాక్షికంగా సుప్రీంకోర్టు ధర్మాసనం స్టే విధించింది. ఏపి ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఏపి ప్రభుత్వ పిటిషన్‌పై ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. దీంతో తదుపరి విచారణ న్యాయస్థానం అక్టోబర్‌కు వాయిదా వేసింది. ఎన్జీటి రూ.100 కోట్లు జరిమానా విధించడం చట్టబద్ధం కాదని ప్రభుత్వ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ప్రాజెక్టులను మీకు అనుకూలంగా విడగొట్టడం ఎలా చట్టబద్ధమని సుప్రీం ప్రశ్నించింది. ఏపి కొత్తగా ఏర్పడిన రాష్ట్రమని, రూ.100 కోట్ల జరిమానా భారం అవుతుందని రోహత్గీ వాదించారు. రూ.100 కోట్ల జరిమానా నిలుపుదల చేయాలని కోర్టును ముకుల్ రోహత్గీ కోరారు. దీంతో ప్రస్తుతానికి రూ.25 కోట్లు కృష్ణా బోర్డులో జమ చేయాల్సిందేనని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.

కుటుంబశ్రీ @ 25

మతాతీత ఐకమత్యంతోనే విజయవంతం : విజయన్

తిరువనంతపురం : కేరళ ప్రభుత్వ పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత కార్యక్రమం కుటుంబ శ్రీకు బుధవారంతో 25 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ పాల్గొని ప్రసంగించారు. కేరళలో మతాలకతీతంగా ఉన్న ఐకమత్యంతోనే కుటుంబశ్రీ విజయం సాధ్యమయిందని అన్నారు. మహిళలు వ్యాపారరంగంలోకి ప్రవేశించినప్పుడు అనేక మంది అనేక సందేహాలను వ్యక్తం చేశారని, అయితే కుటుంబ శ్రీ విజయవంతంతో మహిళలు దానికి సమాధానం చెప్పారని విజయన్ తెలిపారు. అలాగే 2025వ సంవత్సరం నాటికి అతిదారిద్ర్యం లేని రాష్ట్రంగా కేరళ మారుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ఘనత సాధించడంలో కుటుంబ శ్రీ పాత్ర చాలా కీలకమని తెలిపారు. 1998 మే 17న కుటుంబ శ్రీ కార్యక్రమం ప్రారంభమయింది. వంటగది నాలుగు గోడల మధ్య మగ్గుతున్న మహిళలకు ఉపాధి ఆదాయం, ఆర్థిక స్వావలంభన సాధించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రస్తుతం ఇందులో 45 లక్షలకు పైగా మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల సంయోజనంతో అనేక పథకాలు అమలు చేస్తున్నారు. ఇందులో అత్యంత ప్రముఖమయింది ప్రజాహోటల్. అలాగే న్యూట్రిమిక్స్, హరితకర్మసేన, మహిళా భవన నిర్మాణ యూనిట్లు, ఎయిర్ స్టార్క్ టాస్క్ టీములు వంటి కూడా విజయవంతమయ్యాయి. రాష్ట్రంలోని 24 రైల్వే స్టేషన్లలో కొచ్చి వాటర్ ప్లాంట్లు కూడా ఉన్నాయి. అలాగే వ్యవసాయ రంగంలో అమలు చేస్తున్న ఉపజీవన పథకంలో 73 వేలకు పైగా సంఘాల్లో 3 లక్షలకు పైగా మహిళా సభ్యులు ఉన్నారు.

హిందుజా గ్రూప్ ఛైర్మన్ మృతి



న్యూఢిల్లీ : హిందుజా గ్రూప్ ఛైర్మన్, హిందుజా సోదరుల్లో ఒకరైన శ్రీచంద్ పరమానంద్ హిందుజా (87) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన లండన్‌లో బుధవారం తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఎస్పీ హిందుజా మరణంపట్ల ఆయన సోదరులు గోపిచంద్, ప్రకాశ్, అశోక్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. హిందుజా అన్నదమ్ములు నలుగురిలో అందరి కంటే పెద్దవారైన ఎస్పీ హిందుజా 1935 నవంబర్ 28న బ్రిటిష్ ఇండియాలోని సింధ్ ప్రావిన్స్‌లోని కరాచీలో జన్మించారు. హిందుజాకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ ఏడాది జనవరిలో ఎస్పీ హిందుజా సతీమణి మధు కన్నుమూశారు.

భావ ప్రకటనా స్వేచ్ఛకు ముప్పు

లండన్ : వేదికపై ప్రసంగిస్తుండగా, కత్తిపోట్లకు గురై తీవ్రంగా గాయపడిన రచయిత సల్మాన్ రష్దీ 9మాసాల తర్వాత మళ్ళీ ప్రసంగం చేశారు. పశ్చిమ దేశాల్లో భావ ప్రకటనా స్వేచ్ఛ గతంలో ఎన్నడూ లేనంత తీవ్ర ముప్పును ఎదుర్కొంటోందని హెచ్చరించారు. బ్రిటిష్ బుక్ అవార్డ్స్ కార్యక్రమానికి రష్దీ వీడియో సందేశం పంపారు. సోమవారం సాయంత్రం ఈ కార్యక్రమంలో రష్దీకి అవార్డు ఇచ్చారు. "ఎన్ని ముప్పులు, బెదిరింపులు ఎదుర్కొంటున్నా రచయితలు, ప్రచురణకర్తలు, పుస్తక విక్రేతలు అందరూ కూడా కృత నిశ్చయంతో అసహనానికి వ్యతిరేకంగా వైఖరి తీసుకుంటున్నారని, దాన్ని గుర్తిస్తూనే ఈ గౌరవం" అని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు.

ఒకే గ్రూప్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు

శాఫ్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్

న్యూఢిల్లీ: బెంగళూరు వేదికగా జరగనున్న శాఫ్ ఛాంపియన్‌షిప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ షెడ్యూల్‌ను బుధవారం విడుదల చేశారు. గ్రూప్-ఏలో భారత్‌తో పాటు పాకిస్తాన్, నేపాల్, కువైట్ దేశాలున్నాయి. మరో గ్రూప్‌లో లెబనాన్, మాల్దీవ్స్, బూటాన్, బంగ్లాదేశ్ జట్లు ఉన్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్, ఆతిథ్య భారత్ 2021 ఫైనల్లో నేపాల్‌ను ఓడించి ఎనిమిదోసారి శాఫ్ ఫుట్‌బాల్ టైటిల్‌ను గెలుచుకుంది. కువైట్, లెబనాన్ జట్లు దక్షిణాసియాలో లేనప్పటికీ ఈ టోర్నమెంట్‌ను మరింత పోటీగా నిర్వహించడానికి ఆతిథ్య దేశాలుగా ఆహ్వానించడం జరిగింది. ఫిఫా శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్ జట్లను సస్పెండ్ చేసిన నేపథ్యంలో ఈ రెండు జట్లకు చోటు కల్పించడం జగిందని శాఫ్ సెంట్రల్ ఆసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఓ ప్రకటనలో వెల్లడించింది. 2021 నుంచి ఫిఫా పాకిస్తాన్‌పై సస్పెన్షన్‌ను ఎత్తివేయడంతో తిరిగి టోర్నమెంట్ బరిలోకి దిగుతోంది. 2018లో జరిగిన 12వ శాఫ్ టోర్నమెంట్ సెమీఫైనల్లో భారతజట్టు 3-1గోల్స్ తేడాతో పాకిస్తాన్‌ను ఓడించి ఫైనల్లో మాల్దీవుల చేతిలో 1-2గోల్స్‌తో ఓటమిపాలై రన్నరప్‌గా నిలిచింది. ఇక శాఫ్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ బెంగళూరులో జూన్ 21 నుంచి జులై 4వరకు జరగనుంది.

31వరకు ఇమ్రాన్‌ను అరెస్టు చేయొద్దు

గడువు పొడిగించిన ఇస్లామాబాద్ హైకోర్టు

ఇస్లామాబాద్ : మాజీ ప్రధాని ఇమ్రాన్‌పై ఈనెల 9 తర్వాత నమోదైన ఏ కేసులోనూ మే 31వరకు అరెస్టు చేయకుండా పాక్ సుప్రీం కోర్టు గడువును పొడిగించింది. ఇమ్రాన్‌పై దాఖలైన కేసులకు సంబంధించిన సమాచారం ఇవ్వడానికి మరికొంత సమయం కావాలని ప్రభుత్వం తరపు న్యాయవాది కోరడంతో ఇస్లామాబాద్ హైకోర్టు పై రూలింగ్ ఇచ్చింది. ఆ సమయంలో ఖాన్ కోర్టు గదిలో లేరు. మాజీ ప్రధానిపై వున్న కేసుల వివరాలు అందచేయాలని కోరుతూ పిటిఐ పెట్టిన పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. దేశవ్యాప్తంగా వందకు పైగా కేసులను ఇమ్రాన్‌పై నమోదు చేశారని పిటిఐ చెబుతోంది. ప్రభుత్వం చేసిన అభ్యర్థనను ఆమోదించిన కోర్టు మే 31నాటికి విచారణను వాయిదా వేసింది. మే 15వరకు అరెస్టు చేయకుండా తొలుత ఇచ్చిన ఆదేశాలను 31కి పొడిగిస్తూ రూలింగ్ ఇచ్చింది. అలాగే పిటిఐ నేతలు మలీక బుఖారి, అలీ మహ్మద్ ఖాన్‌ల అరెస్టు చట్టవిరుద్ధమని వ్యాఖ్యానిస్తూ వెంటనే వారిని విడుదల చేయాల్సిందిగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఖాన్ అరెస్టు నేపథ్యంలో దేశంలో చెలరేగిన హింసాత్మక నిరసనల సమయంలో శాంతి భద్రతల నిర్వహణ పేరుతో వీరిద్దరిని అరెస్టు చేశారు.

సుస్థిర రవాణా దినోత్సవంగా నవంబరు 26

- ప్రకటించిన యుఎన్ జనరల్ అసెంబ్లీ

న్యూయార్క్ : నవంబరు 26వ తేదిని ప్రపంచ సుస్థిర రవాణా దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. రవాణా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలకు, అనుబంధ సంస్థలకు, ప్రాంతీయ, అంతర్జాతీయ సంస్థలకు, సివిల్ సొసైటీకి అందరినీ ఆహ్వానించింది. సుస్థిరమైన, నిలకడగల రవాణాను ప్రజలు మరింతగా అర్థం చేసుకునే దిశగా చైతన్యపరిచే కార్యక్రమాలుతో వివిధ కార్యకలాపాలను ఏర్పాటు చేయనున్నారు. పర్యావరణ హితమైన రవాణా, సామాజికంగా అందరినీ కలుపుకుని పోయే రవాణా మౌలిక సదుపాయాలు, ఇంకాఇతర అంశాలు, కోణాల గురించి నొక్కి చెప్పేలా కార్యక్రమాలు నిర్వహించడం లక్ష్యంగా వుంది. సుస్థిరమైన, తక్కువ కాలుష్యం కలిగిన, ఇంధనాన్ని తక్కువగా, సమర్థవంతంగా ఉపయోగించగలిగే రవాణా మార్గాలను ఆ తీర్మానంలో ప్రముఖంగా పేర్కొన్నారు. ఈ రంగంలో సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో జనరల్ అసెంబ్లీ సమావేశాలకు కొనసాగింపుగా ఉన్నత స్థాయిలో సదస్సును నిర్వహించే యోచన చేయాల్సిందిగా జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడిని అసెంబ్లీ కోరింది.

సమ్మెకే బిబిసి జర్నలిస్టుల ఓటు

లండన్ : బిబిసి లోకల్ రేడియో చానల్‌కి నిర్వాహకులు చేయతలపెట్టిన మార్పులను వ్యతిరేకిస్తూ 48గంటల పాటు సమ్మె నిర్వహించేందుకు అనుకూలంగా ఇంగ్లండ్‌లోని బిబిసి జర్నలిస్టులు ఓటు వేశారని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్‌యుజె) తెలిపింది. జూన్ 7, 8తేదీల్లో ఈ సమ్మె జరగనుంది. "లోకల్ రేడియోని లోకల్‌గానే వుంచాలి" అన్న ప్రచారంలో భాగంగా బిబిసిలోని ఎన్‌యుజె సభ్యులు పార్లమెంట్ సభ్యులను కలిసి, బిబిసి జరపతలపెట్టిన మార్పులపై ఒత్తిడి తేవాల్సిందిగా కోరారు. స్థానిక సర్వీసులను ఆధునీకరించాలని బిబిసి యోచిస్తోందని ఎన్‌యుజె తెలిపింది. ఈ ప్రతిపాదనల వల్ల స్థానిక వార్తలు ప్రజలకు తెలియకుండా పోతాయని పేర్కొంది. ఇప్పటివరకు జరిగిన చర్చల్లో కొన్ని రాయితీలు ఇచ్చినా అవి ఏమాత్రమూ సరిపోవని యూనియన్ పేర్కొంది. నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ ఆర్గనైజర్ పాల్ సిగర్ట్ మాట్లాడుతూ, స్థానిక వార్తలు చాలా కీలకమని, స్థానికంగా జరిగే కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొనేందుకు వీలు కలుగుతుందని అన్నారు. కమ్యూనిటీలని ఒక్క తాటిపై కలిపి వుంచుతుందని అన్నారు.

కదం తొక్కిన టాపార్డర్

- పృథ్వీ షా, రోషా అర్ధసెంచరీలు
- లివింగ్‌స్టోన్ పోరాటం వృధా
- పంజాబ్‌పై 15పరుగుల తేడాతో ఢిల్లీ గెలుపు
- ప్లే-ఆఫ్ రేసునుంచి పంజాబ్ ఔట్..

ధర్మశాల: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) ప్లే-ఆఫ్‌కు చేరడంలో విఫలమైన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తొలిసారి జూలు విదిలించింది. ధర్మశాల వేదికగా బుధవారం జరిగిన పోటీలో ఢిల్లీ జట్టు 15పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 213పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. ఛేదనలో పంజాబ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యే సరికి 8 వికెట్లు కోల్పోయి 198పరుగులు చేయగల్గింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీకి ఓపెనర్లు వార్నర్-పృథ్వీ షా కలిసి 94పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత రిలీ రోషా 37 బంతుల్లో ఆరు సిక్స్‌లు, ఆరు ఫోర్లతో 82 పరుగులు, ఫిలిప్ సాల్ట్ 14 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 26 పరుగులు చేశారు. వార్నర్ అవుటయ్యాక క్రీజులోకి వచ్చిన రోసోవ్ వచ్చీ రావడంతోనే అదరగొట్టాడు. 25 బంతుల్లోనే అతను అర్ధ సెంచరీ సాధించాడు. పృథ్వీషా 38 బంతుల్లో 7 ఫోర్లు, సిక్సర్ సాయంతో 54 పరుగులు, డేవిడ్ వార్నర్ 31 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 46 పరుగులు చేసి రాణించారు. పంజాబ్ బౌలర్లలో సామ్ కరన్ ఒక్కడే రెండు వికెట్లు దక్కాయి. ఛేదనలో పంజాబ్‌కు శుభారంభం దక్కలేదు. కెప్టెన్ శిఖర్ ధావన్ గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఇషాంత్ వేసిన రెండో ఓవర్లో తొలి బంతికి స్లిప్‌లో అమన్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. పంజాబ్ ఖాతా తెరవకముందే ధావన్ వికెట్‌ను కోల్పోయింది. ఆ తర్వాత అథర్వ థాడే(55), లివింగ్‌స్టోన్(94; 48బంతుల్లో 5ఫోర్లు, 9సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడారు. వీరిద్దరు ఔటయ్యాక లోయర్ ఆర్డర్ బ్యాటర్ రాణించలేకపోయారు. జితేశ్ శర్మ(0), షారుక్ ఖాన్(6), సామ్ కర్రన్(11) నిరాశపరిచారు. ఢిల్లీ బౌలర్లు ఇషాంత్ శర్మ, నోర్జేకు రెండేసి, ఖలీల్ అహ్మద్, అక్షర్ పటేల్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రోషాకు లభించగా.. ఈ ఓటమితో పంజాబ్ జట్టు ప్లే-ఆఫ్ రేసునుంచి నిష్క్రమించింది.

ఐపిఎల్‌లో నేడు..
సన్‌రైజర్స్ × బెంగళూరు
(వేదిక: హైదరాబాద్; రా.7.30గం॥లకు)

వైద్యుల భద్రతకు కేరళ ప్రభుత్వం ఆర్డినెన్స్

తిరువనంతపురం : ఆస్పత్రుల్లో వైద్యుల భద్రతకు సంబంధించిన ఆర్డినెన్స్‌ను కేరళ ప్రభుత్వం బుధవారం ఆమోదించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో కేరళ హెల్త్ కేర్ సర్వీస్ వర్కర్స్ మరియు హెల్త్ కేర్ సర్వీస్ ఇన్‌స్టిట్యూషన్స్ (హింస నివారణ మరియు ఆస్తులకు నష్టం) ఆర్డినెన్స్ సవరణ, 2012ను ఆమోదించింది. ఈ ఆర్డినెన్స్ ప్రకారం... ఆస్పత్రులలో హింసాత్మక చర్యలకు పాల్పడినా, ప్రయత్నించినా, ప్రేరేపించినా .. ఆ వ్యక్తికి కనీసం ఆరునెలలు లేదా ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించవచ్చు. అలాగే రూ.50,000 నుండి రూ. 2 లక్షల వరకు జరిమానా విధించవచ్చని తెలిపింది. ఆరోగ్య కార్యకర్త లేదా వైద్యునిపై దాడికి పాల్పడితే కనీసం ఏడాది నుండి ఏడేళ్ల పాటు జైలు శిక్ష విధించవచ్చు మరియు లక్ష రూపాయల నుండి రూ. 5 లక్షల వరకు జరిమానా విధించవచ్చు. తాత్కాలికంగా నమోదైన వారితో పాటు మెడికల్ ప్రాక్టీషనర్లు, నర్సులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, పారామెడికల్ విద్యార్థులను కూడా ఈ సవరించిన ఆర్డినెన్స్‌లో చేర్చింది.

గతవారం కొట్టారకర తాలూకా ఆస్పత్రిలో వైద్యురాలు వందనాదాస్ (23)ను ఓ రోగి కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఉన్నతస్థాయి అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి చట్టాన్ని సవరించి ఆర్డినెన్స్ జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఆర్డినెన్స్ ముసాయిదాను రూపొందించే బాధ్యతను ఆరోగ్య, హోం, న్యాయ విభాగాలు, ఆరోగ్య, సైన్స్ యూనివర్సిటీల ప్రతినిధులతో కూడిన కమిటీకి అప్పగించింది.

తెలంగాణ వజ్రపు తునక... ఎపి పరిస్థితి ఏంటి..?

- బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ మోడల్ కావాలని చాలా రాష్ట్రాల నాయకులు, ప్రజలు ఆశిస్తున్నారని తెలంగాణ సిఎం, బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ అన్నారు. దశాబ్ద కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని చెప్పారు. కెసిఆర్ అధ్యక్షతన బుధవారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిఆర్ఎస్ ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని, మన కష్టాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపైనే ఉందన్నారు. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మన రాష్ట్రాన్ని బేరీజు వేసేకోవాలన్నారు. తెలంగాణ వజ్రపు తునక.. మరి ఇవాళ ఎపి పరిస్థితి ఏంటో చూస్తున్నాం.. అని కెసిఆర్ విశ్లేషించారు. రాష్ట్రాభివృద్ధి వేడుకలు ఘనంగా జరపాలని ఎమ్మెల్యేలు, ఎంపిలకు పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సర్వేలన్నీ సానుకూలంగా ఉన్నాయని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా 95 నుంచి 105 సీట్లు గెలుస్తామని కెసిఆర్ ధీమా వ్యక్తం చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకే మళ్లీ ఎక్కువ సీట్లు దక్కుతాయని, తాను చెప్పినట్టు చేస్తే 50 వేల ఓట్ల మెజార్టీ గ్యారెంటీ వస్తుందని అన్నారు.

తుది తీర్పుకు లోబడే పేదలకు ఇళ్ల స్థలాలు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. అవి అభివృద్ధి చెందితే ఎన్నో అవకాశాలు వస్తాయన్నారు. ఆర్థిక కార్యకలాపాలు పెరిగి రూపు రేఖలు మారతాయన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి 5 శాతం భూములు ఇవ్వాలని రైతుల తరపు న్యాయవాది అన్నారు. రెసిడెన్షియల్ జోన్ల నిబంధనల ప్రకారం కేటాయింపులు ఉండాలన్నారు. నవ నగరాల్లోని ప్రతి నగరంలో రెసిడెన్షియల్ జోన్ ఉందన్నారు. ప్రభుత్వాలు మారితే ఇచ్చిన హామీలు పక్కన పెట్టలేరన్నారు. కోర్టు తీర్పులకు విరుద్ధంగా ఏపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని గట్టిగా వాదించారు. జులైలో తుది విచారణ జరగాల్సి ఉందని రైతుల తరపు న్యాయవాది అన్నారు. అంతకు ముందే పట్టాలు ఇస్తే ఇక చేయడానికి ఏముంటుందని ప్రశ్నించారు. ఈ సమయంలో విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు వాదనలు తిరిగి ప్రారంభమయ్యాయి. ఏపి ప్రభుత్వం తరపున అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. 2023 మార్చి 21న ప్రభుత్వం ఈడబ్ల్యుఎస్ నోటిఫికేషన్ ఇచ్చిందని ఆయన కోర్టుకు తెలిపారు. 34వేల ఎకరాల్లో 900 ఎకరాలే అంటే 3.1 శాతమే ఈ డబ్ల్యుఎస్ కి ఇచ్చారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో ఆర్-5 జోన్ పై ఉన్న కేసులన్నీ వ్యక్తిగతంగా వేసినవేనని సింఘ్వీ అన్నారు. వీటిలో ఏవి ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు కావన్నారు. ఆర్-5 జోన్‌లో ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని, వారి తరపునే తాము వాదిస్తున్నామన్నారు. కావాలంటే ఎలక్ట్రిక్ సిటీకి మరో 900 ఎకరాలు కేటాయించుకోవచ్చని చెప్పారు. ఆర్-5 జోన్ లో మాత్రమే భూమి తీసుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఎలక్ట్రిక్ సిటీకి ఇచ్చిన 6,500 ఎకరాల్లో 900 ఎకరాలు తీసుకోవద్దంటే ఎలా? అని సింఘ్వీ ప్రశ్నించారు.

బెంగళూరులో సిద్ధరామయ్య ఇంటివద్ద సంబరాలు

సిద్ధరామయ్యే..కానీ!

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారని, ఇలాంటి వాటి పట్ల పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. పూర్తి ఏకాభిప్రాయంతోనే అధిష్టానం ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

సోదరుని నివాసంలో డికె శిబిరం

డికె శివకుమార్ సోదరుడు, బెంగళూరు రూరల్ ఎంపి డికె సురేష్ నివాసం ప్రస్తుతం డికె గ్రూపునకు తాత్కాలిక శిబిరంగా మారింది. సిద్ధరామయ్యకే అధిష్టానం మొగ్గుగా ఉన్నట్లు సంకేతాలు వెలువడటంతో సన్నిహిత ఎమ్మెల్యేలతో డికె శివకుమార్ ఢిల్లీలోని సోదరుడు సురేష్ నివాసంలో మంతనాలు జరిపారు. రాంనగర్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్, మాగడి ఎమ్మెల్యే హెచ్‌సి బాలకృష్ణ, చిత్రదుర్గ ఎమ్మెల్యే కెసి వీరేంద్ర సహా పలువురు ఎమ్మెల్యేలు ఈ భేటీలో పాల్గొన్నారు. శివకుమార్‌కు మద్దతుగా ఎమ్మెల్యేలను కూడదీసేందుకు సురేష్ తెరవెనుక వ్యూహాలు పన్నుతున్నట్లు సమాచారం.

కర్ణాటకలో బిజెపి ఘోర పరాజయంతో విజయభేరీ మోగించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎంపికపై మాత్రం ఫలితాలు వెలువడిన నాటి నుంచి మల్లగుల్లాలు పడుతున్న సంగతి తెలిసిందే. దాదాపు సమవుజ్జీలుగా ఎదిగిన నేతలిద్దరూ ముఖ్యమంత్రి పీఠం కోసం పట్టుపడుతుండటంతో రాజస్థాన్ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని అధిష్టానం ఎటూ తేల్చలేకపోతోంది. రాజస్థాన్‌లో సీనియర్ నేత అశోక్ గెహ్లాట్, యువనేత సచిన్ పైలెట్ మధ్య ముఖ్యమంత్రి పీఠం జరిగిన పోరులో గెహ్లాట్‌నే సిఎం కుర్చీపై అధిష్టానం కుర్చోబెట్టింది. కానీ సచిన్ పైలెట్ అసంతృప్తిని మాత్రం చల్చబర్చలేకపోయింది. రాజస్థాన్‌లో ఎదురైన అనుభవాన్ని కర్ణాటకలో పునరావృతం కాకుండా చూడాలనే కాంగ్రెస్ అధినాయకత్వం మల్లగుల్లాలు పడుతోంది.

న్యూఢిల్లీలో ఎంపి డికె సురేష్ నివాసంలో సన్నిహిత ఎమ్మెల్యేలతో సమావేశమైన డికె శివకుమార్



వేసవి విడిది

మొబైల్ ఫోన్ వద్దు



ఒక ఊరిలో ఇద్దరు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. అక్క లోక్షిత ఒకటవ తరగతి, చెల్లి డింపుల్ ఎల్‌కెజి చదువుతున్నారు. ఆ రోజు ఎనిమిదిన్నర అయినా ఇద్దరూ నిద్ర లేవలేదు. వాళ్ల అమ్మ 'పాపలూ.., త్వరగా లేవండి.. స్కూలుకు టైం అవుతోంది' అని లేపసాగింది. నిద్రతో కళ్లు నలుపుకుంటూ లోక్షిత లేచింది. బద్ధకంగా స్నానం చేసి ఇంట్లోకి వచ్చింది. డింపుల్ చిన్నది కావడంతో వాళ్ల అమ్మ స్నానం చేయించి డ్రస్ వేసింది. ఇద్దరికీ టిఫిన్ పెట్టింది. లోక్షిత వాళ్ల అమ్మని 'ఫోన్ చూస్తూ టిఫిన్ తింటా. ఫోన్ ఇవ్వ మమ్మీ' అంది. అప్పటికే టైం అయిందని కంగారు పడుతున్న వాళ్ల అమ్మ కోపంతో అరిచింది. దాంతో సైలెంట్‌గా ఇద్దరూ టిఫిన్ చేసి, బ్యాగు తగిలించుకుని స్కూలుకు వెళ్లారు.

క్లాస్ రూమ్‌కు వెళ్లిన లోక్షితను టీచర్ హోం వర్క్ బుక్ తీసుకుని రమ్మంది. వెంటనే లోక్షితకు గుర్తు వచ్చింది, తాను హోంవర్క్ చేయలేదని. భయంగా టీచర్ దగ్గరకు వెళ్లింది. బుక్ చూసి టీచర్‌కు కోపం వచ్చింది. ఎందుకు హోం వర్క్ చేయలేదో కారణం అడిగింది. ఇంటికి వెళ్లగానే బ్యాగు పక్కన బెట్టి, అమ్మ ఫోన్ తీసుకుని ఆడుకుంటూ ఉండిపోయింది. దాంతో హోం వర్క్ చేయలేదు. లోక్షిత కారణం చెప్పలేదు. టీచర్‌కు కోపం ఎక్కువై బెత్తంతో లోక్షిత చెయ్యిపై కొట్టింది. దాంతో తోటి పిల్లలు లోక్షితను చూసి నవ్వారు. పిల్లలు లోక్షిత చదువు రాని మొద్దు పిల్ల అంటూ హేళన చేయసాగారు. దీనంతటికి కారణం తాను 'ఫోన్ చూడటం వల్లే' అని గుర్తు తెచ్చుకుంది లోక్షిత. ఇక నుంచి ఫోన్ చూడకుండా హోంవర్క్ చేసుకోవాలని, అందరి కన్నా బాగా చదవాలని నిర్ణయించుకుంది.

- సనుమూరు లోక్షితా సుదీప్తి, ఎల్‌కెజి,
బాలాజీ విద్యా మందిర్ స్కూలు,
నరసాపురం గ్రామం, ఇందుకూరు పేట మండలం,
నెల్లూరు జిల్లా.

- ఇ. ఈశ్వర్ గౌడ్
8వ తరగతి,
ఎం.తిమ్మాపురం ఆదర్శ పాఠశాల,
మహానంది,
నంద్యాల జిల్లా.

ఫ్యాషన్

-పి. శరత్,
శ్రీశ్రీనివాస ఇంగ్లీషు మీడియం స్కూలు,
కోడుమూరు,
కర్నూలు జిల్లా.



బొమ్మరిల్లు

- పి. హర్షిణి,
8వ తరగతి,
రవీంద్రభారతి పాఠశాల,
టెక్కలి.

జోక్



రవి, రాజు ఎగ్జామ్స్ రాసి బయటకు వచ్చారు.
రవి : రాజూ, 'సెల్' అంటే ఏంటి? అన్న ప్రశ్నకు సమాధానం ఏమి రాశావు?
రాజు : దానికా! బయాలజీ సార్ చెప్పినట్లుగా సెల్ అంటే కణం అని, ఫిజిక్స్ సార్ చెప్పినట్లుగా సెల్ అంటే బ్యాటరీ అని, ఎకనామిక్స్, హిస్టరీలో ఉన్నట్లుగా అమ్మకం, జైలు గది అని రాశాను.
రవి : ఆ ..

- సిహెచ్. నేహా,
5వ తరగతి,
ప్రగతి బాల విద్యాలయం, తాడేపల్లి.
గుంటూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మీ కోసం

నాన్‌స్టిక్ గిన్నెలకు అంటుకున్న జిడ్డు పోవాలని గరిటెలతో అదే పనిగా రుద్దితే త్వరగా పాడైపోతాయి. కాసిన్ని నీళ్లు పోసి నానబెట్టి ఆ తరువాత శుభ్రం చేసుకోవాలి.

జీవన సౌరభం

ధైర్యంగా వేసే ప్రతి అడుగులోనూ భయపెట్టే విమర్శలే వస్తుంటాయి. వింటూ ఆగిపోవడమా, సరిదిద్దుకొని సాగిపోవడమా అనేది మీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

JEEVANA

జీవన the family

తలనొప్పి , వికారం లేకుండా

ఎండాకాలంలో వేడివల్ల చాలామందిలో మైకం,వాంతులు, వికారం వంటి లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఈ సమయంలో సూర్య కిరణాల వేడి ఎక్కువగా శరీరం, తలపై పడి తీవ్ర ప్రభావం చూపుతాయి. దాంతో నాడీ వ్యవస్థ నెమ్మది అవుతుంది. దాంతో అలసిపోయి కిందపడిపోవడం, మతిస్థిమితం కోల్పోవడం వంటి సమస్యలు ఉంటాయి. వడదెబ్బ తగలినప్పడే ఈ లక్షణాలు కనిపిస్తాయి. అయితే మొదట్లోనే దీన్ని గుర్తించి చికిత్స తీసుకోవాలి. పూర్తిగా నీరసించి కదలలేని స్థితికి చేరుకోకముందే జాగ్రత్తలు పాటించాలి.

- గాలిలో తేమ తగ్గి వేడి పెరిగినప్పుడు ఆ గాలి పీల్చి, వదిలినప్పుడు శ్వాసనాళాలు కుంచించుకుపోతాయి. మెదడుకు సరైన రక్త ప్రసరణ జరగదు. దాంతో చికాకుగా అనిపిస్తూ ఉంటుంది. ఏకాగ్రత ఉండదు. తలనొప్పిగా ఉంటుంది.
- ఆ సమయంలో తినే ఆహారం చాలా ముఖ్యం. ఆయిల్ ఉన్న, కల్తీ ఆహారం తీసుకున్నా జీర్ణం అవ్వదు. వాంతులు అవుతాయి. వికారంగా అనిపిస్తూ ఉంటుంది. త్వరగా నీరసం అయిపోతూ ఉంటారు. అప్పుడు ఎండ, వేడిగాలి తగలని గదిలో పడుకోవాలి. తలపై ఐస్‌ప్యాక్ పెట్టుకోవాలి. లేదా మెత్తటి గుడ్డను తడిపి తలపై వేసుకోవాలి. శరీరం తేమగా ఉండేట్లు తుడుస్తూ ఉండాలి.
- తప్పని పరిస్థితిలో బయటకు వెళ్లాల్సి వస్తే ఎండ పడకుండా తలకు టోపీ, కాళ్లకు బూట్లు, శరీరం కనిపించకుండా నూలు దుస్తులు వేసుకోవాలి. గొడుకు వేసుకోని వెళ్లాలి.
- మజ్జిగ అన్నమే తినాలి. కొద్దిగా రెండు, మూడు సార్లు తీసుకోవాలి. కుండలో నీళ్లు మాత్రమే తాగాలి. కరివేపాకు, ఉప్పు, నిమ్మరసం కలిపిన మజ్జిగ తాగాలి. ద్రవపదార్థాలు మాత్రమే తాగాలి. ఇలా రెండు రోజులైనా తగ్గకపోతే వైద్యుడిని సంప్రదించాలి.

పండ్ల ముక్కలు తాజాగా ఉండాలంటే..

ఒక్కోసారి పిల్లలు తింటారని పండ్లను ఎక్కువగా కోసేస్తుంటాం. కొన్ని ముక్కలు తినేసి మిగిలినవి అలాగే ఉండిపోతాయి. అవి త్వరగా చెడిపోతాయి లేక నల్లగా మారతాయి. కొంతమంది పండ్లను ముక్కలుగా కోసుకుని ఆఫీసుకు తీసుకెళ్తుంటారు. తినే సమయానికి వాటి రంగు మారిపోయి తినబుద్ధి కాదు. కట్ చేసిన పండ్ల ముక్కలు ఎక్కువసేపు తాజాగా ఉండటానికి కొన్ని చిట్కాలు ఉన్నాయి.



- కట్ చేసిన పండ్లను 6 నుంచి 8 గంటల పాటు తాజాగా ఉంచాలంటే.. వాటిపై కాస్త నిమ్మరసం వేసి ఫ్రిజ్‌లో పెట్టాలి. దీనివల్ల రంగు మునుపటిలానే ఉంటుంది.
- ఒక గిన్నెలో చల్లటి నీటిని తీసుకొని, కట్ చేసిన పండ్లను గిన్నెలో వేయాలి. దీని వల్ల పండ్లు నల్లగా మారవు, వాటి తాజాదనం కూడా అలాగే ఉంటుంది.
- యాపిల్ ముక్కలు చాలా త్వరగా రంగు మారిపోతాయి. ఆ ముక్కలపై కూడా నిమ్మరసం వేస్తే రంగు మారదు.
- ప్రయాణంలో కట్ చేసిన పండ్లను తీసుకెళుతుంటే, పండ్లపై సిట్రిక్ యాసిడ్ పౌడర్ చల్లాలి. ఇలా చేస్తే అవి ఎక్కువ సేపు తాజాగా ఉంటాయి.
- పండ్ల ముక్కలను కట్ చేసి ప్లాస్టిక్ బ్యాగ్ లేదా అల్యూమినియం ఫాయిల్‌లో బాగా చుట్టి ఫ్రిజ్‌లో పెట్టినా ఎక్కువ కాలం చెడిపోకుండా ఉంటాయి.
- స్ట్రాబెర్రీలు త్వరగా పాడైపోతాయి. వాటిని ఎక్కువ కాలం నిల్వ ఉంచాలంటే పెద్ద టిష్యూ పేపర్‌లో ఉంచాలి.

పిల్లలను ఫోనుకు దూరంగా ఉంచండి!

పిల్లలైనా, పెద్దలైనా స్మార్ట్‌ఫోను అదేపనిగా చూడడం మంచిది కాదు. ఈ అలవాటు వల్ల మానసిక సమస్యలతో పాటు శారీరకంగా కూడా చేటు కలుగుతుంది. అమెరికాకు చెందిన సేపియన్ ల్యాబ్స్ అనే ఓ స్వచ్ఛంద సంస్థ సర్వే ప్రకారం ... పిల్లలకు స్మార్టఫోన్లు ఇస్తే వారిని మానసిక అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయని స్పష్టమైంది. మహిళలకు ఈ స్మార్ట్‌ఫోన్ల దుష్ప్రభావం అధికమని కూడా ఆ పరిశోధనలో తేలింది. భారత్ సహా 40 దేశాల నుంచి 27,969 మంది డేటాను సమీకరించి ఈ సర్వే చేశారు. వారిలో 4 వేల మంది భారతీయులు కూడా ఉన్నారు. ఆందోళన కలిగించే విషయమేమంటే ... ఆరేళ్ల నుంచే స్మార్ట్‌ఫోన్లు కలిగిఉన్న పిల్లల్లో ఆత్మహత్య ఆలోచనలు అధికంగా ఉంటాయని పరిశోధనలో గుర్తించారు.

స్మార్ట్‌ఫోన్లు వినియోగించడం వల్ల పిల్లల స్వభావాల్లో వస్తున్న మార్పును కూడా ఈ సర్వే అంచనా వేసింది. చిన్న వయసులోనే స్మార్ట్‌ఫోన్‌ను సొంతం చేసుకున్న వారిలో దుందుడుకు స్వభావం అధికంగా ఉన్నట్టు తేలింది. ఆరేళ్ల వయసులోనే మొబైల్ ఫోన్లు కలిగిన బాలికల్లో ఇతరులతో పోలిస్తే మానసిక ఆరోగ్య సమస్యలు అధికంగా వేధిస్తున్నట్టు కనుగొన్నారు. బాలురలో ఆరేళ్ల నుండే స్మార్ట్‌ఫోన్లు వాడుతున్న వారిలో 42 శాతం మంది, 18 ఏళ్లకు స్మార్ట్‌ఫోన్‌ను కలిగిఉన్న వారిలో 36 శాతం మంది మానసిక అలజడిని ఎదుర్కొంటున్నట్లు పరిశోధకులు తెలిపారు.

అల్లరి చేస్తున్నారనో.. పనులకు అడ్డం వస్తున్నారనో.. చిన్న పిల్లలకు ఫోన్లు ఇవ్వడం ఈ మధ్యకాలంలో ఎక్కువైంది. పిల్లల్లో సహజంగా పెరిగే ఆలోచనలకు పదునుబెట్టాలి. వారిలో దాగున్న నైపుణ్యాలను వెలికితీసి వారి శక్తిసామర్థ్యాలను పెంచడంలో తల్లిదండ్రులు కీలకబాధ్యత వహించాలి. ఈ సర్వే వివరాలు తెలుసుకున్న తరువాతైనా పిల్లలు ఫోను జోలికి పోకుండా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో వారిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులే తీసుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

జూన్ 2న పెళ్లి

యువ హీరో శర్వానంద్, రక్షితా రెడ్డిల నిశ్చితార్థం ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన విషయం తెలిసిందే. తాజాగా వీరి పెళ్లి డేట్‌ను కుటుంబ సభ్యులు ఫిక్స్ చేశారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఉన్న లీలా ప్యాలెస్‌లో వీరి వివాహం జరగనుంది. జూన్ 2, 3 తేదీల్లో గ్రాండ్‌గా వివాహ వేడుకలను నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ వెడ్డింగ్‌కు స్నేహితులు, ఇండస్ట్రీలోని సినీ ప్రముఖులకు ఆహ్వానం అందనున్నట్లు సమాచారం. పెళ్లి తేదీలను ఖరారు చేయడంతో ప్రస్తుతం సోషల్ మీడియాలో కాబోయే వధూవరులకు నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు.

ఆ పాత్రలే ఎక్కువగా వచ్చాయి..

'కెరీర్ ప్రారంభంలో చాలా ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. 'ఆడవారి మాటలకు అర్థాలే వేరులే'లో వెంకటేష్ లాంటి అగ్ర హీరోకు మరదలిగా నటించాను. ఆ సినిమా సూపర్ హిట్ అయింది. ఆ తర్వాత ఎక్కువగా మరదలి పాత్రలే వచ్చాయి. సైడ్ క్యారెక్టర్లు చేయడం ఎందుకని తిరస్కరించాను. 'కార్తికేయ', 'స్వామిరారా'.. వంటి సినిమాల్లో నటించినందుకు చాలా ఆనందంగా ఉంది. 'డేంజర్' సినిమా చేసినప్పుడు నాపై చాలా రూమర్స్ వచ్చాయి. నేను అసలు పట్టించుకోలేదు. అవి రూమర్స్ అని తెలిసినప్పుడు వాటి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు కదా' అంటున్నారు కలర్స్ స్వాతి. 'మంత్ ఆఫ్ మధు' సినిమాతో మరోసారి వెండితెరను పలకరించనున్న ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలినాళ్లను గుర్తుచేసుకున్నారు.

కుటుంబమంతా ఎంజాయ్ చేస్తారు

దర్శకురాలు నందిని రెడ్డి తాజాగా సంతోష్ శోభన్, మాళవిక నాయర్ ప్రధాన పాత్రలలో రూపొందిన ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 'అన్నీ మంచి శకునములే'. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. మే 18న విడుదల అవుతున్న సందర్భంగా దర్శకురాలు నందిని రెడ్డి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు తెలియజేసారు.

సినిమాని ఏ కోణంలో చూపించబోతున్నారు?

ఇది కొత్త పాయింట్. నో డౌట్. సంతోష్, మాళవికతోపాటు మిగిలిన పాత్రలకూ ప్రాధాన్యత వున్న కథ ఇది. విక్టోరియా పురం అనే ఊరి కథ. ఆ ఊరికి, ఈ పాత్రలకు సంబంధం ఏమిటి? లవ్‌స్టోరీకి ఏమిటి సంబంధం? ఇలా అన్ని లింక్‌తోనూ వుంటాయి. అసలు ఇలాంటి కథకు చాలా పాత్రలు వుండడం, వారికి తగిన న్యాయం చేయడం అనేదే గొప్ప ఛాలెంజ్.

విక్టోరియాపురం అనేది కథకు ఏమిటి సంబంధం?

ఆంధ్ర, తమిళనాడు బోర్డర్‌లో వున్నదే విక్టోరియాపురం. కాఫీ తోటలకు ప్రసిద్ధి. అక్కడ చెఫ్ పెట్టే కాఫీని రాణి చాలా ఇష్టంగా తాగుతారు. అలా ఆ ఊరు ఫేమస్ అయింది. కాఫీ ఎస్టేట్, రెండు కుటుంబాలు, నాలుగు జనరేషన్స్, కోర్టు కేసు ఇలా అన్ని అంశాలతో ఫ్యామిలీ ఎమోషన్స్‌తో ప్రేక్షకులను కట్టిపడేసేలా వుంటుంది.

ఇందులో మీరు ఎటువంటి జాగ్రత్తలు తీసుకున్నారు?

కథకు కావాల్సిన అంశాలు వుంటూ... కథ జరిగే క్రమంలో అందరికీ ఎమోషన్ కనెక్ట్ అయ్యేలా వుంటాయి. దానితో పాటు ఎంటర్‌టైన్ చేశామా లేదా అనేది కూడా చూసుకుంటాను. అందుకే అన్ని పాత్రలతో అల్లుకు పోతూ అందరినీ మెప్పించే ప్రయత్నం చేశా.

డ్రామా, కామెడీలను అర్బన్ సెటప్‌లో ఎలా డీల్ చేయగలిగారు?

ఇందులో పిల్లలు కూడా వున్నారు. హిల్ స్టేషన్‌లో వారి లైఫ్ ఎలా వుంటుంది. అక్కడ కాఫీ షాప్‌లు, మాల్స్ వుండవు. అయినా వారికి ఎంటర్‌టైన్‌మెంట్ ఏమిటి అనేది సినిమాలో చూస్తే మీరు ఎంజాయ్ చేస్తారు.

సంగీతం ఎలా ఉంది?

ఈ సినిమాకు మిక్కీనే సోల్. క్లయిమాక్స్ రాసేటప్పుడు ఆ ఫీల్‌కు అనుగుణంగా నేపథ్య సంగీతం ఇచ్చాడు. ఇందులో చివరిలో పెద్దగా మాట్లాడుకోవడానికి ఏమీ వుండదు. కానీ భూపాల్ నాలుగు పేజీల డైలాగ్స్ రాశాడు. కానీ కథ డిమాండ్ మేరకు వుంచాం. అందుకు మిక్కీ సంగీతం చాలా హెల్ప్ అయింది.

నిర్మాతలు మీ మేకింగ్‌లో ఇంటర్ ఫియర్ అయ్యారా?

ఎవరూ ఇంటర్ ఫియర్ అవ్వలేదు. మా మధ్య ఎటువంటి క్లాష్‌లు లేవు. అందరూ కథ చర్చించుకుని ఔట్‌పుట్ వచ్చాక నాగికి చూపిస్తే చిన్నపాటి సలహాలు ఇచ్చారు. అవి పాటించాం.

మీ తదుపరి సినిమాలో సమంతా వుంటుందా?

హీరోగా సిద్ధు ఫిక్స్. సమంత అనుకోలేదు.

దర్శకులుగా గ్యాప్ రావడానికి కారణం వుందా?

సోలో రచయితగా రాస్తున్నప్పుడు టైం పడుతుంది. అందుకే రచయితల టీమ్‌ను పెట్టుకున్నాను. ఈ సినిమాకు నాకు మంచి శ్లాట్ దొరికింది. దాంతో పెద్దగా గ్యాప్ అనిపించలేదు. ఎందుకంటే ఆ గ్యాప్‌లో కథలు రాసుకున్నా.

నందిని రెడ్డి

సింపుల్ కథ అన్నారు. రెండేళ్ళు ఎందుకు పట్టిందంటారు?

కోవిడ్ వల్ల 2 సంవత్సరాలు పట్టింది. లాక్‌డౌన్‌లో కొన్ని లొకేషన్లకు పర్మిషన్ లేదు. కునూర్‌లో కొన్ని రూల్స్ వున్నాయి. ఆ తర్వాత అందరూ ఆర్టిస్టుల కాంబినేషన్ కుదరలేదు. యు.ఎస్., యూరప్‌లో చేయడానికి పర్మిషన్ రాలేదు. ఇలా టైం పట్టింది.

ఓటీటీ పుంజుకుంది.. దాంతో కథల్లో మార్పు వచ్చింది. మీకు ఛాలెంజ్ అనిపించిందా?

రొటీన్‌గా కథలు చెప్పకుండా వుండడమే దానికి పరిష్కారం. కుటుంబమంతా కలిసిచూసి ఎంజాయ్ చేసేలా వుంది. అందుకే అలాంటి కథలు వుంటే ఓటీటీ నుంచి బయటకు వచ్చి థియేటర్‌లో చూస్తారు. ఆ ప్రయత్నమే నా సినిమా. నా నెక్స్ట్ చిత్రం ఊహించని కథతో రాబోతున్నా.

రేపే ఎన్‌టిఆర్ 30 ఫస్ట్‌లుక్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా.. కొరటాల శివ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోన్న చిత్రం (ఎన్‌టిఆర్ 30)కు సంబంధించి మేకర్స్ ఓ పవర్‌ఫుల్ అప్‌డేట్‌ని ఇచ్చారు. ఎన్టీఆర్ పుట్టినరోజు (మే 20)ను పురస్కరించుకుని ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ని మే 19న విడుదల చేయబోతున్నట్లుగా తాజాగా మేకర్స్ ఓ పోస్టర్‌ని విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో సముద్రపు ఒడ్డున నెత్తుటితో నిండిన రకరకాల కత్తులు గుచ్చబడి ఉన్నాయి. ఈ కత్తులకు అంటిన నెత్తురు.. ఆయన రాసిన కథలకు సాక్ష్యాలు అన్నట్లుగా పోస్టర్‌ని రివీల్ చేసిన తీరు ఆకట్టుకుంటోంది. అలాగే ఎన్టీఆర్ అభిమానులకు ఓ పవర్‌ఫుల్ సందేశం కూడా ఇస్తోంది. ఈసారి మాములుగా రావడం లేదనే సంకేతాన్ని ఈ పోస్టర్ వారికి తెలియజేస్తుంది. దీంతో అభిమానుల ఆనందానికి అవధులే లేవు. పాన్ ఇండియా చిత్రంగా రూపొందుతున్న ఈ చిత్రం ఇటీవలే పూజా కార్యక్రమాలు జరుపుకుని ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.

నేటి నుంచి పుష్ప 2 పోరాటాలు

దర్శకుడు సుకుమార్ 'పుష్ప 2' కోసం చాలా తీవ్రంగా శ్రమిస్తున్నారు. మంగళవారం వరకు మారేడుమిల్లి ఫారెస్ట్ కి దగ్గరలో ఫహద్ ఫాజిల్ , బ్రహ్మాజీ మరికొందరిమీద వారం రోజుల పాటు షుటింగ్ చేసి హైదరాబాద్ చేరుకున్న సుకుమార్, గురువారం నుండి రామోజీ ఫిలిం సిటీ లో అల్లు అర్జున్ మీద ఒక పోరాట సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నట్టుగా తెలిసింది. థాయిలాండ్ నుండి వచ్చిన సాంకేంతిక నిపుణుల ఆధ్వర్యంలో ఈ పోరాట సన్నివేశం చిత్రీకరిస్తున్నారని సమాచారం. సుమారు నాలుగు రోజుల పాటు ఇక్కడ ఆర్.ఎఫ్.సి లో షుటింగ్ ఉండొచ్చని అంటున్నారు. తరువాత మళ్ళీ సుకుమార్ మారేడుమిల్లికి వెళతాడని తెలిసింది. అక్కడ కొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించాలని ప్లాన్ చేస్తున్నట్టుగా తెలిసింది. ఆ తరువాత మళ్ళీ హైదరాబాద్ లో పెద్ద షెడ్యూల్ ఉంటుందని కూడా అంటున్నారు. ప్రేక్షకుల్లో ఈ 'పుష్ప 2' మీద చాలా అంచనాలు వున్నాయి, అవి అందుకోవాలంటే బాగా కష్టపడాలని యూనిట్ సభ్యులకు సుకుమార్ చెప్పినట్టు సమాచారం.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68